RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు...
తెలంగాణ పత్రిక

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 306 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఫిబ్రవరి, 9, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5/-



## ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో

# కేజ్రీవాల్ ఓటమి

- న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓడిన ఆప్ చీఫ్
- మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా పరాజయం
- కోండ్లీలో ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ గెలుపు

ఢిల్లీ: ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో సంచలనం చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాల య్యారు. న్యూఢిల్లీ నియోజ కవర్గం నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్‌ను బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ ఓడించారు. 3 వేల పైచిలుకు ఓట్లతో పర్వేశ్ గెలుపొందారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆప్ కీలక నేత మనీశ్ సిసోడియా కూడా ఓటమి పాలయ్యారు. జంగ్ పురా నియోజ కవర్గం నుంచి పోటీ చేసిన సిసోడియా 600 ఓట్లకు పైగా తే డాతో ఓడిపోయారు. జైలుకు వెళ్లివచ్చిన సాను భూతి సిసోడియాను ఈ ఎన్నికల్లో గట్టెక్కిం చలేకపోయింది. బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ ఇక్కడ గెలుపొందారు.

అసెంబ్లీ ఎన్నికల ఫలితా ల్లో తొలి విజయ ం ఆప్ ఖాతాలోనే పడింది. కోండ్లి నియోజక వ ర్గంలోతొలి ఫలితం వెలువడింది. ఈ నియో జకవర్గంలో ఆప్ తరఫున పోటీ చేసిన కుల్ దీప్ కుమార్ గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి ప్రియాంక గౌతమ్‌పై కుల్ దీప్ 6,293 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.

## 27 ఏళ్ల తర్వాత రాజధానిలో

# కాషాయ జెండా

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం..



- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్..
- 48 స్థానాలతో విజయకేతనం
-22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ
- రెండో స్థానం-హ్యాట్రిక్ 'జీరో'లతో కాంగ్రెస్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీఘన విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్‌అంచనాలకు అనుగుణంగా స్పష్టమైన ఆధిక్యం నెలకొల్పింది. మొత్తం 70అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ 47 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. ఇక అధికార ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 23స్థానాలకే పరిమితమైంది. ఆప్ ముఖ్య నేతలను సైతం బీజేపీ అభ్యర్థులు చిత్తుచిత్తుగా ఓడించారు. న్యూఢిల్లీలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్,ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, సత్యేంద్రజైన్ తదితర కీలక నేతలు ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నారు. దీంతో దాదాపు 27 ఏళ్ల తర్వాత రాజధానిలో కాషాయా జెండా ఎగరబోతోంది. ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ ఓటర్లు అవినీతిని ఓడించారంటూ ఆప్‌పై విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ సీనియర్ నేతలను ఓటర్లు చావుదెబ్బ కొట్టారు. మాజీ డిప్యూటీసీఎం మనీశ్ సిసోడియా మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ లను ఘోరంగా ఓడించారు. మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ కూడా పరాజయాన్ని మూటగట్టుకున్నారు. అయితే చివరి రౌండ్ వరకు ఓటమి అంచుల్లో ఉన్న సీఎం అతిషి అనూహ్యంగా విజయం సాధించారు. కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీపడిన ఆమె బీజేపీ అభ్యర్థి, తన సమీప ప్రత్యర్థి రమేష్ బిధూరీపై ఆమె విజయం సాధించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రమేశ్ బిధూరీ సీఎం అతిషిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆవ్యాఖ్యలు అతిషికి మేలు చేసినట్లు కనబడుతోంది. దేశ రాజధాని ఢి ల్లీలో వరుసగా నాలుగోసారివిజయం సాధిం చాలన్న అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీ దెబ్బకొట్టింది. దాదాపు 26 సంవత్సరాల తర్వాత బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకున్నది. ఇప్పటికే మెజారిటీఎగ్జిట్ పోల్స్ సైతం ఎన్నికల్లో బీజేపీదే విజయమని స్పష్టం చేశాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ.. బీజేపీ సత్తా చాటుతున్నది.

## ఢిల్లీ సచివాలయం

# సీజ్..



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే బీజేపీ మెజారిటీ దిశగా సాగుతోంది. దీంతో ఢిల్లీ సచివాలయం సీజ్ చేశారు.. ఫైల్స్, రికార్డ్స్ భద్రపరచాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు.. ఏఒక్క ఫైల్ బయటకు వెళ్లొద్దని ఎల్జీ ఆదేశించారు. గత పదేళ్లుగా ఆప్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశ పెడతామ న్న మోడీ గతంలో చెప్పారు. ఇప్పుడు బీజేపీ యాక్షన్ తీసుకునేందుకు సిద్ధమ వుతోంది. కాగా.. మరోవైపు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మనీష్ సిసోడియా కూడా జంగ్‌పురా నుంచి ఓటమిని అంగీకరించారు.

# నేనందుకే ఓడిపోయా..

## ఓటమిపై కేజ్రీవాల్ ఎమోషనల్ రియాక్షన్..



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08:
అందరూ ఊహించినట్టుగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీకే అనుకూలంగా వచ్చాయి. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ఘెర ఓటమిని మూటగట్టుకున్నాయి. శాసనసభ ఎన్నికల్లో దారుణ పరాజయం పాలైన ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేనందుకే ఓడిపోయా.. ఓటమిపై కేజ్రీవాల్ ఎమోషనల్ రియాక్షన్.. రాజకీయ జీవితం ప్రారంభించిన నాటి నుంచి ఈ రోజు వరకూ ప్రజాక్షేత్రంలో ఓటమనేదే ఎరుగలేదు ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్. తాజా ఎన్నికల ఫలితాల తర్వాత ఆ రికార్డు చెది రిపోయింది. పదేళ్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ చేతిలోనే ఉన్న దేశరాజధాని పగ్గాలను ఇప్పుడు కమలం పార్టీ లాగేసు కుంది. అంతే కాదు.. కేజ్రీవాల్ హ్యాట్రిక్ విజయాలకూ అడ్డుకట్ట వేసింది.

# ఇకనైనా నేర్చుకుందాం..

## ఢిల్లీ ఫలితాలపై ప్రియాంక గాంధీ సంచలన కామెంట్స్..

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08:** ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఫలితాలు దీనిని ప్రతిబింబిస్తున్నా యని ఆమె అన్నారు. గెలిచిన వారందరికీ అభినందనలు తెలిపారు. మనం అట్టడుగు స్థాయిలో పని చేయాల్సి ఉంది. ఈ ఎన్నికల నుంచి నేర్చు కుని ముందుకు సాగాలన్నారు. ఇంతటి సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తన ఉనికిని కోల్పోతోంది.



## ఢిల్లీలో కాంగ్రెస్

# హ్యాట్రిక్ డకౌట్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08:**
గణతంత్ర భారత దేశాన్ని దేశంలోని అన్ని రాజకీయ పార్టీల కంటే ఎక్కువగా సుదీరకాలం..సింహభాగం పాలించిన జాతీయ పార్టీగా ఘనమైన రికార్డులు సొంతం చేసుకున్న కాంగ్రెస్పార్టీ కొన్నేళ్లుగా పార్లమెం టుతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఘోర ఓటములు చవిచూస్తుంది. ప్రధాని మోడీ హవా సాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పరాజయాల పరంపర కొనసాగుతుండగా. ఓటముల్లోనూ ఆపార్టీ కొత్త రికార్డులు హస్తగతం చేసుకుంటుంది. ఢిల్లీఅసెంబ్లీకి జరిగిన వరుస మూడు ఎన్నికల్లోనూ ఖాతా తెరువకుండా వరుసడకౌట్లతో హ్యాట్రిక్ డకౌట్లఅరుదైన ఘోర రికార్డును సాధించింది. ఢిల్లీ అసెంబ్లీకి 1952-2020 మధ్య ఎనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 4సార్లు గెలిచింది. అలాంటి పార్టీ ఇప్పుడు అక్కడ ఒక్క స్థానమైనా గెలవలేకపోతుంది. 2015,2020 ఎన్నికల్లో సున్నాకే పరిమితమైన గ్రాండ్ ఓల్డ్ పార్టీ ఈసారీ కూడా అదే పేలవ ప్రదర్శన చేసింది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పూర్తి ఫలితాలు వెలువడగా...కాంగ్రెస్ మరోసారి సున్నాకే పరిమితమైంది. దీంతో హ్యాట్రిక్ డకౌట్ చెత్త రికార్డును చేయి గుర్తు కాంగ్రెస్ పార్టీ హస్తగతమైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70స్థానాలకు గాను బీజేపీ 48, ఆప్ 22స్థానాలలో విజయం సాధించాయి. వరుసగా మూడుసార్లు అధికారంలో ఉన్న ఆప్ పార్టీ ఈ దఫా బీజేపీ ఘన విజయంతో గద్దె దిగాల్సి వచ్చింది.



## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు బ్రేక్

- ఈసీ సంచనల ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి 08:
తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే శనివారం ఎన్నికల సంఘం బిగ్ షాక్ ఇచ్చింది. కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల దరఖాస్తు ప్రక్రియను తక్షణమే నిలిపివేయా లని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకు న్నట్లు సమాచారం.

## అధికారంలోకి వస్తే..

# ముస్లిం బీసీ పదం తొలగిస్తాం..

## - కిషన్ రెడ్డి సంచనల ప్రకటన



**హైదరాబాద్,ఫిబ్రవరి,8,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులు, యువతకు ఇచ్చిన ఏఒక్క హామీని కూడా అమలు చేయండ లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మా దిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగులు, నిరుద్యోగుల పట్ల వివక్ష, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రణాళికలపై శనివారం హైదరాబాద్ గోల్కొండ హోటల్‌లో కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు,కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి ఢిల్లీలో 26 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చింది. అక్కడ డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతున్నది.

అద్భుతమైన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు తెలంగాణ బీజేపీ పక్షాన శుభాకాంక్షలు. దక్షిణ భారతదేశంలో బీజేపీకి సానుకూల వాతవరణం ఉంది. రాబోయే రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో బీజేపీ సొంతంగా అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసి బుజ్జగింపు రాజకీయలకు పాల్పడుతు న్నదని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. బీసీలను అవమానిస్తూ అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు.

## మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు

# సీఎం రేవంత్ నివాళి..



**హైదరాబాద్, ఫిబ్రవరి,8,తెలంగాణ పత్రిక :** భారత మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ మేరకు సీఎం రేవంత్ బృందం శనివారం జాకీర్ హుస్సేన్‌కు నివాళి అర్పించిన వివరాలను ఎక్స్ వేదికగా సీఎంవో ఆఫీస్ వెల్లడించింది. స్వాతంత్ర్య సమర యోధుడిగా, దేశంలో విద్యారంగం అభివృద్ధికి గొప్ప కృషి చేసిన విద్యావేత్తగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నో సేవలు అందించారని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు మల్లు రవి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,కుందూరు రఘువీర్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## బిజెపికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు. బిజెపి మండల శాఖ సంబరాలు. మండల అధ్యక్షుడు పోగుల రాజు.



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9 చిన్నశంకరంపేట: ఢిల్లీ అభివృద్ధి సాధ్యమన్న విశ్వాసంతోనే భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరించారని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. శనివారం ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా చిన్నశంకరంపేటలో సంబరాలు చేసుకుని విలేకరులతో ఆయన మాట్లాడుతూ...సామాన్యుల పార్టీగా ప్రారంభమై అవినీతిలో ఊబిలో కూరుకుపోయిన ఆప్‌కు దిల్లీలోని అన్ని వర్గాల ఓటర్లూ గుణపాఠం చెప్పారని, ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్‌తోపాటు ఆమ్‌ఆద్మీ పార్టీకీ ఓ గుణపాఠమని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్? సంకల్పానికి దిల్లీ ప్రజలు మద్దతు తెలిపారన్నారు. అవినీతి, అక్రమాలే ఆప్ పతనానికి కారణమని, ఇవాళ దేశం మొత్తం సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న బీజేపీ వైపు చూస్తున్నాయని అన్నారు. బిజెపికి చారిత్రాత్మక విజయాన్ని అందించినందుకు ఢిల్లీ లోని ప్రజలకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేలా కృషి చేస్తామని అన్నారు.

## డిల్లీ ఫలితాలతో బీజేపీ శ్రేణుల సంబరాలు



గజ్వేల్ నియోజకవర్గం, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక): భారతీయ జనతా పార్టీ డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో 27 ఏళ్ల తర్వాత విజయభేరి మోగించి చారిత్రాత్మక ఘన విజయాన్ని అందించి కాషాయ జెండా ఎగరవేసిందని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, తూప్రాన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ లు అన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ లో శనివారం నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. తూప్రాన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998లో సుష్మా స్వరాజ్ డిల్లీ సిఎంగా పనిచేసారని, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. ఆప్ సిఎం, ఉప ముఖ్యమంత్రి, మొత్తం డిల్లీనీ భ్రష్టు పట్టించి అవినీతికి పాల్పడి, ప్రజల తిరస్కారానికి గురై ఓటమి పాలైనారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా తరలిన బిజెపి శ్రేణులు



కొడిమ్యాల ఫిబ్రవరి 08:తెలంగాణ పత్రిక..రామడుగు మండలంలోని రంగసాయి పల్లి రుద్రారం గ్రామ బిజెపి కార్యకర్తలు బిజెపి చేపట్టిన బైక్ ర్యాలీ కరీంనగర్ మార్క్ ఫీడ్ మార్కెట్ గ్రౌండ్ పద్మ నగర్ నుండి తెలంగాణ చౌక్ గీతా భవన్ చౌరస్తా వరకు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ మరియు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్. మండల నాయకులు మునిగంటి శ్రీనివాసచారి. రంగసాయిపల్లి గ్రామ బూత్ కన్వీనర్లు మండల శేఖర్ మరియు లింగంపల్లి శ్రీనివాస్. రుద్రారం గ్రామ బూత్ కన్వీనర్లు కోటగిరి ప్రశాంత్ చారి మరియు ఓరుగంటి మహేష్. తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు ....

నంగునూరు, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి (భక్తాంజనేయ స్వామి) ఆలయ పునర్నిర్మాణానికి నంగునూరుకు చెందిన భక్తులు విరాళాలను అందజేశారు. నంగునూరుకు చెందిన వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి రూ. 11,111లు, బూరుగు శ్రీనివాస్ గౌడ్ రూ. 11,001లు, చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి రూ. 5,116ల విరాళాలను అందించారు. ఈ మేరకు చందా పుస్తకంలో తమ విరాళాలను రాసి భక్తాంజనేయ భజన బృందం కమిటీ అధ్యక్షుడు మెతుకు హనుమంత రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ భజన బృందం కమిటీ అధ్యక్షుడు మెతుకు హనుమంత రెడ్డి మాట్లాడుతూ నంగునూరులోని పురాతన భక్తాంజనేయ ఆలయాన్ని భక్తులు అందించే విరాళాలతో పునర్నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తున్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయం

# ఎస్సీ వర్గీకరణతో 30 ఏండ్ల కళ సాకారం

### - సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు, మంద కృష్ణ మాదిగకు చిత్ర పటాలకు పాలాభిషేకం- మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

సిద్దిపేట/చిన్నకోడూరు, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక): ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి 4 కోట్ల తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కళ సాకారం తెలంగాణ ఏర్పాటు చేసింది తల్లి సోనియమ్మ అయితే నేడు 30 ఏండ్ల మాదిగల పోరాటం ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ కళను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వనికి, సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పిఎస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజానర్సింహా, పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం జరుగుతుందని, అందుకు కృతజ్ఞతగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, మాదిగ సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్ వీర్, మండల ఉ



పాధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమిరాజు, ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాలభూపతిరెడ్డి నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి, ఇబ్రహీం, మాట్లా రాజు, గొట్టపర్తి చందు, నక్క రాజు, కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం, పట్నం కనకయ్య, ఇరుమల్ల ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు

# ఢిల్లీ అయినా గల్లీ అయినా జనమంతా బీజేపీతోనే

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు రిపీట్ కావడం ఖాయం

### - బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో సంబరాల జరుపుకున్న బిజెపి నాయకులు. అవినీతి, అక్రమాల పరిపాలనకు చరమగీతం పాడి అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచే బిజెపి పార్టీకి ఓటేసి అఖండ విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా జనమంతా బీజేపీతోనే ఉన్నారని, తెలంగాణలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు రిపీట్ కావడం ఖాయమని తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం పట్ల శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ.. ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఛీ కొట్టారని, కాంగ్రెస్ పార్టీ చేతిని చిదిమేశారని, ఎర్రకోట గడ్డపై కమలాన్ని వికసింపజేశారని తెలిపారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బీజేపీతోనే జనమంతా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోదీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి అమూల్యమైన ఓటు ద్వారా చాటిచెప్పిన ఢిల్లీ ప్రజలకు కృతజతలు తెలియజేసారు. అక్రమ దందాలతో, లిక్కర్ స్కాంలతో జైలుకు పోయిన నాయకులు మాకొద్దని, నీతివంతమైన నరేంద్ర మోడీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారని తెలిపారు. వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఢిల్లీ ప్రజలు బీజేపీకే పట్టం కట్టారన్నారు. త్వరలోనే తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లు కూడా బీజేపీ పరమే కాబోతున్నాయ్ అన్నారు. తెలంగాణలోని మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులంతా ఆలోచించుకుని బీజేపీకి ఓటేయాలని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ కోరారు.



# 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయ జెండా

# బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక)27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయ జెండా ఎగురుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం భాజపా మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంక్షేమం, ప్రజా హితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీని అక్కున చేర్చుకుని ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీదే అధికారం అన్నారు. అనంతరం బాంబులు పేల్చి విజయోత్సవ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పోలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, నాయకులు చిత్తలూరి సోమయ్య, ఎడవల్లి బాటసారి, బొమ్మ బాలకృష్ణ, అనంత గురువయ్య, నర్సింగ్ నాగ సైదులు,



తాళ్ల నరేష్, మోదాల గంగాధర్, గంగ్ర వెంకటరెడ్డి, యర్రగొర్ల బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన మీకోసం మేమున్నాం

### - టీం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్- శాలువాతో సన్మానించిన స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు



చర్ల ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక న్యూస్ ఇటీవల చర్ల మండల కేంద్రంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన మీకోసం మేమున్నాం టీం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ చర్ల పౌర సన్మాన కమిటీ వారిచే ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి చర్ల స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యు లను ఆహ్వానించగా హాజరైన క్లబ్ ఉపాధ్యక్షులకి మదిలో కలిగిన స్పందనతో క్లబ్ సభ్యులు కలిసి శుక్రవారం మీకోసం మేమున్నాం టీం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ గారికి స్వీట్సు ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ చర్ల మండలంలో అనేక సమస్యలతో ఉన్న ప్రజలు ఉన్నారని వారి సేవచే భాగ్యం ఆయనకు దక్కినందు జీవితం దన్యమైందని, ఇకా చాలా కార్యక్రమాలు చేస్తామని, చేసే కార్యక్రమాలకు మీడియా మిత్రు సహకరించడం వల్లే ప్రజల్లో ఆదరణ తగు సహాయ సకరాలు కమిటీకి అందుతున్నాయని, స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు స్పందించడం ఆనందంగా ఉందని అన్నారు. మీకోసం మేమున్నాం టీం సంస్థ చేసే కార్యక్రమాలకు స్పందించిన స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మీకోసం మేమున్నాం టీం సంస్థ చేసే కార్యక్రమాల్లో మునుముందు సహాయసహకారు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్ (చార్మినార్ న్యూస్), ఉపాధ్యక్షులు తోటపలి రామణ( మీ వార్త న్యూస్), సభ్యులు ఎమ్ శ్రీను (ఎఎస్ఎన్ 24 న్యూస్), ఎస్ టి కుమార్ (తెలంగాణ వార్త న్యూస్)లు పాల్గొన్నారు.

### ఢిల్లీలో అసెంబ్లీ ఫలితాలు

# పురస్కరించుకొని కాళ్లకల్ లో సంబరాలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్ గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శనివారం ఢిల్లీలో వెలువడిన అసెంబ్లీ ఫలితాలను పురస్కరించుకొని సంబరాలు నిర్వహించారు. బాణాసంచ కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి, ఎంపీటీసీ నత్తి లావణ్య, గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్, ప్రభాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎల్లేష్ యాదవ్, ఈరక్క గోపాల్, మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు యాదవ్, సీనియర్ నాయకులు ఇంద్రకరణ్



వేణుగోపాల్ రెడ్డి, కుమ్మరి నాగరాజు ఎర్ర కృష్ణ, నత్తి నరేష్ ముదిరాజ్, బాలు యాదవ్ యాదగిరి ముదిరాజ్, కుమ్మరి కృష్ణ, నెతికుంట శివరాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు 2 రోజు గా జరుగుతున్న మెగా క్రికెట్ పోటీలలో, జిల్లా కాంగ్రెస్ నాయకుడు లాల్ సింగ్ నాయక్ పాల్గొని రెవిన్యూ మీడియా క్రీడాకారులకు కరచాలనం చేస్తూ ముందస్తుగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది, అదేవిధంగా ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో

## వలస ఆదివాసీ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 08,,తెలంగాణ పత్రిక :పినపాక మండలంలోని వలస ఆదివాసి గ్రామం పిట్టతోగు గ్రామంలో వలస ఆదివాసీల చదువు కోసం ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, ఇతర విద్యా ఉపయోగిత సామాగ్రిని అందజేశారు. శనివారం మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ సంస్థ ఆధ్వర్యంలో ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం ఉద్యోగి రమణ అందజేశారు. అనంతరం స్వచ్ఛంద సేవ అధ్యక్షులు తొలేం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో శ్రీ సత్య సాయి పాఠశాల ఆదివాసి గ్రామాలలో విద్యా సౌకర్యాలను మెరుగు పరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అనూష, గ్రామస్తులు సంతోష్, మహేష్, ఎర్రయ్య, బద్రి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు

## ఢిల్లీ కోటపై ఎగిరిన కాషాయపు జెండా రెపరెపలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఢిల్లీ కోట గడ్డమీద 27 సంవత్సరాల తర్వాత, కాషాయ కమలం జెండా ఎగిరిన శుభసందర్భంగా, తెలంగాణలో డబులు ఇంజన్ సర్కార్ ఏర్పడబోతోందని అన్నారు. విజయోత్స ర్యాలీలో భాగంగా గూడూరు మండల తరపున, గూడూరు మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్, గూడూరు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీ తరఫున నిత్యవసర వస్తువులతో12 వేల రూపాయలు పంపిణీ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08 :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో రాయిపల్లి గ్రామానికి చెందిన మహమూద్ సాబ్ ఇటీవల కరెంటు సర్క్యూట్ వల్ల నిత్యవసర వస్తువులతో సహా ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోవడం జరిగింది. వారి కుటుంబానికి రాయిపల్ల బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ నర్సమ్మ అడివయ్యా మలిదశ ఉద్యమకారులు కాశి బసవరాజు పటేల్ మల్లు పటేల్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 12 వేల రూపాయలు నిత్యవసర వస్తువులు అందజేశారు ఆర్థిక సాయం శనివారం రోజున అందించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు ఎంతో సంతోషిస్తూ కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## అమెరికాకు దడ పుట్టించిన డీప్ సీక్ !

తెలివి ఒకడబ్బ సొమ్ము కాదు, పశ్చిమ దేశాల, తెల్ల తోళ్ల గుత్త అసలే కాదు. రక్షణాత్మక చర్యలతో తన ప్రత్యర్థులను అణచివేయాలని ఎవరైనా ఎంతగా ప్రయత్నిస్తే అంతగా ప్రతిఘటనే కాదు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా సవాలు విసురుతాయని గతంలో అణుబాంబులు, ఖండాంతర క్షిపణుల వరకు నిరూపించాయి. తాజాగా చైనా డీప్ సీక్ కృత్రిమ మేథ యాప్ పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రత్యేకించి అమెరికా వెన్నులో దడ పుట్టిస్తోంది. అమెరికా, దాని అనుంగు దేశాల్లో ప్రభుత్వ శాఖలు, భారీ సంఖ్యలో కంపెనీలు ఆ యాప్‌ను తమ ఫోన్లు, కంప్యూటర్లలో పెట్టుకోవద్దని, దాని సేవలను వినియోగించవద్దని ఆంక్షలు విధిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. చైనా సాంకేతికంగా ముందుకు పోకుండా అడ్డుకొనే క్రమంలో జో బైడెన్ 2022లో తెచ్చిన చిప్స్ చట్టం ప్రకారం డ్రాగన్ దేశానికి ఎలాంటి పరిజ్ఞానం, చిప్స్‌ను అందనివ్వకూడదు. ఒక వేళ ఇతర దేశాలు ముందుకు పోతే వాటి మీద కూడా ఆంక్షలు విధిస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడవి దానికే ఎదురు తన్నుతున్నాయి. రక్షణాత్మక చర్యలకు ఎవరు పాల్పడినా అదే జరుగుతుంది. తగిన ప్రోత్సాహం, అవకాశాలను కల్పించాలేగానీ ఎవరైనా అద్భుతాలు సృష్టించగలరని ప్రత్యేకించి చైనా ఇప్పటికే నిరూపించింది. ఈ రంగంలో చైనా కంపెనీ విడుదల చేసిన డీప్ సీక్–ఆర్ఐ యాప్ పెను సంచలనం సృష్టించటమే కాదు, అమెరికా కంపెనీల వాటాల ధరలు పతనమై దాని చరిత్రలో లేని విధంగా దాదాపు లక్ష కోట్ల డాలర్లు (96,900) నష్టపోయేందుకు దోహదం చేసింది. పది సంవత్సరాల క్రితం అమెరికా ఓపెన్ ఎ.ఐ కంపెనీ (చాట్ జిపిటి సృష్టికర్త) నాలుగున్నర వేల మంది సిబ్బంది, 660 కోట్ల డాలర్ల పెట్టుబడితో ప్రారంభమైంది. అదే చైనా డీప్ సీక్ 200 మంది సిబ్బందితో ప్రారంభమై రెండు సంవత్సరాలు కూడా నిండలేదు. కోటి డాలర్లలోపు ఖర్చుతోనే యాప్‌ను అభివృద్ధి చేసినట్లు ది కొబెఇసీ న్యూస్‌లెటర్ స్థాపకుడు ఆడమ్ కొబెఇసీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఈ రెండు కంపెనీలు ఇప్పుడు ఎలా పోటీబడుతున్నాయో చూడండని పేర్కొన్నాడు. ఒక్క ఎన్విడియా కంపెనీ వాటాల ధరలే 60 వేల కోట్ల మేర నష్టపోయాయి. ఆ కంపెనీ సిఇఓ 2,100, ఒరాకిల్ అధిపతి సంపద 2,760 కోట్ల డాలర్లు నష్టపోయారు. అమెరికా స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇంత నష్టం ఇదే ప్రథమం. దాని మీద ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో సైబర్ దాడులు జరుగుతున్నాయి. అమెరికా కంపెనీలు ఒక యాప్‌ను తయారు చేసేందుకు పది కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే చైనా కంపెనీ కేవలం 60 లక్షల డాలర్లతో వాటికి దీటైనదాన్ని రూపొందించింది. ఆధునిక చిప్‌లను, వాటిని తయారు చేసే యంత్రాలను చైనా కంపెనీలకు విక్రయించరాదని అమెరికా ఆంక్షలు విధించిన తరువాత డీప్ సీక్ తన సత్తా చాటింది. చిత్రం ఏమిటంటే అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన దగ్గర పాత తరం హెచ్ 800 రకం చిప్స్‌ను రెండు వేలు కొనుగోలు చేసి వాటిని వినియోగించామని డీప్ సీక్ ఇంజనీర్లు వెల్లడించారు. అందువలన చైనాకు ఆధునిక పరిజ్ఞానం అందకుండా మడిగట్టుకొని మంత్రాలు వేసిన వారు ఇప్పుడేం చేస్తారన్నది ప్రపంచానికి ఆసక్తి కలిగించే అంశం. చివరికి రద్దును అమ్మాలన్నా చైనా గనుక కొనుగోలుకు ముందుకు వస్తే ధనిక దేశాల కంపెనీలు భయపడే స్థితి వచ్చింది. ఇంత తక్కువ ఖర్చుతో చైనా యాప్‌లు తయారు చేస్తున్నపుడు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేయటం అవసరమా అని అమెరికన్లలో సందేహాలు తలెత్తాయి. తాజా యాప్‌ను విడుదల చేయక ముందే అంటే జనవరి ప్రారంభం నుంచి డీప్ సీక్ కంపెనీ మీద సైబర్ దాడులు ప్రారంభమయ్యాయని చైనా భద్రతా సంస్థ ఎక్స్ లాబ్ వెల్లడించింది. అమెరికా, సింగపూర్, నెదర్లాండ్స్, జర్మనీ చివరికి చైనాలో చిరునామాలు కలిగిన సంస్థలు వేల సంఖ్యలో దాడులు జరుపుతున్నాయని, రానున్న రోజుల్లో ఇంకా పెరగవచ్చని కూడా హెచ్చరించింది. ఈ దాడులు జరుగుతుండగానే జనవరి 28వ తేదీన డీప్ సీక్–ఆర్ఐ మోడల్ యాప్‌ను మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇది అమెరికన్ ఏఐకి హెచ్చరిక అని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వర్ణించినట్లు సమాచారశాఖ మంత్రి కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. చైనా యాప్ విడుదలకు వారం రోజుల ముందు డోనాల్డ్ ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో సాంకేతిక రంగంలో తనకు అనుకూలమైన కొందరిని సమావేశపరచి కృత్రిమ మేథ, సంబంధిత రంగాలకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 500 బిలియన్ డాలర్ల మేర ప్రాథమిక సదుపాయాలను కల్పించనున్నట్లు, అది సాంకేతిక రంగ భవిష్యత్‌కు తోడ్పడుతుందని ప్రకటించాడు. చైనాకు అడ్డుకట్ట వేసేందుకు కన్న కలలను అదే చైనా వారం రోజుల్లోనే ఆటతీరునే మార్చి వేస్తుందని ట్రంప్ ఊహించలేకపోయాడు. నిజానికి ఇతర చైనా కంపెనీలు ప్రపంచానికి సుపరిచితం తప్ప డీప్ సీక్ గురించి పెద్దగా తెలియదు. అలాంటి కంపెనీ అమెరికా సాంకేతిక రంగాన్ని, ఖరీదైన ట్రంప్ పథకాలను ఒకేసారి దెబ్బతీసింది. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్, తరువాత జోబైడెన్ కూడా సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాలు చైనాకు అందకుండా చూసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో అనేక రంగాల్లో చైనా ముందున్నప్పటికీ మైక్రో చిప్స్, ఏఐ రంగంలో వెనుకబడి ఉందని వెంటనే అమెరికాను అధిగమించటం జరిగేది కాదని అనేక మంది భావిస్తున్న తరుణంలో అది వాస్తవం కాదని స్పష్టం చేసింది, ఇప్పటికే చిప్స్ తయారీకి శ్రీకారం చుట్టిన చైనా ఆ రంగంలో కూడా త్వరలో తన సత్తా నిరూపించటం ఖాయం. ఏఐలో సంచలనాలు సృష్టించిన చాట్ జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐ సంస్థ మరికొన్నింటిని పెంపొందించటానికి ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో ఈ మొత్తాన్ని ఖర్చు చేసేందుకు పూనుకున్నాడు. ఈ రంగంలో అతిపెద్ద సంస్థలైన గూగుల్, మేటా, ఇతర పెద్ద సంస్థలను దీన్నుంచి మినహాయించాడు. చాట్ జిపిటిపై ప్రతి ఖాతాదారు మీద నెలకు రెండు వందల డాలర్లు ఖర్చు అవుతున్నదని, నష్టాల్లో ఉన్నట్లు ఓపెన్ ఏఐ చెప్పింది. నిజానికి ఇప్పటి వరకు ఈసేవ ద్వారా లాభాలు ఎలా వచ్చేదీ స్పష్టం కాలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఉచితంగా అందుబాటులోకి వచ్చిన డీప్ సీక్ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదు. బైట్ డాన్స్ రూపొందించిన టిక్ టాక్, అలీబాబా, మూన్‌షాట్, ఝిపు వంటి చైనా కంపెనీలు ఇప్పటికే ఏదో ఒక రూపంలో అమెరికా సంస్థలను సవాలు చేస్తున్నాయి. మరోసారి అమెరికాను గొప్పదిగా చేయాలన్న ట్రంప్ మీద భ్రమలు పెట్టుకున్నవారు నేడు గాకపోతే రేపైనా కళ్లు తెరవక తప్పదు. డీప్ సీక్ కంపెనీ 2023 చివరిలో ప్రారంభమైంది. అంతకు ముందు దాని అధినేత లియాంగ్ వెన్‌ఫెంగ్ ఒక వెంచర్ కాపిటల్ సంస్థను నడుపుతున్నాడు. దాని వాణిజ్య వ్యూహాలను రూపొందించేందుకు కృత్రిమ మేథను వినియోగించాడు. తరువాత కంప్యూటర్ ప్రాతిపదికగా పనిచేసే రెండు కంపెనీలను పదేళ్ల క్రితం ఏర్పాటు చేశాడు. ఆ క్రమంలో తలెత్తిన ఆసక్తి నుంచి డీప్ సీక్ యాప్ వెలువడింది. ఇటీవలి కాలంలోచైనా తనదైన శైలిలో అమెరికన్లకుషాక్‌ల మీదషాక్‌లు ఇస్తున్నది. ప్రపంచంలో అతి పెద్ద నౌకాదళ శక్తిగా రూపొందింది.

# గంజాయి కేసులో ఆరుగురు నిందితుల రిమాండ్

## -508 గ్రాముల గంజాయి స్వాధీనం-సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను



నంగునూరు/సిద్దిపేట, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ఆరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు. శనివారం రూరల్ పోలీసు స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శుక్రవారం (ఈ నెల 7వ తేదీన) మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆరుగురు వ్యక్తులు రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద నున్న బస్టాండ్ వెనక గల ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తూ, గంజాయి తాగుతున్నారని నమ్మదగిన సమాచారముతో రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ సిబ్బందితో అక్కడికి వెళ్లారని తెలిపారు. ఆరుగురు వ్యక్తులు గంజాయి వదిలేసి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. వెంబడించి పట్టుకొని విచారించామని చెప్పారు. ఆరుగురిలో నంగునూరు మండలం అప్పలాయ చెరువుకు చెందిన నాయిని రాజశేఖర్ రెడ్డి(24), జెపి తండాకు చెందిన గుగులోతు ప్రవీణ్(18) కలిసి కొంత కాలంగా అసిఫాబాద్ జిల్లా కెరిమేరి మండలానికి చెందిన రవి జాదవ్, సందీప్ వద్ద గంజాయి కొనుగోలు చేసి చిన్న,చిన్న ప్యాకెట్లలో అమ్ముతున్నారు. ఈ క్రమంలో రూ. 10 వేలకు కిలో చొప్పున రూ. 20వేలకు రెండు కిలోలు కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లలో నింపి ఒక ప్యాకెట్ రూ. 900లకు రూపాయల చొప్పున సిద్దిపేట మండలం రంగదాంపల్లికి చెందిన రొంపల్లి నరేశ్(32), నంగునూరు మండలం అప్పలాయి చెరువు నివాసి నాయిని రాంరెడ్డి(28), నంగునూరు మండలం బద్దిపడగకు చెందిన అలకుంట్ల రాకేశ్ (20),గగులోతు రాజకుమార్(25) అమ్ముతున్నారని తెలిపారు. నాయిని రాజశేఖర్ రెడ్డి, గగులోతు ప్రవీణ్, రొంపల్లి నరేష్, నాయిని రామ్ రెడ్డి, అలకుంట్ల రాకేష్, గగులోతు రాజకుమార్ ల వద్ద మొత్తం 508 గ్రాముల గంజాయి, రెండు మోటార్ సైకిళ్ళు, ఐదు సెల్ ఫోన్లు, రూ. 3,600లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రూపాయలు స్వాధీనం చేసుకొని ఆరుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. గ్రామాలలోని హొటళ్ళు, కల్లు డిపోలు, ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నా, కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని, వారి కదలికలపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్ననూ, విక్రయించిననూ అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్మిక వర్గ పోరాట దిక్సూచి మంచికంటి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక) కార్మిక వర్గ పక్షపాతి మంచికంటి రాంకిషన్ రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక మంచికంటి భవన్లో మంచికంటి ముప్పై ఒకటవ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ముందుగా మంచికంటి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబానికి దత్త పుత్రుడుగా వెళ్ళినప్పటికి పేదలు కార్మికుల కోసమే తన జీవితాన్ని అంకితం చేశాడనీ అన్నారు. కామంచికల్ గ్రామంలో తన వాటా కింద వచ్చిన వందల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి పేదల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారని కొనియాడారు.ఖమ్మం ఎంఎల్ఏ గా ప్రజలకు ఖమ్మం ప్రజలకు సేవ చేస్తూనే కొత్తగూడెంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు అని అన్నారు.ఎంఎల్ఏ గా ఉంటూ అతి సాధారణ జీవితం గడిపాడని నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి మంచికంటి అన్నారు.ప్రజా ఉద్యమంలో ఎన్నో కేసులు నిర్భందాలు ఎదురైన తను నమ్మిన ఎర్రజెండాను వీడలేదని అనారోగ్యంతో ఉన్న జైలు అధికారులు కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి హాస్పిటల్ కి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని విడిచిపెట్టలేదని అకుంఠిత దీక్షతో పార్టీ నిర్మాణానికి ప్రజా పోరాటాల నిర్మాణానికి కృషి చేశారని అన్నారు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామంచికల్ కేంద్రంగా దొరలు పటేలు పట్వారి భూస్వాములకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటం చేశాడని మంచి కంటి పోరాట మార్గం సదా ఆదర్శమని ఆయన కొనియాడారు. పేదల రాజ్యం కోసం మంచి కంటే పరితపించాడని అలాంటి రాజ్యం కోసం పోరాటాలు చేయడమే మంచి కంటికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ భూక్య రమేష్ యాస నరేష్ నాయకులు డి వీరన్న రమేష్ వై వెంకటేశ్వరరావు అభిమిత్ర విజయ్ సలీం తదితరులు పాల్గొన్నారు

# అంతర పంటల సాగు ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక): రైతులు ఒకే పంట మీదే ఆధారపడకుండా అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మట్టితో తయారుచేసిన ఇటుకలు తో నిర్మించే ప్రహరీ గోడ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారుచేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాతూరులో ఈదర మురళి అనే రైతు సాగు చేస్తున్నటువంటి ఫామ్ పాండ్ లో చేపల పెంపకాన్ని పరిశీలించి, ఇంకా ఫామ్ పాండ్ అభివృద్ధి పరచటానికి మరియు ఏ రకం చేపల పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుందో తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర్ పంటగ చేపల పెంపకం, మునగ, నాటు కోళ్లు మరియు తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం



ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఈ అంతర పంటల సాగుకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం ఫాండ్లు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తీయడం జరుగుతుందని ఈ ఫారం పాండ్లలో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో రేవతి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యధాతథంగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాల్సిందే ..

## .ఐకాస కన్వీనర్ వాసం రామకృష్ణ దొర స్పష్టీకరణ

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం కేంద్రంలోని, ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ నుండి విడిపోయిన శ్రీనగర్ కాలనీ,సంజయ్ నగర్ ,ప్రశాంత్ నగర్, లోతు వాగు, లక్ష్మీదేవిపల్లి ,అశోక్ నగర్ కాలనీ (6) గ్రామపంచాయతీ ల వర్కర్స్ మరియు సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి ఇట్టి గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులుగా, పంపు ఆపరేటర్లుగా, ఎలక్ట్రిషన్ గా, బిల్ కలెక్టర్ గా వివిధ హోదాలలో పనిచేయుచున్నరు,వీరికి గత పాలకవర్గం తీర్మానాల మేరకు కేటగిరీల వారీగా ఒక్కొక్కరం 12000/- రూపాయల నుండి 17000/- రూపాయల వరకు ప్రతినెల వేతనంగా పొందుతున్నారు,పాలకవర్గం ముగిసిన తర్వాత కొన్ని చిన్న పంచాయతీలు ఆర్థికంగా వెనుకబాటు వల్ల కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేక ఒక్కొక్కరికి సుమారు 10 నెలలు, 5 నెలలుగా వేతన బకాయిలు ఉన్నందున,ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా కనీస వేతనము గా జీవో నెంబర్ 51 ప్రకారం ఒక్కొక్క కార్మికుడికి 9500 /-చొప్పున పంచాయతీ అకౌంట్లో డబ్బులు వేయడం జరిగినది,కానీ ఆరు పంచాయతీలు పట్టణానికి అనుకొని ఉండటం వల్ల మున్సిపాలిటీ వర్కర్ల కంటే ఎక్కువ పని చేయడం జరుగుతుంది,వీరికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 9500/- చొప్పున పంచాయితీలకు వేతనం వేయడం జరిగింది. కానీ వీరి ప్రధాన డిమాండ్ పాలకవర్గం రద్దయి ఒక సంవత్సరం అయినది. తర్వాత స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కూడా వీరు వేతనముగా 12,000/- నుండి 17000/- వరకు వేతనాలు తీసుకోవడం జరిగినది .గత నెల రాష్ట్ర ప్రభుత్వం వేసిన 9500/- పోను మిగతా వేతనం కలిపి వేయమని పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి ని డివిజనల్ పంచాయతీ అధికారి ని కలవడం వినతి పత్రం ఇవ్వడం జరిగినది కాని వారు 9,500/-లే ఇస్తాం మిగతా వాటి గురించి ఎటువంటి గైడ్లైన్స్ లేవు అని అన్నందున గత్యంతరం లేక జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యను విన్నవించడం జరిగింది. వారు జిల్లా పంచాయతీ అధికారి తో మాట్లాడి సమస్యను తీర్చుమని చెప్పడం జరిగింది, అయినాను పై అధికారులు, ఉన్నత అధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేనందున, ఆరు పంచాయతీల వర్కర్లు సిబ్బంది కలిసి ఒకటవ తేదీ నుండి సమ్మెను కొనసాగించడం జరుగుతుంది,ఇట్టి సమ్మెలో అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు ఇతర అనుబంధ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులతో సోమవారం జరిగే కలెక్టరేట్ ముట్టడికి మద్దతు ఇచ్చారు, కార్మికులు 01/02/2025 నుండి 8 రోజులు గా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న అధికారులు స్పందించకపోవడం చాలా దారుణం, అని వారి జీతాలు తగ్గించడం అవమానియా చర్యగా పేర్కొనడం జరిగినది. 51 జీవోని రద్దు చేయాలని , మల్టీ పర్పస్ విధానాన్ని కూడా రద్దు చేయాలని, మరియు ఈఎస్ఐ , సౌకర్యం కల్పించాలని కార్మికుల జీతాలు వచ్చేవరకు వారి వెంట ఉండి మద్దతు




గా పోరాడుతామని సమ్మెకు సంఘీభావం తెలియపరిచి, భవిష్యత్తులో కూడా మా యొక్క సహకారం ( 6 ) గ్రామపంచాయతీల వర్కర్స్ కు మరియు సిబ్బంది ఉంటుందని, ఈ సమ్మెని ఇంకా ఉతృత్వం చేయడానికి మా సహకారం ఉంటుంది, అని భవిష్యత్తు లో ఎటువంటి పోరాటానికి అయినా అండదండలు ఉంటాయని నాయకులు పేర్కొన్నారు . ఇట్టి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది, సిఐటియు నాయకులు భూక్యా రమేష్ , టిఆర్ఎస్ నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, నవతన్, ఎర్రబడి శీను, చిన్న, మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ , తేలిక పుల్లయ్య, సిపిఐ నాయకులు నున్న ధనుంజయ్ ,మిరియాల రాము, సాదిక్, జరుపుల మురళి, పిల్లమర్రి మురళి, ఇరుప ఎర్రయ్య, సిఐటియు నాయకులు వీరన్న, గ్రామ పెద్దలు తేజవత్ భవసింగ్, చావా వెంకటేశ్వర రావు, టియుసీఐ నాయకులు ఎదులపురం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న చలో హైదరాబాద్ పిలుపునిచ్చిన సిపిఐ ఎంఎల్



కొత్తగూడెం 08 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక)ఆరు గ్యారంటీలో అమలుకై ప్రజా సమస్యల పరిష్కారం కై పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఏజెన్సీకి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండల ంలో ప్రచారం నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు,IFTU జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే ఉమర్, మండల కార్యదర్శి వల్లోజు రమేష్ మరియు మండల నాయకత్వం.

# కుకునూరుపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 08,(తెలంగాణ పత్రిక):దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ మెజార్టీ సీట్లు కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టనుండడంతో శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల అడుగులు వేస్తున్నారని, ఎన్నిక ఏదైనా రానున్న రోజుల్లో ఇదే రకమైనటువంటి ఫలితాలు పునరావృతం అవుతాయని ఆయన అన్నారు. రానున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల్లో బీజేపీ తన సత్తా చాటనుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరారం కృష్ణ, దాసరి స్వామీ, రెడ్డమైన నాగరాజు, బోనాల రాజు, మంద రాజు, నర్సింలు, రమేష్, చందు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి బడ్జెట్ లో 20 శాతం నిధులను కేటాయించాలి..!




కొండపాక, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక): తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ శనివారం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టింది. అనంతరం కమిటీ నేతలు ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ నేతలు తిరుపతిరెడ్డి, బాకీ చంద్రభాను, ఎస్వి శ్రీకాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని దీనివల్ల విద్యారంగం సంక్షోభంలోకి నెట్టబడిందని ఆరోపించారు. విద్యకు తక్కువ శాతం నిధులను కేటాయించడం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని, పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన కేటాయింపులు ఉంటే ఉన్నత ప్రమాణాలను కల్పించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపుగా ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్య సంఘాల నాయకులు విజయేందర్ రెడ్డి, కిష్టయ్య, మల్లయ్య, రాములు, రాజయ్య, నర్సింలు, మల్లేశం, సత్యనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం...

**- విరాళాల ద్వారా అందించిన రెడ్డి సంఘం సభ్యులు**



నంగునూరు, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):పది రోజుల కిందట గుండెపోటుకు చికిత్స పొందుతూ మరణించిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు పరకాల భూపాల్ రెడ్డి కుటుంబానికి ఆ సంఘం సభ్యులు ఆర్థిక సాయం అందించారు. రెడ్డి సంఘం సభ్యులు అందించిన విరాళాలతో జమ అయిన డబ్బులు రూ.36వేలను భూపాల్ రెడ్డి కుమారుడు మనోజ్ రెడ్డికి శనివారం కత్తుల రాజు (కలెక్టర్ రాజు) ఆధ్వర్యంలో రెడ్డి సంఘం సభ్యులు పరకాల తిరుపతి రెడ్డి, వంగర మల్లారెడ్డి, డాకూరి కోటీశ్వర్ రెడ్డి, పరకాల భాస్కర్ రెడ్డి, గంపల శ్రీనివాసరెడ్డి, కత్తుల తిరుపతిరెడ్డి, చిలుకల తిరుపతిరెడ్డి, డాకూరి శ్రీకర్ రెడ్డి, గజ్జెల మధుసూదన్ రెడ్డి, గజ్జెల సతీష్ రెడ్డి, గజ్జెల భూపతి రెడ్డి, పులగూర్ల శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. విరాళాలను ఇచ్చి సహకరించిన సభ్యులందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### మార్చి రెండోన జరిగే జననేత కాసాని ఐలయ్య

# సంస్మరణ సభను జయప్రదం చేయండి

**- మండే హనుమంతరావు కాంగ్రెస్ నాయకులు**
**- నీతి నిజాయితీ గల నాయకుడుకాసానిచింతలపూడి జగన్ జలగం యువసేన**
**- కాసాని ఆశయాలు సాధిస్తాం సిపిఐ నాయకులు కో మారి హనుమంతరావు**
**- నా రాజకీయ గురువు కాసాని వీర్ల రమేష్ సిపిఎం మండల నాయకులు**

సుజాతనగర్ మండల్ ఫిబ్రవరి 8(తెలంగాణ పత్రిక): ఈ రోజున సుజాతనగర్ సిపిఎం ఆఫీసులో అఖిలపక్ష పార్టీల సమావేశం నర్రా శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని. సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ఐలయ్య గారి మరణం ఈ ప్రాంతానికే కాదు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీరని లోటుని పాల్వంచ నుంచి పాపుకొల్లు వరకు 20,000 ఇళ్ల స్థలాలు పేదలకు పంచిన మహానుభావుడు అని ఆయనను ప్రజలు హృదయాల్లో గూడు కట్టుకున్నటువంటి నేత కామ్రేడ్ కాసాని అని వారి యొక్క ఆశయాలను లక్ష్యాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని మార్చి రెండో తేదీన జరిగే కాసాని సంస్మరణ సభకు పార్టీ జాతీయ నాయకులు బివి రాఘవులు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతున్నారని ఈ యొక్క సంస్కరణ సభను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కామ్రేడ్ కాసాని ఉద్యమ సహచరులు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరమంతరావు మాట్లాడుతూ కాసాని గారితో నాకు 40 ఏళ్ల అనుబంధం ఉందని నా రాజకీయ గురువు కామ్రేడ్ కాసాని ఐలయ్య 1981లో ఆయన సర్పంచ్ గా నేను ఉపసర్పంచ్ గా క లిసి పనిచేసినవని ఈ ప్రాంత ఉద్యమాన్ని వామపక్ష ఉద్యమ నిర్మాణంలో కలిసి పనిచేసే ఆయన దగ్గర రాజకీయ ఎత్తుగడలు నేర్చుకొని నేను ఈ స్థాయికి రావటానికి ప్రధాన కారణం కాసాని అని చివరి రోజు ఆయన నాతో తన భావాలను ఫోన్లో పంచుకొని చివరి శ్వాస వరకు ప్రజల గురించి ఆలోచించటం కామ్రేడ్ కాసానికే సాధ్యమని ఉద్యమ నేత మరణించటం బాధాకరమని ఆయన ఆశయాల కొనసాగించడం కోసం ఈ సభకు నేను సహకరిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కోమరి హనుమంతరావు మాట్లాడుతూ కాసాని ఐలయ్య మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటని మార్చి 2న జరిగే సభకు సహకరిస్తామని ఆయన ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు మడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అందరితో కలుపుగోలుగా వివరించే వారిని ప్రధానంగా వ్యవసాయ కూలీలు అంటే ఎనలేని ప్రేమని ఆయన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యం అనే కొనియాడారు. జలగం యువసేన నాయకులు చింతలపూడి జగన్ మాట్లాడుతూ కామ్రేడ్ కాసాని గారు ఈ ప్రాంత వామపక్ష ఉద్యమాలు నిర్మించడంలోనూ సుందరయ్య లాంటి పాత తరం నాయకులతో పాత తరం నేతలతో పోల్చదగినటువంటి వ్యక్తి కామ్రేడ్ కాసాని ఐలయ్యనిజాయితీగల నిప్పులాంటిమనిషి జననేత కాసాని అయిలయ్య అని ఆయన సంస్మరణ సభకు అఖిలపక్షం తరపున మీమందరం సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఆయనతో కలిసి పని చేశానని నన్ను సుజాతనగర్ సర్పంచ్ గా ఈ ప్రాంతంలో పార్టీ మండల కార్యదర్శిగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చినటువంటి వ్యక్తి కామ్రేడ్ కాసాని అని నా రాజకీయ గురువు కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన



ఆశయాలను లక్ష్యాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ అఖిలపక్ష సమావేశంలో సిపిఐ నాయకులు బొడ్డు కేశవరావు సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ సిపిఎం నాయకులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ కొండ కృష్ణ చప్పిడి వెంకటేశ్వర్లు బానోత్ కుమారి గూని నాగచందర్. బాణోత్ జ్యోదిరాం బాలు వెంకటేశ్వర్లు వీర్ల సత్యం బానోత్ వీరు గుగులోత్ జగన్ మద్దెల ప్రసాద్ సట్టు నరసింహారావు కొలహలం శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలపై నోటీసులు అస్త్రం

# సిబ్బందిని పంపిస్తూ పనులు నిలిపివేత

**- ఆ తర్వాత యధావిధిగా కొనసాగుతున్న నిర్మాణాలు.- గతంలో ఎన్ఫోర్స్మెంట్ నోటీసులు జారీ ఏమైంది. స్పందించని గ్రామ పంచాయతీ సెక్రెటరీ**




కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 ((తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. విద్యానగర్ గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సెక్రటరీ. అండదండ్రులతో బహుళ అంతస్థల నిర్మాణం, కొనసాగుతుంది. గ్రామ సెక్రెటరీ వివరణ కోరగా మేము అనుమతి ఇయ్యలేదు అన్నారు. కానీ నోటీస్ బోర్డులు ఎందుకు పెట్టలేదు. పెట్టినామని సమాధానమిచ్చారు కానీ నిర్మాణాలు దగ్గరికి వెళ్లి చూడగా ఎలాంటి బోర్డులు కనపడలేదు ఇక నాయనా గ్రామ స్పెషల్ ఆఫీసర్ తనిఖీ చేయాలని ఎక్కడైతే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి వాటిని ఆపాలని ప్రజల కోరుకుంటున్నారు. ఇకనైనా నిర్మాణాలు జరగకుండా నోటీసులు ఇచ్చి నోటీసు బోర్డులు కూడా పెట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నాను,నోటీసులు ఇచ్చినట్టు ఇచ్చి నిర్మాణదారులను ఆఫీస్ కి పిలిపించుకొని వారితో కుమ్మక్కై యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా చుంచుపల్లి ఎంపీడీవో మరియు ఎంపీ ఓ చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని. ఇలాంటి అక్రమ నిర్మాణాలకు జరీమాన విధించాలని కోరుకుంటున్నాను.

### కార్యదర్శి లేక కంపు కొడుతున్న

# కొమ్ముగూడెం, గ్రామపంచాయతీ

**మిషన్ భగీరథ నీరు రాక బోరింగులు పనిచేయక నీటి కొరతతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న కొమ్ముగూడెం గ్రామపంచాయతీ ప్రజలు.- ఇంచార్జ్ తో ఎన్నో ఇబ్బందులు పడుతున్న పంచాయతీ ప్రజలు**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో, కొమ్ముగూడెం గ్రామపంచాయతీ లో పడకేసిన పారిశుద్ధ్యం పనులు భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్ అన్నారు, ట్రాక్టర్ నడపక చెత్త సేకరించక ఎవరు ఇంటివద్ద చూసిన డంపింగ్ యార్డ్ ను తలపిస్తూ చెత్త దర్శనమిస్తుంది,సైడ్ కాలవలు నిండి ఎక్కడకక్కడకు మురికి నీరు నిలిచి దుర్వాసన దోమలతో ఇబ్బంది పడుతున్నారు, పంచాయతీ ప్రజలు అని ఆయన అన్నారు,సంబంధిత మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు కూడా నిర్లక్ష్యం వహిస్తూ పనులు చేయించనటువంటి పరిస్థితి లేదు,కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో కనపడుతుంది,అదేవిధంగా మిషన్ భగీరథ నీరు రాక బోరింగులు పనిచేయక నీటి కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గ్రామపంచాయతీ ప్రజలు అభివృద్ధికి ఆవిడ దూరంలో ఉన్నారని, ఆయన అన్నారు 1200 పైచిలుకు ఓటర్స్ ఉన్న గ్రామపంచాయతీ లో,పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఉన్న వారు ఎన్ని నెలల నుంచి పారిశుద్ధ్య పనులు చేస్తున్నారో ఎవరికి అర్థం కానటువంటి పరిస్థితి లో గ్రామ ప్రజలు ఉన్నారని, ఆయన తెలియజేశారు,ఎవరి వద్ద విన్న ఒకటే మాట పారిశుద్ధ కార్మికులు ఎవరు రావట్లేదు మా సైడ్ కాలవలు క్లీన్ చేయట్లేదు చెత్తను తీసుకువెళ్లట్లేదు అనే మాటే తప్ప వస్తున్నారు,పనిచేస్తున్నారని మాట వినపడనటువంటి పరిస్థితి కావున తక్షణమే




సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని,జనాభా ప్రకారంగా పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది అవసరమో అంతమందిని నియమించి, గ్రామపంచాయతీ ప్రజలు ఎటువంటి అనారోగ్య బారిన పడకుండా,తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఈ విషయాలన్నిటినీ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే లాగా కోరతానని ఆయన తెలియజేశారు.

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహంను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ మాదిగ

**చర్మకారుల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ సంగీతపు రాజలింగం జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్.**

కొత్తగూడెం 08 ఫిబ్రవరి ( తెలంగాణ పత్రిక):ఈ సందర్భాన్ని ఉద్దేశించి జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు డిసెంబర్ 1వ తేదీన ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలకు ఇవ్వడం జరిగింది. నాటి నుండి నేటి వరకు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ మాదిగ ఉపకులాల పక్షాన అన్ని సంఘాలతో చర్చిస్తూ ఫిబ్రవరి 4వ తేదీన క్యాబినెట్ అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణను ఆమోదించి A గ్రూపు 1-గాను, B గ్రూపు 9%గాను, %జ% గ్రూపు 5% గాను నిర్ణయించడం జరిగింది. 30 సంవత్సరాల మాదిగ ఉపకులాల కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సహకారమైనందుకు ప్రధాన పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , దామోదర్ రాజనర్సింహకి మాదిగ జాతి ఋణపడి ఉంటదని తెలియజేస్తూ కొంతమంది ఉద్యమ నాయకులు దామోదర్ రాజనర్సింహ చులకన చేస్తూ మాట్లాడుతున్న వైఖరిని మాదిగ సంఘాలు చర్మకారుల సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. మాదిగ సమాజం ఏ ఒక్కరి సొత్తు కాదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం



ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టబద్ధత కోసం మాదిగ మాదిగ ఉపకులాల అభ్యున్నతి కోసం నిరంతరం అహర్నిశలు ఆలోచిస్తున్న మాదిగ జాతి గర్వపడే నాయకుడు దామోదర్ రాజనర్సింహ గారు అని తెలియజేశారు.

## పెద్దమ్మతల్లికి పాత పాల్వంచ దేవాలయాల నుండి చీరె, సారె-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక ):తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న,శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన, జరుగుతున్న సందర్భంగా,పాత పాల్వంచలోని షిర్డీ సాయి బాబా, మైసమ్మతల్లి దేవాలయాల నుండి జగన్నాథపురంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారికి, శివునికి చీరె, సారె. సమర్పించారు. శనివారం,పాత పాల్వంచలోని 9 దేవాలయాల, నుండి,పూజారులు పురాణం పవన్ కుమార్ శాస్త్రి, చిలుకూరు దినకర శాస్త్రి,ల ఆధ్వర్యంలో చీరె, సారె, పట్టు వస్త్రాలు, సలివిడి పెద్దమ్మతల్లికి సమర్పించారు. పాత పాల్వంచ నుండి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లికి సారె సమర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్,చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు,పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల కమిటీ బాధ్యులు ముత్యాల



కోటేశ్వరరావు, వంగ రమేష్, మశానం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, బాదార్ల జోషి, మహీపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, నూతక్కి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, నందా నాయక్, శివ, బానోత్ బాలాజీ, పాశం నర్సింహారావు, లోగాని సత్యం, జనార్దన్ రెడ్డి, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, గంధం వెంగళరావు, గడియకట్ట మహిళా భక్తులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

**- బిజెపి మండల శాఖ సంబరాలు.-మండల అధ్యక్షుడు పోగుల రాజు**



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9 చిన్నశంకరంపేట: ఢిల్లీ అభివృద్ధి సాధ్యమన్న విశ్వాసంతోనే భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరించారని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు.శనివారం ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా చిన్నశంకరంపేటలో సంబరాలు చేసుకుని విలేకరులతో ఆయన మాట్లాడుతూ...సామాన్యుల పార్టీగా ప్రారంభమై అవినీతిలో ఊబిలో కూరుకుపోయిన ఆప్‌కు ఢిల్లీలోని అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని, ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్‌తోపాటు ఆమ్‌ఆద్మీ పార్టీకీ ఓ గుణపాఠమని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్? సంకల్పానికి ఢిల్లీ ప్రజలు మద్దతు తెలిపారన్నారు.అవినీతి, అక్రమాలే ఆప్ పతనానికి కారణమని, ఇవాళ దేశం మొత్తం సంక్షేమం,అభివృద్ధి అందిస్తున్న బీజేపీ వైపు చూస్తున్నాయని అన్నారు.బిజెపికి చారిత్రాత్మక విజయాన్ని అందించినందుకు ఢిల్లీ లోని ప్రజలకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేలా కృషి చేస్తామని అన్నారు.

# ఢిల్లీలో బిజెపి ఘనవిజయం

### లక్ష్మీదేవి పల్లి మండలంలో బిజెపి విజయోత్సవ సంబరాలు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని. నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్వరూప థియేటర్ సమీపంలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. భారీగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ ,దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని మరో సారి తెలియజేస్తోందన్నారు. తెలంగాణలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా ఇదే సీన్ రిపీట్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధప్రచారాలను ప్రజలుతిప్పికొట్టి, బిజెపి పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు జల్లారపు శ్రీనివాసరావు. బాడిషా శివాజీ. గోవిందా చారి.రావుల రాము,బొల్లం నవీన్, లక్ష్మీనారాయణ, వెంకన్న, స్వరూప. అక్షయ. శ్రీకాంత్. పాల్గొన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కొత్తగూడెంఎమ్మెల్యే కూనం నేనీ సాంబశివరావు

చుంచుపల్లి మండలం ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి నందు కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో కురుమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా, విసంశెట్టి పూర్ణచంద్రరావు,శ్రీనివాస్, పాల్వంచ కురుమ సంఘం అధ్యక్షులు కాకర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి సుంకం ప్రవీణ్, కొల్లే సాయికుమార్,ప్రేరం కుమార్,మిస లింగయ్య, కురుమ సంఘం వారు పాల్గొన్నారులి.



# తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే ఓ తప్పుల తడక

## - పార్టీ పరంగా కాదు 42% రిజర్వేషన్ లకు చట్టబద్ధత కల్పించాలి.



కథలాపూర్. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 08. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే గురించి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మరియు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... (ఈ డబ్ల్యూ ఎస్ )రిజర్వేషన్ ల పెంపుదల కోసమే ఓసి జనాభా పెంపు చేసారు అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే ఓ తప్పుల తడకగా భావిస్తున్నాము. ఎస్. కే. ఎస్ సర్వే లో 8 శాతం ఉన్న ఓసి లు ఉంటే... ప్రస్తుతం సర్వే లో 15 శాతం జనాభా ఎట్లా పెరిగింది.2011 నుండి 2014 వరకు గ్రోత్ రేట్ 1 శాతం అంటే ఏడాదికి నాలుగు లక్షలు, పదేళ్లకు 40 లక్షలు పెరగాలి. కానీ ఇక్కడ ఎస్ కే ఎస్ సర్వే కు ప్రస్తుతం సర్వే కు 21 లక్షల జనాభ తగ్గింది. ఎస్సి జనాభా 1,70,000 తగ్గింది. కానీ ఓసి జనాభా 7 శాతం ఎట్లా పెరిగింది. 42 శాతం రిజర్వేషన్ లాకై ప్రత్యేక బిల్లు పెట్టి, అసెంబ్లీ ఆమోదంతో, బిసి రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు నాయకులు గంగారెడ్డి వెంకటేష్ రాము పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శిగా సురేష్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 4 5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సురేష్ ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల అసమాన త్యాగాల మీద ఏర్పడిన విద్యార్థి సంఘం తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చినందుకు విద్యారంగ సమస్యలపై ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తానని సురేష్ పేర్కొన్నారు అంతేకాకుండా మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థుల ఫీజుబకాయలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వసతి గృహాలలో మెనూ ప్రకారం నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను పౌష్టికాహారానికి దూరం చేయడం సరికాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానం మార్చుకోకపోతే విద్యార్థులు అందరిని చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# కార్యకర్తలకు అందుబాటులో యువ నేత

## - రేణుకమ్మ ఆశీర్వాదంతో ముందుకెళుతున్న నాయకుడు

## - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలో నిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజలతో మమేకమై ప్రజల గుండెల్లో శిరస్మయ గా నిలిచిన వ్యక్తి మన నాయకుడు వీరబాబు, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వ్యక్తి గత బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొని మొక్కవోలి దీక్షతో ఎదురుండి పోరాడిన వ్యక్తి మన మన నాయకుడు, అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాపాల నా చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేరవేసిన, దాంట్లో ముందు నడుస్తున్న వ్యక్తి మన నాయకుడు వీరబాబు, అలాంటి వ్యక్తికి అండదండలతో రానున్న గ్రంథాలయ చైర్మన్ పదవి కి ముందు వరుసలో ఉన్నాడని, ఇలాంటి యువ నాయకుడు కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మా నాయకుడికి జిల్లాలో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి. మాకు మా యొక్క విన్నపాన్ని వారికి తెలియజేస్తామని ఈ ప్రాంత ప్రజలు వారి ఆకాంక్ష, పట్టుదలతో ఉన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే..!

## గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకోవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా స్పష్టం చేశారు. శనివారం సయ్యద్ బాబా గజ్వేల్ లో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగిరేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని చేజెక్కించుకునేదాకా విశ్రమించమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనను గడపగడపకు తీసుకువెళ్లి, అన్ని వర్గాల ప్రజలకు వివరించి, ప్రజలకు కాంగ్రెస్ పార్టీని చేరువ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ సిద్దిపేట మున్సిపాలిటీ గడ్డ నుండి తరిమి కొడతామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇండ్లు కానీ, ఇవ్వకుండా ప్రజల కనీస అవసరాలు పట్టించుకోలేదని, బిఆర్ఎస్ నేతలు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి సొంత ఆస్తులు పెంచుకున్నా రని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనించి బిఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అన్నారు.

# ఢిల్లీ గెలుపుతో గంభీరావుపేట భాజపా శ్రేణుల సంబరాలు

## 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో కాషాయం జెండా రెపరెపలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 08 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఢిల్లీలో భాజపా గెలవడంతో భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీజేపీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడి డబుల్ ఇంజన్ నినాదంతో డిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి, రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చిందని, కేంద్ర బడ్జెట్లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసిందని అర్థమౌతుందన్నారు. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి డిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని రానున్న రోజులలో ఏ ఎన్నికల జరిగిన భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగరవేయడం తథ్యమని అన్నారు ఇంత మంచి విజయాన్ని అందించిన డిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు సంతోష్ రెడ్డి గడ్డమీది ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు దేవేందర్ గౌడ్ నర్సింలు సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్ బుచ్చిబాబు బట్టు రాజు గుడికాడి మహేష్ యాదవ్ కొక్కు దేవేందర్ యాదవ్ ఎస్టి మచ్చ అధ్యక్షులు భాస్కర్ నాయక్ దేవేందర్ నాయక్ నరేష్ బాలయ్య సూర్య తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాల్సిందే

## -కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



పినపాక నియోజకవర్గప్రతినిధి,,పిబ్రవరి 08,,తెలంగాణ పత్రిక :పినపాక మండలంలో కొన్ని పెట్రోల్ బంకుల్లో మోసాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న వాటిని అరికట్టడంతో అధికార యంత్రాంగం విఫలం అవుతోందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆరోపించారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బంకుల్లో తనిఖీలు తూతూమంత్రంగానే కొనసాగుతున్నాయని ఇదే అదునుగా భావించిన కొందరు బంక్ నిర్వాహకులు అధికారులతో లోపాయికారిగా ఒప్పందాలు చేసుకొని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు ఈ బంక్లను విధిగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.. లీటర్ పెట్రోల్లో ఏమైనా కోత వేస్తున్నారా? పూర్తి స్థాయిలో పాయింట్లు వస్తున్నాయా? ఎక్కడైనా పాయింట్లు జంప్ అవుతున్నాయా? పెట్రోల్ నాసిరకంగా వస్తుందా? అనేవీ తరచూ పరిశీలించాలని కోరారు. పెట్రోల్ బంకుల్లో తప్పుగా డెన్సిటీ చూపించి అమ్మకాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించినట్లుగా తెలిపారు. ఈ విషయంలో అధికారులు నిజా నిజాలు తేల్చి , తప్పుగా డెన్సిటీ చూపించిన బంకులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దారుకు వినతి పత్రం అందించినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడి రెక్కల సాయికుమార్,పినపాక మండల యూత్ ప్రెసిడెంట్ సింహాద్రి మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# అవినీతి సర్కారును గద్దేదించి, బిజేపికి పట్టం కట్టిన ప్రజలు

## - ఢిల్లీలో గెలుపు పట్ల దుబ్బాకలో బిజెపి నాయకుల సంబరాలు

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి08(తెలంగాణ పత్రిక):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా దుబ్బాక మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని నమ్మి అధికారాన్ని అప్పగిస్తే పీకల్లోతు అవినీతి కుంభకోణాల్లో కూరుకు పోయి జైలు పాలై, ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో సహా ముఖ్యమైన నాయకులు అందరిని ఓడించి ఆప్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, దేశంలో అవినీతి లేని సుపరిపాలన అందిస్తున్న బిజెపికి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఎన్ని మాయ మాటలు చెప్పినా కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు ఇవ్వకుండా ఢిల్లీ ప్రజలుబుద్ధి చెప్పారని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ రెడ్డి, మట్ట మల్లారెడ్డి, గాజుల భాస్కర్, సత్తయ్య, గవ్వల రమేష్, రమేష్ రెడ్డి, మోత్కుపల్లి బద్రి, మెరుపుల సాయికుమార్ గౌడ్, నేహాల్ గౌడ్, నిమ్మ యాదగిరి, రమణారెడ్డి, పెంటమ్ కిషన్, మహేష్, నక్క శ్రీనివాస్, బాచి, మనోజ్ గౌడ్, యాదవ రెడ్డి, భరత్ చారి, దోరగొల్ల మహేష్, పుల్లూరి రాజు, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలోగా పనులు పూర్తి చెయ్యాలి

## - పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక): పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులను మార్చి మాసం చివరకల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో సమీక్షా జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు జిల్లాలో వర్షాభావాల వలన మట్టి రోడ్ లో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను గుర్తించి మొదటి ప్రాధాన్యత గా పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ పనులు గుర్తించివి ఒక వారంలోపు ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ మరియు పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలి. కొన్ని గ్రామాల్లో కాంట్రాక్టర్ కొరత లేదా ఎక్కువ మంది ఆశవాయులు ఉన్న యెడల ఎన్ఆర్ఈజీఎస్ మార్గదర్శకాలు ప్రకారం గ్రామ సభలు నిర్వహించి తీర్మానం ప్రకారం స్థానిక కాంట్రాక్టర్ లకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కి జై కొట్టిన ఢిల్లీ ప్రజలు

## ఇది ప్రజాస్వామ్య విజయం....!:గూడూరు సందీప్



నర్సంపేట ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక) భారత ప్రధాని నరేంద్ర మోడీ తో నే మేమంతా అని చాటిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. ఢిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు అనంతరం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ చౌరస్తాలో శనివారం రోజు ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహా రాములు, రూరల్ మండలం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్ సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న ), కోమల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ బిజెపి పట్టణ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, పొనుగోటి రవీంద్ర చారి, ముత్యం శ్రీనివాస్, మల్లాజీ నరేందర్, మల్యాల సాంబమూర్తి, కందగట్ల నాగరాజు, మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా నాయకులు అచ్చ దయాకర్,శ్రీనివాస్, తప్పెట్ల సతీష్, చిలువేరు అన్వేష్ , బానోతు రాజేందర్, గట్ల సాయి, తొటం నిశాంత్, రాకేష్, అశోక్ సామల ప్రవీణ్ కుమార్,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి :రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08:వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్ కు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటును ఎలా రికార్డు చేయాలో,ఓటు హక్కు వినియోగించుకునేవారి వివరాలు ఎలా నమోదు చేయాలో,తదితర విధి విధానాలు పిపిటి ద్వారా ప్రిసైడింగ్ ఆఫీసర్స్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్,సెక్టార్ ఆఫీసర్స్ కు అవగాహన కల్పించడం జరిగింది. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, దానికి అనుగుణంగా ఎనిక్కల సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటును ఎలా రికార్డు చేయాలో,ఓటు హక్కు వినియోగించుకునేవారి వివరాలు ఎలా నమోదు చేయాలో,తదితర విధి విధానాలు ఈ శిక్షణా కార్యక్ర మంలో జిల్లా లెవల్ మానిటరింగ్ ట్రైనర్స్కడారి నర్సిరెడ్డి , హరినాథ్ రెడ్డి, పి. ఓ లు, ఏ. పి. ఓ లు,ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన నాగ రమేష్



మంగపేట,ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక):మంగపేట మండలం రాజుపేట శ్రీ అపోలో మెడికల్ షాప్ యజమాని వలాద్రి శ్రీనివాస్ రెడ్డి వాళ్ళ మాతృ మూర్తి వలాద్రి లక్ష్మి ఇటీవల మృతి చెందాగా శనివారం వలాద్రి శ్రీనివాస్ రెడ్డి స్వగృహం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పినపాక నియోజకవర్గం కరకగూడెం మండలం మోతె గ్రామంలో జరిగిన దశ దిన కర్మలకు శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ హాజరై మృతురాలి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు వీరి వెంట ఏం డి హుస్సేన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సంవత్సరికం కు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంగపేట,ఫిబ్రవరి08 (తెలంగాణ పత్రిక) : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం మాతృమూర్తి జయలక్ష్మి సంవత్సరికం కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి తుడి భగవాన్ రెడ్డి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చదా మల్లయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా మండల పార్టీ ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మండల సీనియర్ నాయకులుపచ్చ శేషగిరి రావు మండవ రామకృష్ణ పగిడిపల్లి వెంకటేశ్వర్లు గంగినేని శేషగిరి పల్లె శోభన్ బాబు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



నంగునూరు, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):క్రీడల్లో గ్రామీణ యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు సిద్దిపేట ప్రాంతాన్ని క్రీడా హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ లు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నల్ల పోచమ్మ రోడ్డులో ఏర్పాటు చేసిన క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించే మండల స్థాయి కెసిఆర్ క్రికెట్ ట్రోపి పోటీ కి జట్ల డ్రా తీసే కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు పై స్థాయిలో గెలుపే లక్ష్యంగా, ఓడిన వారు రేపటి గెలుపు దిశగా ఐకమత్యం తో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర, దేశ స్థాయిలో యువత క్రీడల్లో రాణించి మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగు మహేష్, సీనియర్ నాయకులు కూతురు రాజిరెడ్డి, సంగు పురేందర్, కోల మహేందర్ గౌడ్, చెలికాని మల్లేశం, అనగోని పరశు రాములు గౌడ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న రాయిపల్లి గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయులు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08 సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో రాయి పల్లి గ్రామానికి చెందిన మహమూద్ సాబ్ ఇటీవల కరెంటు సర్క్యూట్ వల్ల నిత్యవసర వస్తువులతో సహా ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోవడం జరిగింది. వారి కుటుంబానికి రాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఉపాధ్యాయుల బృందం ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం శనివారం రోజున అందించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు ఎంతో సంతోషిస్తూ కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సురేష్ రమేష్ వినోద్ శశికళ అంగన్వాడి సమాధాన టీచర్ తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8:మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల దృష్ట్యా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఓ, ఏపీఓ, ఓపిఓ లకు మొదటి దఫా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శిక్షణ తరగతులో తెలిపిన ప్రకారంగా విధులకు హాజరుకావాలని తెలిపారు. ఈ నెల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు ఆయా సామాగ్రిని తీసుకొని పరిశీలించి కొని, కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన వాహనాల్లో వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తదుపరి ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ సిబ్బంది ఎజెంట్లకు సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 27 న జరిగే ఎన్నికలు ఉదయం 8 గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కు ముందు మాక్ పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో నిర్వహించాలని, బ్యాలెట్ బాక్స్ లకు సీలింగ్ వేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి




100 మీటర్ల లోపు బయటి వ్యక్తుల ఎవరిని కూడా అనుమతించకూడదని, 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రతీ 2 గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ప్రిసైడింగ్ అధికారి డైరీ సిద్ధం చేయాలని, అన్ని రిపోర్టులు తో పాటు, సీల్ వేసిన బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఈ శిక్షణలో ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలు, విధుల గురించి మాస్టర్ ట్రెయినర్స్ రామకృష్ణ, లక్ష్మణ్ లు వివరించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్, వినియోగం పై ప్రాక్టికల్ గా వివరించారు. రెండవ శిక్షణ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీఓ రాజారాం తెలిపారు. శిక్షణ తరగతులు హాజరు కాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలంఫిబ్రవరి 8.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేసి. అన్న దాన కార్యక్రమం ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. మీడియాతో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య, మండల నాయకులు మాట్లాడుతూ. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయిన ఒక సంవత్సరంలోనే మూసి ప్రక్షాళనకు 250 కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదని, మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఒక కోటి 50 లక్షల రూపాయలు తక్షణమే నిధులు కేటాయించిన అభివృద్ధి ప్రధాత అని మాట్లాడినారు . జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటిపాముల రవీందర్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమ్లా



నాయక్ ,గుండు దానయ్య ,బత్తిని లింగయ్య, కే సి రెడ్డి నీరజ రెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ ఏనుగుల నరసింహ, కాడిగళ్ల రవి, బద్దం సంజీవరెడ్డి, జక్క జంగారెడ్డి,సహదేవు,కాసుల వెంకన్న,ప్రవీణ్, కొండూరుభాస్కర్, రేకల ప్రభాకర్, రేసు బుచ్చిరెడ్డి ,వరుణ్ బత్తినిసత్యనారాయణ, బేలిదే నాగేశ్వర్ ఉక్కుర్తి స్వామి జన్మదిన వేడుకలో పాల్గొన్నారు.

## సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, ఎగ్జామ్ కిట్స్ పంపిణీ




ఏటూరునాగారం(రామన్నగూడె ఫిబ్రవరి8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మన జిల్లా మన హీరో మన కోసం అనే నినాదంతో తన సొంత జిల్లా లో తన వంతు తన ఊరికి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని తపన తో ముందుకొచ్చిన ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన యువ హీరో సంజోష్ తన సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం రామన్న గూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 150 విద్యార్థులకు టై,బెల్ట్,షూస్, నోట్ బుక్స్, ప్యాడ్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న 96 మంది పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ అందజేశారు. రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నేషనల్ సైన్స్ఫైర్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు 10 వేల చొప్పున ఇద్దరికీ నగదు అందజేశారు. విద్యార్థులకు మధ్యాహ్న



భోజనం ఏర్పాటు చేసి వారితో కలసి హీరో సంజోష్ భోజనం చేశారు. సంజోష్ మాట్లాడుతూ, తను ఎంతో కష్టపడి సినీ రంగంలోకి వెళ్లి హీరో అయ్యానని బేవర్స్ సినిమా ద్వారా అరంగ్రేటం చేశానని, ప్రస్తుతం సోదర సినిమా త్వరలో రిలీజ్ అవుతుందని తన సొంత జిల్లా ములుగు కు తన వంతు తన సంజోష్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలనే సంకల్పంతో తన వంతు విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్, షూస్, నోట్ బుక్స్, ప్యాడ్ పెన్సిల్స్ పంపిణీ చేసినట్లు యువ హీరో సంజోష్ తెలిపారు. బీద విద్యార్థులకు తన సంజోష్ ఫౌండేషన్ ద్వారా ఎప్పటికీ అండగా ఉంటానని ఆయన తెలిపారు. తన సొంత ఖర్చులతో నలుగురు విద్యార్థులను చదివిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ కంపెనీ కో ఫౌండర్ ఉపేంద్ర రాజ్ పల్లి, రామన్నగూడెం ప్రధాన ఉపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య, కోడి వెంకటేశ్వర్లు, సయ్యద్ సర్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ ఖాతాలో వేస్తాం

**- కాంగ్రెస్ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయండి- త్వరలో గజ్వేల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన- రెండో వార్డు కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లారెడ్డి, రెండో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కప్ప మహేష్- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఒకటవ, రెండవ వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. త్వరలోనే గజ్వేల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా గత పాలకుల తప్పిదాల ఫలితంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోగా, సరిచేసి అర్హులకు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు పంపిణీ చేస్తుండగా, ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టడంతో ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల అమలులో ముందుండగా, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం, నేతన్నల ఆర్థికాభివృద్ధి, మహిళాభ్యున్నతి, దళితుల సంక్షేమం తదితర అంశాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గం నుండి కేసీఆర్ ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటు లేకపోగా, ఇతర నేతలు పెత్తనం చెలాయించినట్లు విమర్శించారు. దీంతో గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోగా, పేదలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న నేతలకే అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా రెండో వార్డు అధ్యక్షులుగా మల్లారెడ్డి, రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కప్ప మహేష్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు షహనా సమీర్, సుభాష్ చంద్రబోస్, రాంచంద్ర చారి, మాజీ సభ్యులు షరీఫ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రాజు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ హనుమంతరావు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08వరంగల్ ,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని,ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## బీజేపీ నూతన కార్యవర్గ సభ్యునికి సన్మానం



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 08. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామనికి చెందిన అయోధ్య పర్శరాములు చందుర్తి మండల బీజేపీ నూతన కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు .వారికి జోగాపుర్ బిజెపి సీనియర్ నాయకులు శనివారం సన్మాన చేశారు. ఈ సందర్భంగా అయోధ్య పర్శరాములు మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీని చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో భలోపేతం చేస్తానని, పార్టీ సూచనలు పాటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాకల ఎల్లయ్య,నాగం పర్శరాములు,ప్రవీణ్, చంద్రయ్య,గొల్లపెల్లి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ కు మెరుగైన వైద్యం అందించాలి.. ఎమ్మెల్యే మురళీ నాయక్.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 8: మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామానికి చెందిన నిదానపల్లి సురేష్ అనారోగ్యానికి గురై జిల్లా కేంద్రం మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్‌శనివారం ఆసుపత్రికి వెళ్లి సురేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేస్ షీట్ పరిశీలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ,యూత్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి08 రాయికోడ్ మండలం రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 2006 -07 పదవ తరగతి బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళ శనివారం ఘనంగా నిర్వహించారు పాటిల్ గార్డెన్సలో పూర్వ విద్యార్థులు సకుటుంబ సమ్మేళనాన్ని నిర్వహించు కొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు 18 ఏళ్ల క్రితం విడిపోయిన విద్యార్థులు ఒకేచోట కలిసి సంతోషాన్ని వ్యక్తం చేశారు అప్పటి ఉపాధ్యాయులను ఘ నంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోటి మిత్రులు తో రాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కలవడం ఎంతో ఆనందంగా ఉ ఒదన్నారు వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పరామర్శించిన బి.ఆర్.ఎస్ నేతలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 8 మండలంలోనిబొప్పాపూర్ గ్రామానికి చెందిన ఎల్లారెడ్డిపేట మండలం క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ విలేఖరి బెస్త నరేష్ తండ్రి కీ,శే బెస్త నర్సయ్య మరణించగా నేడు వారి సగృహానికి వెళ్లి నరేష్ మరియు వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నేతలు ఎల్లారెడ్డిపేట మండల తాజా మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణ హరి, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీల ఇల్లెందుల గీతాంజలి–శ్రీనివాస్,ఎలగందుల ఎంపీటీసీఅనసూయ–నరసింహులు, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గుర్రాల రాజు రెడ్డికుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత.



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల సాక్షి పాత్రికేయులు అట్ల మల్లారెడ్డి తండ్రి అట్లా సత్తిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవా రం మృతి చెందగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, కోల్కొండ రాములు, మద్దుల బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, నాయకులు తాండ్ర శోభన్ బాబు, బబ్బురు సుధాకర్, మచ్చ చెన్నా రెడ్డి, సంఘీ బాలకృష్ణ, కొర్ణ. నరేష్, కేమెడి రవి కుమార్, పులి నర్సయ్య, పొన్నగాని నారాయణ, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పెక్ట్రుము ఎడ్యుకేషనల్ ఐ ఎఫ్ ఎస్ ఓ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు





గంగాధర తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8, స్పెక్ట్రమ్ ఎడ్యుకేషనల్ వారు నిర్వహించిన ఐఎఫ్ఎస్ఓ రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో సరస్వతి విద్యాలయం -గర్శకుర్తికి చెందిన విద్యార్థి సి. హెచ్ వరుణ్ తేజ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ఎనిమిది వేల స్కాలర్ షిప్ కైవసం చేసుకున్నాడు. నాల్గవ తరగతి విభాగంలో పి. కీర్తిప్రియ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి పదిహేను వందల స్కాలర్ షిప్ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్, ప్రిన్సిపల్ మాధవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## యాచారంలో భాజపా నాయకుల సంబరాలు



యాచారం ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):-ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించినందుకు యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తాండ్ర రవీందర్ మాట్లాడుతూ రేపు జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాచారం మండలం ఎక్కువ మొత్తంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ ని గెలిపించుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం గడ్డ మీద బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం, పుప్పాల శాంతి కుమార్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, బీజేవైఎం జిల్లా నాయకులు గోరిగే బీరప్ప, మెహందీకర్ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు నారిమల్ల రమేష్, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, నాయిని పాండు రెడ్డి, ఉపాధ్యక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, బొడ్డు భాషయ్య, రమేష్ ముదిరాజ్, కట్టెల నర్సింహా, యెడల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయం

కథలాపూర్. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో విజయోస్తవ సంబరాలు చేసి పాటకులు కాల్చి, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్కు ఇష్టమైన గాడిద గుడ్డే ఢిల్లీలో దక్కింది

### - ఢిల్లీలో బీజేపీ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ గజ్వేల్ లో నాయకుల సంబరాలు

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 08, తెలంగాణ పత్రిక):ఢిల్లీ ప్రజలు పూర్తి విశ్వాసంతో బీజేపీని గెలిపించారని, లిక్కర్స్ కెమెరా పార్టీకి స్వస్తి పలకడంతో పాటు కాంగ్రెస్కు ఇష్టమైన గాడిద గుడ్డునే ఢిల్లీ ప్రజలు ఇచ్చారని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ గజ్వేల్ పట్టణంలో బీజేపీ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు మనోహర్ యాదవ్, సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, మండలాధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ ఢిల్లీ మొదలుకొని తెలంగాణ వరకు లిక్కర్ స్కాంలో పాలుపంచుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలు చీపురుతో ఊడ్చిపారేశారని అన్నారు. లిక్కర్ స్కామ్ లో ఒక్కటైన బిఆర్ఎస్, అప్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అందుకు పూర్తిగా సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, పిడిచేడ్ వెంకట్ రెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, సిల్వేరి జనార్ధన్, చెప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, బార్ అరవింద్, ఐల మహేందర్, కొన్ని రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చేన్నోజి నీరజ, మంతూరి మమత, స్వరాజ్య లక్ష్మి, దుబ్బకుంట భక్త మాల, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

### - మండల విద్యాధికారి కృష్ణ హారి -ఫ్రి ప్రైమరీ విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో 25 వ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 8 పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణహారి అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 25 వ వార్షికోత్సవం సందర్భంగా ఫ్రి ప్రైమరీ రెండవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సమావేశానికి పాఠశాల కరస్పాండెంట్ ఎండి లతీఫ్ అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా ఎంఈఓ కృష్ణ హారి, పేరెంట్ కమిటీ తరఫున బండారి బాల్ రెడ్డి , పాఠశాల నిర్వాహకురాలు ఎండి నైమా హైస్కూల్ హెచ్ఎం శరత్, ఫ్రీ ప్రైమరీ హెచ్ఎం సంతోష్ లు ఉపాధ్యాయులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ కృష్ణ హారి మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చదువుకునే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిగా ఉండాలని అప్పుడే విద్యార్థులు సత్ ప్రవర్తన కలిగి ఉంటారన్నారు, విద్య అభివృద్ధి తో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు విద్య మానవ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం. విద్య వల్ల మనకు జ్ఞానం, నైపుణ్యాలు, నైతికత, విలువలు, అలవాట్లు లభిస్తాయన్నారు, విద్య వల్ల వ్యక్తిగత ప్రగతి, సమాజ అభివృద్ధి, ప్రతిష్ఠాత్మకత లభిస్తాయని విద్య ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు, కరస్పాండెంట్ మొహమ్మద్ లతీఫ్, నైమా దంపతులు కష్టపడడం వల్లే పాఠశాల దినదినాభివృద్ధి చెందిందని జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు, పేరెంట్స్ కమిటీ తరఫున బండారి బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాఠశాల లో ఉపాధ్యాయుడు ఇంటి వద్ద తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకున్నట్లయితే పిల్లలు రాణిస్తారన్నారు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో






విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మంచి ఫలితాలను అందిస్తుందన్నారు చదువుతో పాటు ఆటలు సంస్కృతిక కార్యక్రమాలు పోటీ పరీక్షలను విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిర్వహిస్తుందని ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు పాఠశాల ప్రగతి నివేదికను పాఠశాల హెచ్ఎం సంతోష్ సమావేశంలో వేదికపై చదివి వినిపించారు పాఠశాల విద్యార్థులు వివిధ పాటలపై చేసిన నృత్యాలను చూసి పలువురు ప్రశంసించారు ఆ విద్యార్థులను ఎంఈఓ కృష్ణ హారి అభినందించారు

## భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ.

### - ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి08(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడుతూ చికిత్సలు బాగా చేస్తున్నారా, ఏమైనా సమస్య లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా వెంకటయ్య మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యులకు సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన నీల యాదయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000/-ఆర్థిక సహాయాన్ని అందించారు. అధైర్యాపడవద్దని అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమం లో జన్నారెడ్డి, భూంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అయితం శ్రీనివాస్, నర్సింలు, పర్శరాములు, భీమరి వెంకటి, నీల నర్సింలు, నీల ప్రవీణ్, ఉడిది శ్రీశైలం, బోయిని నరేష్, బోయిని నాగరాజులు, ఉషికే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత

### ఇంచార్జి మండల అటవీ శాఖ అధికారి అశోక్ కుమార్

మంగపేట,ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక) : మండలంలో కోమటిపల్లి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారించే మార్గాలు వన్యప్రాణులను ఏవిదంగా కపాడుకోవాలి వాటి సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో కలసి సదస్సు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించి వారు మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో అటవీలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అటవీ శాఖ వారి సమాచారం ఇవ్వాలని అటవీ కి నిప్పు పర్యావరణానికి పెను ముప్పు చెట్లు పచ్చగా ఉంటే మానవాళికి మనుగడ వర్షాలు సరైన సమయంలో పడుతాయి అటవీలను వన్య ప్రాణులను కాపాడుకోవాలని అటవీ సంరక్షణలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్



అధికారులు పి కోటేశ్వరరావు అరుణ బీట్ అధికారులు సి ప్రశాంత్ కుమార్, రవీన్, బాలకృష్ణ, సౌజన్య శ్రీలత బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలేశ్వర స్వామి విగ్రహం ప్రతిష్ట మహోత్సవాలు

### - అత్యంత వైభోపేతంగా నిర్వహిస్తున్న ముస్తాబాద్ రజక సంఘ సభ్యులు



ముస్తాబాద్ ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవా కార్యక్రమాలు రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున అనగా రంగా వైభావం గా మొదలైనవి. పెద్ద చెరువు పక్కన శ్రీ మడలేశ్వర స్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు శనివారం నుంచి మొదలుకొని బుధవారం వరకు స్వామివారి కార్యక్రమాలు అత్యంత వైభవపీతంగా నిర్వహిస్తున్నట్లు రజకసంఘ సభ్యులు తెలిపారు. శనివారం రోజున ఆలయంలో శాంతిపాఠం వరుణ కలశస్థాపన గణపతి పూజ. పుణ్యా వచనం అఖండ దీపారాధన నవగ్రహ వాస్తు క్షేత్ర పాలన మంటపరాధన యాగశాల అగ్ని ప్రతిష్ట హెూమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం నాడు దేవత విగ్రహల ప్రతిష్ట దేవతామూర్తులకు అభిషేకం అలంకరణ మంత్రపుష్పం ప్రత్యేక పూజ మహోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు పూజారి హరీష్ పంతులు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మండేలేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని రజక సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళ మందు తాగి ఆత్మహత్యాయత్నం:డాక్టర్ సంఘమిత్ర



(తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి 8:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని రామంజగూడెం గ్రామానికి చెందిన గొగ్గల మౌనిక,భర్త మధు (21) సంవత్సరములు 8వ తారీకు 1.30 నిమిషములకు రాత్రి మోనో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడుతుండగా చూసిన కుటుంబ సభ్యులు వెంటనే ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడున్న ప్రభుత్వ డాక్టర్ సంఘమిత్ర సిబ్బంది ట్రీట్మెంట్ అందించి మెరుగైన వైద్యం కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసి తరలించడం జరిగిందని ఆళ్లపల్లి. మండలప్రభుత్వ డాక్టర్ సంఘమిత్ర తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మల్లాపూర్ అధికారులు



మల్లాపూర్ ఫిబ్రవరి 8 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు మెసెంజర్ గా పనిచేస్తున్న రవీందర్ స్పృహ తప్పి కింద పడటం వలన గాయపడినారు. వారి ఇంటికి వెళ్లి మండల విద్యాధికారి కె దామోదర్ రెడ్డి , మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పరామర్శించటం జరిగినది. వీరికి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం, మల్లాపూర్ తరపున 5000/- సహాయం చేసి తొందరగా కోలుకోవాలని ఆశించటం జరిగినది.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మూలమూర్తులకు వెండి కెరటలు అందజేత



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8.చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయములోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తులకు కీర్తిశేషులు పాత కిష్టయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పాత లక్ష్మీరాజం ,పండరి, రమేష్, అశోక్ కుటుంబ సభ్యులందరూ కలిపి సుమారు కిలో వెండితో స్వామివారికి అమ్మవారికి రెండు వెండి కిరీటాలు తయారు చేయించి పూజా కార్యక్రమాలు చేయించి ఆలయ అధికారులకు అందజేశారు. విగ్రహా మూర్తులకు వెండి కెరటాలు చేయించిన దాతలను ఆలయము తరపున సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పరిమిషన్ లు లేకుండా ఇసుక రవాణా

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోకి ఎలాంటి పరిమిషన్ లేకుండా వేములవాడకు చెందిన సుల్తాన్ ఈశ్వర్, తండ్రి పేరు సత్తయ్య, అనే వ్యక్తి ట్రాక్టర్ నెంబర్ Ts 15-EA-3121 గల ట్రాక్టర్ తో, ట్రాలీ నెంబంY TS 02 UB 3948 గల ట్రాక్టర్ తో వేములవాడ మండల పరిధిలో ఇసుక రవాణా చేయడానికి పర్మిషన్ తీసుకొని పర్మిషన్ టైం దాటిన తర్వాత ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను బోయినిపల్లి మండల పరిధిలోని అనంతపల్లికి ఇసుక రవాణా చేస్తుండగా ముందస్తు సమాచారం అందడం తో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. వేములవాడ మండల పరిధిలో ఇసుక రవాణాకు పర్మిషన్ తీసుకొని పర్మిషన్ టైం అయిపోయిన తర్వాత అక్రమంగా బోయినిపల్లి మండలం అనంత పల్లి గ్రామానికి ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ డ్రైవర్ సుల్తాన్, ఈశ్వర్, పై మరియు ట్రాక్టర్ ఓనర్ మొగిలి సాయి, లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపిన ఢిల్లీ

నంగునూరు, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపారని బిజెపి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి అన్నారు. ఢిల్లీలో బిజెపి విజయం సాధించడంతో శనివారం నంగునూరు మండలం సిద్ధన్నపేటలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అవినీతితో ఢిల్లీ రాజకీయాలను కలుషితం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు.



# అవినీతి సర్కారును గద్దేదించి, బిజెపికి పట్టం కట్టిన ప్రజలు

**- ఢిల్లీలో గెలుపు పట్ల దుబ్బాకలో బిజెపి నాయకుల సంబరాలు.**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్.**

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి08(తెలంగాణ పత్రిక):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా దుబ్బాక మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని నమ్మి అధికారాన్ని అప్పగిస్తే పీకల్లోతు అవినీతి కుంభకోణాల్లో కూరుకు పోయి జైలు పాలై, ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో సహా ముఖ్యమైన నాయకులు అందరిని ఓడించి ఆప్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, దేశంలో అవినీతి లేని సుపరిపాలన అందిస్తున్న బిజెపికి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఎన్ని మాయ మాటలు చెప్పినా కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు ఇవ్వకుండా ఢిల్లీ ప్రజలుబుద్ధి చెప్పారని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు



సుభాష్ రెడ్డి, మట్ట మల్లారెడ్డి, గాజుల భాస్కర్, సత్తయ్య, గవ్వల రమేష్, రమేష్ రెడ్డి, మోత్కుపల్లి బద్రి, మెరుపుల సాయికుమార్ గౌడ్, నేహాల్ గౌడ్, నిమ్మ యాదగిరి, రమణారెడ్డి, పెంటమ్ కిషన్, మహేష్, నక్క శ్రీనివాస్, బాచి, మనోజ్ గౌడ్, యాదవ రెడ్డి, భరత్ చారి, దోరగొల్ల మహేష్, పుల్లూరి రాజు, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన మండలంలోని చెరువులు కుంటలు నింపాలి సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం.




గుండాల, తెలంగాణ పత్రిక:దేవాదుల వద్ద ఎత్తిపోతలు ప్రారంభించి గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలంలోని చెరువులు కుంటలు నిర్దిష్ట గడువు లోపల నింపాలని సిపియం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి సాధనకై రాస్తారోకో నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్ నుండి ఆలేరు ఎమ్మెల్యే సాగునీరు విడుదల చేసి ఐదు నెలలు దాటినా మండలంలో కనీసం ఐదు చెరువులు నింపలేక పోయారని విమర్శించారు. ఉష్ణోగ్రతలు పెరిగి,భూగర్భ జలాలు అడుగంటి పోయి మరోపక్క కరెంటు కోతలతో పంటలు ఎండిపోయి రైతులు భాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దేవాదుల కాల్వల మరమ్మత్తు పనుల కోసం 650 కోట్ల నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ,కాలువల నిర్మాణం,తూములకు షట్టర్లు,కంపచెట్ల తొలగింపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యానికి మండలానికి రావలసిన గోదావరి జలాల వాటా జలదోపిడికి గురికాకుండా చెరువులు నింపే వరకు రాజకీయాలకతీతంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,పెద్ద పడిశాల మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య,మండల కమిటీ సభ్యులు బత్తిని బిక్షం,యండి ఖలీల్,కొలిచెలిమ అబ్బయ్య,మల్లెబోయిన బాలయ్య,తూనం సైదులు,లింగయ్య,సుదర్శన్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు టై,బెల్ట్,బ్యాచ్ లను పంపిణీ చేసిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08భువనగిరి పట్టణ 23వ వార్డు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జన హృదయనేత భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్,బ్యాచ్ లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడు తూ..భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే టై బెల్ట్ బ్యాచ్ లను ధరించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.బోయవాడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మేము కౌన్సిలర్ గా గెల్పొందినప్పటి నుండి అనేక రకమైన మౌలిక వసతులను "ప్రొజెక్టర్ డిజిటల్ క్లాస్ రూమ్ లను,విద్యార్థిని-విద్యార్థులకు మోడల్ వాష్ రూమ్స్, మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే వండే విధంగా వంటగదిని, విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వాష్ బేషన్స్,వాటర్ ఫిల్టర్ భువనగిరి పురపాలక సంఘం ద్వారా మరియు ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ ద్వారా కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగింది,కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ పరమైన మరియు ప్రభుత్వ పరమైన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన 23వ వార్డు ఇందిరానగర్ నుండి ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ 23వ వార్డు అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని వార్డులోని ప్రజల సమస్యలు



ప్రత్యక్షంగా తెలుసుకుంటూ అట్టి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని అన్నారు రానున్న రోజుల్లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉన్నతమైన పదవులను అలంకరించాలనియా దగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అనిల్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈకార్యక్రమంలో దాతబీ- బండారి శివకుమార్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు రవి వర్ధన్ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు సీనియర్ నాయకులు బండారు అశోక్ వర్ధన్ తోట మహేందర్ నువ్వుల రాజు కసర బోయిన సాయి బర్రె క్రాంతి బాబు భరత్ రేవంత్ సాయి గ్యాస్ చిన్న, వార్డు మహిళలు వద్దిగళ్ల ఉపేంద్ర చిట్టి సరోజ రాధిక మంజుల లావణ్య దీపా లక్ష్మి మనోహర సుజాత తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు

**మూడు రోజులు పాటు విజయవంతంగా జరిగిన స్పోర్ట్స్ మీట్లో గెలిచిన విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 8( తెలంగాణ పత్రిక)మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్ మరియు టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బందిలోని పోరాట పటిమను గమనించానని తెలిపారు.వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు, సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్ ను అందజేశారు.పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని,క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు,సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీ కి గౌరవ వందనాన్ని సమర్పించారు.భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు,సిబ్బంది తమ అనందత్సవాలను వ్యక్తపరిచారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షతకు నిదర్శనం

**-కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపిన**

**- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**

నర్సంపేట ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక): కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షతకు నిదర్శనం అని శ్రామిక, సామాజిక తరగతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్ను సవరించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు. ఎంసీపీఐయు ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను నర్సంపేట లోని మల్లంపల్లి రోడ్ లో దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు సబ్సిడీలు రాయితీలు రుణమాఫీలు చేస్తూ ఉత్పత్తి శక్తులైన పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆందోళనకరమన్నారు. గతంలో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, రైతుల ఎరువుల సబ్సిడీకి భారీగా కోత విధించాలని జాతీయ ఆహార భద్రతకు కనీస నిధులు లేవని అలాగే మన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించలేదని కేవలం బిజెపి ప్రభుత్వ అనుకూల స్వార్థ స్వప్రయోజనాల కోసం మాత్రమే బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పనకు ఎలాంటి ప్రణాళిక లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా స్త్రీ



సంక్షేమం కోసం గతం కంటే నిధులు తగ్గించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు కుక్కల యాకయ్య, మోటం సురేష్,బండారి మల్లేష్, ఎండి కాజా,గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, మేడిద ప్రమీల, గడ్డం నిర్మల, దుంపల్లి ప్రమీల, ఈర్ల అనుష, సతీష్, వెంకన్న, కొమ్మాలు, రజిత, పుష్ప, శ్రీను, రాజు, చంద్రకళ, అచల, ప్రభాకర్, తులసి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పోరాట దిక్సూచి మంచికంటి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం 08 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక):కార్మిక వర్గ పక్షపాతి మంచికంటి రాంకిషన్ రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక మంచికంటి భవన్లో మంచికంటి ముప్పై ఒకటవ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ముందుగా మంచికంటి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబానికి దత్త పుత్రుడుగా వెళ్ళినప్పటికి పేదలు కార్మికుల కోసమే తన జీవితాన్ని అంకితం చేశాడనీ అన్నారు. కామంచికల్ గ్రామంలో తన వాటా కింద వచ్చిన వందల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి పేదల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారని కొనియాడారు.ఖమ్మం ఎంఎల్ఏ గా ప్రజలకు ఖమ్మం ప్రజలకు సేవ చేస్తూనే కొత్తగూడెంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు అని అన్నారు.ఎంఎల్ఏ గా ఉంటూ అతి సాధారణ జీవితం గడిపాడని నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి మంచికంటి అన్నారు.ప్రజా ఉద్యమంలో ఎన్నో కేసులు నిర్భందాలు ఎదురైన తను నమ్మిన ఎర్రజెండాను వీడలేదని అనారోగ్యంతో ఉన్న జైలు అధికారులు కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి హాస్పిటల్ కి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని విడిచిపెట్టలేదని అకుంఠిత దీక్షతో పార్టీ నిర్మాణానికి ప్రజా పోరాటాల నిర్మాణానికి కృషి చేశారని అన్నారు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామంచికల్ కేంద్రంగా దొరలు పటేలు పట్వారి భూస్వాములకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటం చేశాడని మంచి కంటి పోరాట మార్గం సదా ఆదర్శమని ఆయన కొనియాడారు. పేదల రాజ్యం కోసం మంచి కంటే పరితపించాడని అలాంటి రాజ్యం కోసం పోరాటాలు చేయడమే మంచి కంటికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవ రపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ భూక్య రమేష్ యాస నరేష్ నాయకులు డి వీరన్న రమేష్ వై వెంకటేశ్వరరావు అభిమిత్ర విజయ్ సలీం తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసాలు పట్ల అవగాహన కార్యక్రమం

**- హెడ్ కానిస్టేబుల్ మల్సూర్**

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 08,,తెలంగాణ పత్రిక :పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ మాలుసుర్ క్రాస్ రోడ్ లో సైబర్ నేరాలు, గంజాయి పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ.. తెలియని నెంబర్ల నుంచి ఎవరైనా ఫోన్ చేసి ఓటిపిలు అడిగితే చెప్పొద్దని తెలిపారు. మొబైల్ ఫోన్ కి వచ్చే వెబ్సైట్ లింకులు ఓపెన్ చేయకూడదన్నారు. దానివల్ల నగదు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు చూసి ఉచితంగా డబ్బు వస్తుందని ఆశపడి మోసగాళ్ల ఉచ్చులో పడకూడదన్నారు. ఎవరైనా పొరపాటున సైబర్ నేరాల బారిన పడి డబ్బు కోల్పోతే వెంటనే సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలన్నారు. లేదా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల గురించి మీ స్నేహితులకు, బంధువులకు కూడా తెలపాలన్నారు. అలాగే యువత




తెలియకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళొద్దన్నారు. ఎవరైనా గంజాయి విక్రయింస్తే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే జీవితాలు నాశనం అయిపోతాయన్నారు. ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజధాని ఢిల్లీలో 20 సంవత్సరాలకు బిజెపి అధికారంలోకి రావడానికి సంతోషిస్తూ సదాశివపేట బిజెపి నాయకులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 08): సందర్భంగా బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, సదాశివపేట మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసి, అవినీతికి పాల్పడిన కేజీ వాల్ కు ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. లిక్కర్స్ స్కాం లో ఢిల్లీ జైలులో ఊసలు లెక్కపెట్టి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్, మనిషి సిసోడియాకు పట్టిన గతే తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవితలకు పడుతుందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టిస్తామన్న ముఖ్యమంత్రి, కాలేశ్వరంలో జరిగిన అవినీతి మీద కమిషన్ వేసి చేతులు దులుపుకున్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీ లో అభ్యర్థులను పెట్టకుండా పరోక్షంగా కాంగ్రెస్ ను బలపరుస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు చాలా తెలివైనోళ్ళు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు, టీచర్లు బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం యాదవ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రాజ్, కృష్ణ గౌడ్, పోల వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు అంబదాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మెట్రో స్టేషన్ క్రింద గుర్తు తెలియని శవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద ఒక 55 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు చుట్టుపక్కల విచారించగా అతడు భిక్షాటన చేసి అక్కడే నివసిస్తున్నాడని తెలిసింది అతడు బ్రౌన్ అండ్ బ్లాక్ కలర్ చెక్స్ షర్టు మరియు బ్రౌన్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు, మృతుడి ఒంటిపైన ఎటువంటి గాయాలు లేవు మృతదేహం డికాంపోజ్ స్థితిలో ఉన్నది చనిపోయి వ్యక్తి కి సుమారుగా రెండు రోజులు అయి ఉండొచ్చని భావిస్తున్నారు, మృతుడికి ఎవరూ లేరని తెలిసింది మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించి దర్యాప్తు చేస్తున్నా పోలీసులు.



## హైకోర్టు తీర్పుపై నిర్లక్ష్యం తగదు: సిపిఐ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక): మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భాగంగా ప్రాజెక్టులో భాగంగా భూనిర్వాసులైన వితంతు, ఒంటరి మహిళలను కుటుంబంగా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలని ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు అమలు చేయాలని గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి శివలింగ కృష్ణ కోరారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాలలో ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, వేములగట్, ఎర్రవల్లి, సింగారం, లక్ష్మాపూర్, రాంపూర్ గ్రామాలలో సుమారు 500 లకుపైగా ఒంటరి, వితంతు మహిళలు ఉన్నారని వారిని కుటుంబంగా గుర్తించి ప్యాకేజీఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని ఆ కోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గజ్వేల్ ఆర్డిఓ ఆఫీసులో ఉన్నటువంటి సుమారు వంద డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసి అర్హులైన ముంపు గ్రామ ప్రజలకు అందించాలని, ఇప్పటికే ప్యాకేజీలు రాక, ప్లాట్లు ఇయ్యక, ఇల్లు రిజిస్ట్రేషన్ కాక ముంపు గ్రామ ప్రజలు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వారికి హైకోర్టు తీర్పును అమలు చేసి తక్షణమే ప్లాట్లు ఇల్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయాలని బాధితుల పక్షాన కోరడం జరిగిందన్నారు.

# 10న జిల్లా కలక్టరేట్ వద్ద ధర్నా ను జయప్రదం చేయండి

## గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె కు అండగా అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం.

కొత్తగూడెం 08 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక):గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా నేడు లక్ష్మీదేవి పల్లి కేంద్రంలో మండల కేంద్రంలో దీక్షా శిబిరం వద్ద అఖిలపక్ష పార్టీల నాయకులు కార్మిక సంఘాలు గ్రామపంచాయతీ కార్మికుల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఆరు పంచాయతీల కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఫిబ్రవరి 10న సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించడం జరిగింది. అఖిలపక్ష పార్టీల నుండి పార్టీల కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేస్తామని అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు. లక్ష్మీదేవి పల్లి మండలం , లోని ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ నుండి విడిపోయిన శ్రీనగర్ కాలనీ,సంజయ్ నగర్ ,ప్రశాంత్ నగర్, లోతు వాగు, లక్ష్మీదేవిపల్లి ,అశోక్ నగర్ కాలనీ (6) గ్రామపంచాయతీ వర్కర్స్ మరియు సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి ఇట్టి గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్మికులుగా, పంపు ఆపరేటర్లుగా, ఎలక్ట్రిషన్ గా, బిల్ కలెక్టర్ గా వివిధ హెూదాలలో పనిచేయుచున్నరు వీరికి గత పాలకవర్గం తీర్మానాల మేరకు కేటగిరీల వారీగా ఒక్కొక్కరం 12000/- రూపాయల నుండి 17 000/- రూపాయల వరకు ప్రతినెల వేతనంగా పొందుతున్నారు పాలకవర్గం ముగిసిన తర్వాత కొన్ని చిన్న పంచాయతీలు ఆర్థికంగా వెనుకబాటు వల్ల కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేక ఒక్కొక్కరికి సుమారు 10 నెలలు, 5 నెలలుగా వేతన బకాయిలు ఉన్నందున ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా కనీస వేతనము గా జీవో నెంబర్ 51 ప్రకారం ఒక్కొక్క కార్మికుడికి 9500 /-చొప్పున పంచాయతీ అకౌంట్లో డబ్బులు వేయడం జరిగినది కానీ ఆరు పంచాయతీలు పట్టణానికి అనుకొని ఉండటం వల్ల మున్సిపాలిటీ వర్కర్ల కంటే ఎక్కువ పని చేయడం జరుగుతుంది వీరికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 9500/- చొప్పున పంచాయితీలకు వేతనం వేయడం జరిగింది. కానీ వీరి ప్రధాన డిమాండ్ పాలకవర్గం రద్దయి ఒక సంవత్సరం అయినది. తర్వాత స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కూడా వీరు వేతనముగా 12,000/- నుండి 17000/- వరకు వేతనాలు తీసుకోవడం జరిగినది .గత నెల రాష్ట్ర ప్రభుత్వం వేసిన 9500/- పోను మిగతా వేతనం కలిపి వేయమని పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి గారిని డివిజనల్ పంచాయతీ అధికారి గారిని కలవడం వినతి పత్రం ఇవ్వడం జరిగినది కాని వారు 9,500/-లే ఇస్తాం మిగతా వాటి గురించి ఎటువంటి గైడ్లైన్స్ లేవు అని అన్నందున గత్యంతరం లేక జిల్లా కలెక్టర్ గారిని కలిసి సమస్యను విన్నవించడం జరిగింది. వారు జిల్లా పంచాయతీ అధికారి తో మాట్లాడి సమస్యను తీర్చమని చెప్పడం జరిగింది అయినాను పై అధికారులు, ఉన్నత అధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేనందున ఆరు పంచాయతీల వర్కర్లు సిబ్బంది కలిసి ఒకటవ తేదీ నుండి సమ్మెను కొనసాగించడం జరుగుతుంది ఇట్టి సమ్మెలో అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు ఇతర అనుబంధ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులతో సోమవారం జరిగే కలెక్టరేట్ ముట్టికి మద్దతు ఇచ్చారు కార్మికులు 01/02/2025 నుండి 8 రోజులు గా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న అధికారులు స్పందించకపోవడం చాలా దారుణం అని వారి జీతాలు తగ్గించడం అవమానియా చర్యగా పేర్కొనడం జరిగినది. 51 జీవోని రద్దు చేయాలని , మల్టీ పర్పస్ విధానాన్ని కూడా రద్దు చేయాలని,%జూట వంఱ%, సౌకర్యం కల్పించాలని కార్మికుల జీతాలు వచ్చేవరకు వారి వెంట ఉండి మద్దతు గా పోరాడుతామని సమ్మెకు సంఘీభావం తెలియపరిచి భవిష్యత్తులో కూడా మా యొక్క సహకారం ( 6 ) గ్రామపంచాయతీల వర్కర్స్ కు మరియు సిబ్బంది ఉంటుందని, ఈ సమ్మెని ఇంకా ఉతృత్వం చేయడానికి మా సహకారం ఉంటుంది అని భవిష్యత్తు ఎటువంటి పోరాటానికి అయినా అండదండలు ఉంటాయని నాయకులు పేర్కొన్నారు . ఇట్టి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో.. సీపీఐ ,సీపీఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, మల మాల మహానాడు, సీపిఐ ఎంఎల్ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది , ,%జ×ఖ% నాయకులు భూక్యా రమేష్ , టిఆర్ఎస్ నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, నవతన్, ఎర్రబడి శీను, చిన్న, మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ , తేలిక పుల్లయ్య, సిపిఐ నాయకులు నున్న ధనుంజయ్ ,మిరియాల రాము, సాదిక్, జరుపుల మురళి, పిల్లమర్రి మురళి, ఇరుప ఎర్రయ్య, గిరిజన సంఘం నాయకులు వాసం రామకృష్ణ, CITU నాయకులు వీరన్న, గ్రామ పెద్దలు తేజవత్ భవసింగ్, చావా వెంకటేశ్వర రావు,tuci నాయకులు ఎదులపురం గోపాల రావు తదితరులు పాల్గొన్నారు



## జాతీయస్థాయి పోటీలకు గట్ల మల్యాల విద్యార్థులు....

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఆడనున్న బాలికలు





నంగునూరు, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో గట్లమల్యాల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మహారాష్ట్రలో శంభాజిపూర్ లో జరిగే పోటీలలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని బానోతు ఈశ్వరి, తొమ్మిదవవ తరగతి విద్యార్థిని ధరవతు అను అనే విద్యార్థినులు 68వ పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వహించే 14ఏళ్ల లోపు జాతీయస్థాయి పోటీలను తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ఆడనున్నారు. గత నెల 29 వ తేదీ నుంచి 31 తేదీ వరకు మెదక్ జిల్లాలోని తూప్రాన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. నంగునూరు మండలం, సిద్దిపేట జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థినులు తూప్రాన్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. దీంతో వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్రం తరపున సాఫ్ట్ బాల్ జట్టుకు 16 మంది క్రీడాకారుల ను ఎంపిక చేశారు. రాష్ట్రం తరపున ఆడే 16 మందిలో ఇద్దరు గట్లమల్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులే కావడం విశేషం. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి రాజ్ కుమార్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రమేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆప్ కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు.

# కోటగిరిలో బిజెపి సంబరాలు

## బీజేపీ కోటగిరి మండల అధ్యక్షుడు నవీన్



కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 8.తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,ఒక్క పథకం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నప్రజాపాలన పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న రేంవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఢిల్లీలో ఆమ్ఆద్మీ పార్టీకి పట్టిన గతే పడుతుందని బీజేపీ కోటగిరి మండల అధ్యక్షుడు ఏముల నవీన్ పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ విజయం సాధించినందున కోటగిరి,పోతంగల్ మండల కేంద్రాల్లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏముల నవీన్ మాట్లాడుతూ.... గత పదేళ్ల పాలనలో దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడిన కేజ్రీవాల్ ఆప్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణాలో సైతం అమలు సాధ్యంకాని హా మీలు ఇచ్చి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇప్పటికీ రైతులకు ఒక్క హామీ నెరవేర్చలేదని మండి పడ్డారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ,పథకాలు అమలు చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళ్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు.ఢిల్లీ తరహాలోనే తెలంగాణా రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఆప్ పార్టీకి పట్టిన గతే పడుతుందని చెప్పారు.ఎన్నికల్లో రైతులకు,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే రేవంతర్ రెడ్డి స్థానిక ఎన్నికలకు వెళ్లాని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శ్యామల కులకర్ణి,బాన్సువాడ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ నాగం సాయిలు,సీనియర్ నాయకులు పుల్లెల మోహన్‌రావు,హౌగిరిరావు దేశాయ్,మామిడి శ్రీనివాస్,పత్తి సతీష్,భజరంగ్ హన్మాండ్లు,పబ్బ శేఖర్, శ్యామ్ దావులయ్య,రోషన్,బాలాజీ,వెంకాగౌడ్,సూదం అశోక్,యాదు, తదితరులు పాల్గొన్నారు.

## భావణా ఋషి స్వచ్ఛంద సేవ సంస్థ

# అధ్యక్షుడు కూతురు పెళ్లి ప్రియాంక శ్రవణ్



గంగాధర తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8, గర్శకుర్తి గ్రామం లోపద్మశాలి ఫంక్షన్ హాల్ లో భావణా ఋషి స్వచ్ఛంద సేవ సమితి అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్ కూతురు ప్రియాంక శ్రవణ్ కుమార్ పెళ్లికి గ్రామ మిత్రులు దుస సురేందర్, అలువాల గణేష్, అలువాల రవీందర్, కొలిపాక రమేష్, వావిలాల శ్రీనివాస్, గుంటి మల్లేశం, కరుణాకర్,రవి, నార్ల కార్తీక్, కొలిపాక తిరుపతి, గడ్డం నారాయణ, శ్యామల శంకర్, శ్రీనివాస్, శంకర్, తదితరులు వెళ్లి వధూవరులను అక్షంతలు వేసి నిండు నూరేళ్లు ఉండాలని ఆశీర్వదించారు

## సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్

# 286వ జయంతిని జయప్రదం చేయండి

## -ఉత్సవాల పోస్టర్స్ ను ఆవిష్కరించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి ఫిబ్రవరి 08సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా హుజూర్నగర్ పట్టణ కేంద్రంలోని బంజారా భవన్ లో నిర్వహించనున్న కార్యక్రమం పోస్టర్లను తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాన హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఉన్న బంజారా భవన్ లో 15వ తేదీ శనివారం నాడు బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ని స్మరించుకుంటూ భోగ్ బండార్ కార్యక్రమం మరియు జయంతి ఉత్సవాలు జరుగుతాయనీ దానికి సంబంధించిన పోస్టర్స్ ఆవిష్కరించడం ఎంతో శుభ పరిణామమని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యులు మొత్తం పద్మావతి రెడ్డి ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ విచ్చేయుచున్నారని హుజూర్ నగర్ నియోజక వర్గంలోనీ అన్ని మండలాల బంజారా నాయకులు ఉద్యోగస్తులు ప్రజాసంఘాల నాయకులు యువకులు మహిళలు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గెల్లి అర్చన రవి హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోతు సక్రు నాయక్ హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, ఎల్ హెచ్ పి ఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు ధీరావత్ శివ నాయక్, కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ పట్టణ నాయకులు కోల్లపూడి యోహాను, హుజూర్ నగర్ నియోజకవర్గ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మాలోతు సైదా నాయక్ మాలోతు దశరథ నాయక్ మాలోతు చింటూ నాయక్ మాలోతు సంతోష్ నాయక్ బానోతు రమేష్ నాయక్ డి నాగరాజు బి రాము డి నరసింహ ఎస్ అనిల్ భూక్య మాంగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా.

## భీమ లింగం దగ్గర శివలింగానికి ప్రత్యేక పూజలు ..

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 8.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో . బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా భీమ లింగం దగ్గర శివలింగానికి పాలాభిషేకం ప్రత్యేక పూజలు అర్చన కార్యక్రమం ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు. మీడియాతోనాయకులు మాట్లాడుతూ. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఒక సంవత్సరంలోనే మూసి ప్రక్షాళనకు 250 కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదని, మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఒక కోటి 50 లక్షల రూపాయలు తక్షణమే నిధులు కేటాయించిన అభివృద్ధి ప్రధాత అని కాల్వకు నూతనంగా షెటర్లు తో పునర్నిర్మాణం కాలువలో కల్వపూడిగా సొంత నిధులతో చేయించిన ఘనత ఎమ్మెల్యేదని మాట్లాడినారు .బద్దం సంజీవరెడ్డి గ్రామ



శాఖ అధ్యక్షులు వెంకటేశం సంగం గ్రామం కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నీ విజేత అగ్నిమాపక జట్టు.



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 08,,తెలంగాణ పత్రిక పినపాక, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా అగ్నిమాపక జట్టు నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అగ్నిమాపక జట్టు, బిటిపిఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు తలపడ్డాయి. ఈ పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన బిటిపిఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 68 పరుగులు సాధించగా, 69 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అగ్నిమాపక జట్టు నాలుగు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అగ్నిమాపక జట్టు క్రీడాకారుడు మధు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన బిటిపిఎస్ క్రీడాకారుడు రమేష్ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. విజేతలకు పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం వలన ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి క్రాంతి కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎన్.ఆర్.ఐ. కూనారపు ప్రసాద్, వినోద్ కుమార్, సతీష్ రెడ్డి, వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు

## సిద్దిపేట జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మారుద్దాం..!

## - గజ్వేల్ అడిషనల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మారుద్దామని, తాత్కాలిక ఆనందం కోసం యువత నిండు జీవితాన్ని, ఎంతో విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గజ్వేల్ అడిషనల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు పేర్కొన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తో అనుమానస్పద ప్రాంతాలలో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుప దార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది, గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణంలో ఉన్న పాన్ షాపులు, టీకొట్టులు, కిరాణా షాపులు, బేకరీలు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా 8712671111, గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# హుజూర్ నగర్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నకోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 08హుజూర్ నగర్ పట్టణంలో వివిధ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్ కోదాడ శాసనసభ సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి పాల్గొనగా వారిని హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజిత్ పాషా మాట్లాడుతూ రెండు నియోజకవర్గ పరిధిలో కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన కుటుంబానికి పెద్దదిక్కుగా మేమున్నామంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఎవరు అందుబాటులో ఉంటే వారు వెంటనే స్పందించి కార్యకర్తల ఇంటికి వెళ్లి పలకరించడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా,



పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ నాయకులు,సమ్మెట సుబ్బరాజు,ఎంఏ అబ్దుల్ మజీద్,యూసుఫ్ జక్కుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ వెంకటాపురం సూపర్వైజర్ మరియు డి.డబ్ల్యు.ఓ పై క్షేత్ర స్థాయి విచారణ జరపాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్.

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి.8 ములుగు(జిల్లా)వెంకటాపురం (మం)శాంతి నగర్ గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసి పనిచేసిన జిల్లా అధికారి సూపర్వైజర్ కొందరి అంగన్వాడి టీచర్ల వల్లే ఆమె ఆత్మ హత్య ప్రయత్నం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వారిని విధుల నుండి తొలగించాలని కోరారు. వెంకటాపురం ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో అంగన్వాడి సిబ్బందిపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఐసిడిఎస్ పథకం కింద 1. అనుబంధ పోషకాహారం 2. ప్రీ స్కూల్ విద్య, 3. పోషకాహారం మరియు ఆరోగ్య విద్య, 4 రోగ నిరోధకత 5. ఆరోగ్య తనిఖీ 6.రెఫరాల్ సేవలు 0-6 సంవత్సరాల కంటే



సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐసిడిఎస్ వెంకటాపురం సిడిపిఓ ధనలక్ష్మి చెయ్యి కోసుకొని ఆత్మహత్యాయత్నం కారణం అయినా సూపర్వైజర్ మరియు డి డబ్ల్యు ఓ పై క్షేత్ర స్థాయి జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిని రోజులు అవుతున్నప్పటికీ ఉన్నతాధికారులు విచారణ పేరుతో పంపిస్తే విచారణ చేసే అధికారులు గుట్టు చప్పుడు కాకుండా వారికి నచ్చిన వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని వెళ్ళిపోయినట్లు తెలుస్తుంది అంతే తప్ప కారకులైన అధికారులపై ఎటువంటి వేటు వేయకపోవడం బాధాకరం అన్నారు. గతంలో ఇక్కడ తక్కువ వయస్సు ఉన్న పిల్లలు గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు ఐసిడిఎస్ పథకం కింద సేవలందించాలని కోరారు.వెంకటాపురం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో,విధి విధానాలపై పర్యవేక్షణ, బిల్లులపై క్షేత్రస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, పూనెం అర్జున్, తాటి నాగరాజు, బొగ్గుల రాజ్ కుమార్, మడకం రమేష్, మడకం దేవి కుమారి, మడకం కృష్ణవేణి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ డీటీసి శ్రీనివాస్ పై ఏసీబి కేసు

## 5 ప్రాంతాల్లో ఏసీబి సోదాలు - పెద్ద మొత్తంలో బయటపడ్డ ఆస్తులు

జగిత్యాల ప్రతినిధి :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి హన్మకొండ డీటీసీ పుప్పాల శ్రీనివాస్ ఆధాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనీ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వరంగల్, జగిత్యాల, కరీంనగర్ తో పాటు 5 ప్రాంతాల్లో ఏకకాలంలో శ్రీనివాస్ ఇళ్ళు, బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు రెండు రోజుల క్రితం సోదాలు చేసి నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు స్వాదినం చేసుకున్నట్లు సమాచారం. ఏసీబీ తనిఖీల్లో పలు ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములు గుర్తించిన్నట్లు, అలాగే ? 2.79 కోట్ల విలువైన 3 ఇళ్లు, ?13.57 లక్షల విలువైన 16 ఓపెన్ ప్లాట్లను అధికారులు గుర్తించారాని తెలిసింది. ? 14 లక్షల విలువైన 15.20 ఎకరాల వ్యవసాయ భూమి ఏసీబి సోదాల్లో బయపడ్డాయి. కిలోన్నర బంగారం, 400 గ్రాముల వెండి, రూ. 5 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ ఉన్నట్లు గుర్తించారు. ? 22.85 లక్షల కార్లు, బైక్ లను ఏసీబి అధికారులు



స్వాధీనం చేసుకున్నారని తెలిసింది. అయితే హన్మకొండ డీటీసి గా విధులు నిర్వహిస్తున్న పుప్పాల శ్రీనివాస్ స్వగ్రామం జగిత్యాల కాగా ఇక్కడ సైతం అధికారులు సోదాలు నిర్వహించారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,టీజిఆర్డిసి చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి**

**-అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం**



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):-ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్రెడ్డి రాంరెడ్డి అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం,తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామివారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సంకల్పించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్రెడ్డి రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాది రెడ్డి,యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తమ కుటుంబ సమేతంగా హాజరై ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ శుభ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,భక్తులు భారీ సంఖ్యలో హాజరై,ఆలయ నిర్మాణ కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేశారు. ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే,వారి కుటుంబ సభ్యులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఆలయ నిర్మాణం ద్వారా సమాజానికి శ్రేయస్సు చేకూరాలని ఆకాంక్షించారు.ఈ మహోత్సవ కార్యక్రమం భక్తుల ఉత్సాహం,భజనలు,మంగళ వాద్యాలతో ఆనందంగా,భక్తి పరవశంగా సాగింది.శంకుస్థాపన అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించి,ఈ పవిత్ర సందర్భాన్ని మరింత ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనంటూ ప్రజలను

# మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి ..

నూగురు వెంకటాపురం, ఫిబ్రవరి.8 (తెలంగాణ పత్రిక)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా తుపాకి రాముడి మాటలతో గారడి చేస్తూ ప్రజలను పూర్తిగా మోసం చేస్తుంది అబద్ధాల ఆరు గారంటీలు అటుకెక్కి కూర్చున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నేటి వరకు అమలు చేయలేదు. రేపు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కచ్చితంగా వాత పెడతారని బీఎస్పీ నాయకులు గణేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల ఆదరణ పూర్తిగా కోల్పోయింది గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన తప్పిదాలే ఇంకా రేవంత్ రెడ్డి కూడా అదే పంతాలో నడుస్తున్నాడు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని మండిపడ్డారు. ఎన్నికలు వస్తే నే గ్రామాల ప్రజలు గుర్తుకొస్తున్నారా మీకు అని ప్రభుత్వాన్ని , ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. వెంకటాపురం మండల ప్రజలు చాలా చైతన్యవంతమైన ప్రజలు ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలల్లో కాంగ్రెస్ , బిఆర్ఎస్ నేతలకు తప్పకుండా మూల్యం చెల్లిస్తారు , సమాజమంతా కూడా బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సిద్ధాంతాల పట్ల అవగాహనతో ఉన్నారు. అగ్రవర్ణ రాజకీయాలను బొంద పెట్టే రోజు జరగబోయే స్థానిక ఎన్నికల్లో జరుగుతుంది. కాంగ్రెస్ , బిఆర్ఎస్ స్థానిక నేతలకు తెలియజేశారు. పేదల పార్టీ , బహుజనులా పార్టీ బహుజన సమాజ్ పార్టీ అందరం ఏకమై స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని వెంకటాపురం ప్రజలకు బిఎస్పి అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి ప్రజలకు పిలుపునిచ్చారు. పది రోజుల క్రితం జరిగిన గ్రామ సభల్లో ప్రభుత్వ అధికారులు చెప్పినటువంటి మాటలు పచ్చి బూటకం ప్రభుత్వ



అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ప్రజలకు జీతగాళ్ళు ప్రజలు మీకు ఓనర్లు అనే విషయాన్ని అధికారులకు గుర్తు చేశారు. కేవలం స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ స్థానిక పంచాయితీ లల్లో గెలవడం కోసం మాత్రమే ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నాం అని అంటున్నారు. ఇంకా రాని వారు ఉంటే దరఖాస్తులు పెట్టుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అని అసత్యపు ప్రచారం చేస్తూ ప్రజలను ఇంకా మోసగించే ప్రయత్నాలు చేశారు. కానీ ప్రజలు ఎవరు మీ మాయ మాటలను నమ్మరు. తొందర్లో మీకు బుద్ధి చెబుతాం అంటూ స్థానిక అధికారులపై నాయకుల పై బిఎస్పీ నేత సొల్లేటి గణేష్ చారి మండిపడ్డారు. అసలైన లబ్ధిదారులు కాకుండా పథకాలు ఉన్నవారికి ఇస్తే అసలైన లబ్ధిదారులకి బీఎస్పీ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీటంలో ప్రతిపక్షం పూర్తిగా విపలమైంది ప్రజలకు బిఎస్పి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది. ప్రజల పక్షాన పోరాడటం బహుజన్ సమాజ్ పార్టీ కి కొత్త కాదు నిరంతరం ప్రజలకు అందుబాటులో బీఎస్పీ నాయకులు , బిఎస్పి పార్టీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# సహకార బ్యాంకు నూతన వాణిజ్య సముదాయ భవనాన్ని ప్రారంభించిన వజ్రేష్ యాదవ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక) ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ సహకార బ్యాంక్ నూతన వాణిజ్య సముదాయ భవనాన్ని మేడ్చల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్లి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి ప్రారంభి%శీ%చినసహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ రాజ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,వైస్ చైర్మన్ బద్దం అనంత రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామి%శీ%డ్ల ముత్యాల యాదవ్ మాజీ సహకార బ్యాంకు చైర్మన్ గొంగళ్ళ స్వామి, రామోజీ డైరెక్టర్లురేసు లక్ష్మారెడ్డి ,జడిగే రమేష్ జిల్లెల పోచిరెడ్డి,గ్యారావెంకటేష్, ఇటికల రామ కృష్ణ రెడ్డి, వి ఉదయ్ కుమార్ రెడ్డి, బి. స్రవంతి కృష్ణారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, గోపు బాల్ రాజ్,%జ% లక్ష్మమ్మ,, మహేందర్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంత%శీ% అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసి కందుల కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ముదిరాజ్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంత%శీ% అంజిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్ భాయ్, మాజీ వార్డు సభ్యులు గడీల సంజీవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొక్క సంజీవ రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, నాయకులు నరసింహ,సామల అమరేందర్ కె నర్సింగ్ రావ్,బొక్క సత్తి రెడ్డి, సిరాజ్ భాయ్, కంద కట్ల మాధవ రెడ్డి, నరసింహ, రాజు తదితరులు పాల్గొనాలని బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి ఘట్కేసర్ మున్సిపల్ (కాంగ్రెస్ పార్టీ )తెలిపారు

# పార్టీలకు, కులాలకు అతీతంగా అభివృద్ధి పనులు

## మున్నూరు కాపు, రెడ్డి శ్మశాన వాటికను రూ.1.50 కోట్లతో అభివృద్ధి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ డివిజన్ లో రాజకీయాలకు, కులాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్లోని మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటికను రెండు విడతల్లో రూ. కోటిన్నర నిధులతో అభివృద్ధి చేసినట్టుగా తెలిపారు.ఇదే తరహాలో డివిజన్లోని మిగతా స్మశాన వాటికలను అభివృద్ధి చేయడంతో పాటు వాటిల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్టుగా చెప్పారు. కమాన్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కు చెందిన కీర్తిశేషులు నయాబ్ హనుమంతు పేరున వారి కుమారుడు నయాబ్ వెంకటేష్ వారి తండ్రి జ్ఞాపకార్థం కమాన్ ను నిర్మించారు. దీనిని శనివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ ప్రారంభించారు. కార్పొరేటర్ కు ఘన సత్కారం: కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డికి పలు కాలనీలవాసులు, మున్నూరు కాపు రెడ్డి స్మశాన వాటిక ప్రతినిధులు ఘనంగా సత్కారం చేశారు. ఉప్పల్లోని లక్ష్మారెడ్డి కాలనీలో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధికి మొదటి విడతగా రూ.కోటి 5 లక్షలు, రెండో విడతలో రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేసినందుకు శ్మశాన వాటిక ప్రతినిధులు



ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దుబ్బ నర్సింహా రెడ్డి ,మేకల హనుమంత్ రెడ్డి మేకల వెంకట్ రామ్ రెడ్డి, శామీర్పేట్ ధర్మా రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి గోనె అర్జున్ రెడ్డి,గోనె ప్రభాకర్ రెడ్డి వాకిటి బుచ్చి రెడ్డి,బాకారం లక్ష్మణ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి అంజిరెడ్డి,నాగిరెడ్డి,నాయబు లక్ష్మమ్మ నాయబు వెంకటేష్,ఉల్చ రాజు, సుక్క చంద్రమోహన్, రోకట్ రామ్, ఉల్చ మల్లేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, ఏసురు యాదగిరి,మస్కా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమీకృత కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం: జిల్లా సమీకృత కార్యాలయాల్లోని పలు శాఖల విభాగాల్లో కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల కార్యాలయాల్లో ముందుగా హాజరు రిజిస్టర్లు పరిశీలించి ఉద్యోగులు సిబ్బంది వివరాలపై ఆరా తీశారు ప్రతి శాఖ యొక్క కార్యాలయాన్ని తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు, సిబ్బంది నిత్యం పనివేళల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట, కలెక్టరేట్ పరిపాలన అధికారి హనుమంతరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 8.భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగావలిగొండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉదయ్, మండల ఉపాధ్యక్షులు పలుసం మచ్చగిరి,దేశాబోయిన సురేష్,సీనియర్ యూత్ నాయకులు బత్తిని అరుణ్, కుందారపు శివ,ఎమ్మె నవీన్, బిక్షపతి,దుర్గ,మధు, భార్గవ్, నవీన్, మహేష్,నాగరాజు,శివ విజయ్,డాక్టర్స్,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మీ సస్పెండ్

వరంగల జిల్లా ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు డిటిఓ వరంగల్ గా పూర్తి ఆదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మీ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.

## పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక )మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తెలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ లింగారావ్ వర్క్ ఇన్స్పెక్టర్ చారి స్థానిక నాయకులు చారి రామకృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లో సిసి పనులను పరిశీలించిన కార్పొరేటర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక )శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ వీధి నంబర్ ఎనమిది లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం డివిజన్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, మంచినీటి పైపులైన్లు, డ్రైనేజీ పైపులైన్లు కొత్తగా నిర్మిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజయ్ పటేల్, చెల్లోజు ఎల్లాచారి ,దారం వెంకట్ గుప్త, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ మినీ శిల్పారామం లో కూచిపూడి నాట్య ప్రదర్శన,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువు పావని శ్రీలత ప్రసాద్ శిష్య బృందం చే కూచిపూడి నాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. రంగపూజ, శ్రీ గణపతిమ్, విన్నపాలు, నమశ్శివాయ, జతిస్వరం, ఇదిగో భద్రాద్రి , దశావతర శబ్దం, మొదలైన అంశాలను శ్రీదేవి, అలేఖ్య రెడ్డి, జెస్సికా, కైవల్య, సుదీక్ష, నమ్రత, మహతి,నక్షత్ర, స్నిగ్ధ, సాయి కృతిక, హంసిని, అనేక, హెూషిక, జోషిక, షాలిని, నిశిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్, కాంగ్రెస్ పార్టీ లో జోష్

### గాంధీనగర్ గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ ఖాళీ

### స్థానిక ఎన్నికల ముందు బి ఆర్ ఎస్. పార్టీ లో మొదలైన అంతర్మదనం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ గ్రామపంచాయతీ లోని గాంధీ నగర్ గ్రామానికి చెందిన రైతులు, శనివారం రోజు కొత్తగూడా మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో, ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు రైతు ఋణ మాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకంలో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, 500,రూపాయలకే వంట గ్యాస్, సన్న వడ్లకు, క్వింటకు 500,రూపాయల బోనస్, ఏజెన్సీ ప్రాంతం లో నీటి వసతి కోసం బోర్ల వేయడానికి సహకారం, అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్శితులై పేదవాళ్లకు, కాంగ్రెస్ పార్టీ తోనే న్యాయం జరుగుతుందని భావించి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో యాదగిరి కిరణ్, సిద్దబోయిన కిషన్, సిద్దబోయిన నాగేశ్వరావు, మల్లెల సురేష్, సిద్దబోయిన సురేష్, మల్లెల నరేష్, మల్లెల చిట్టి బాబు, మల్లెల లక్ష్మి నారాయణ అను కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరిక అయ్యారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు వీరనేని వేంకటేశ్వరావు. సిద్దబోయిన లక్ష్మి నారాయణ, కంగాల నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు

### మూడు రోజులు పాటు విజయవంతంగా జరిగిన స్పోర్ట్స్ మీట్లో గెలిచిన విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం 08 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక )మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ గారు 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్ మరియు టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానని తెలిపారు.వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు,సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్ ను అందజేశారు.పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని,క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను




సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు,సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీ గారికి గౌరవ వందనాన్ని సమర్పించారు.భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ గారి విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు,సిబ్బంది తమ అనందత్సవాలను వ్యక్తపరిచారు.

# దేశం చూపు బీజేపీ వైపు

### బిజెపి మండల అధ్యక్షులు గంగసాని నారపరెడ్డి

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 08ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ పై బీజేపీ బారి విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని దేశంలోని ప్రజలు బిజెపి వైపు చూస్తుందని మండల అధ్యక్షులు గంగసానీ నారపరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ గురు స్థానానికి భారత్ ని తీసుకెళ్తున్న మోడీ కి ఢిల్లీ ప్రజలు అండగా నిలిచారని ఘన విజయాన్ని అందించి ఢిల్లీ సింహాసనం పై బీజేపీ పార్టీని కూర్చోపెట్టారు. ఇదంతా మోడీ వల్లనే సాధ్యం అయ్యింది.ఢిల్లీలో అప్, కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చి బీజేపీ కి రానీయకుండా కాంగ్రెస్ కి రావాలని అతి తెలివితో అనధికార, అనైతిక పొత్తు పెట్టుకున్నారు, అయినా ఢిల్లీ లో అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు చీపిరి కట్టతో పూర్తిగా ఊడ్చేశారు. ఏకంగా ఆప్ అధినేత కేజ్రీవాల్ ను ఘోరంగా ఓడించారు. కేజ్రీవాల్ కుంభకోణాలు చేయటంలో ఆరితేరిన వాడు. సామాన్యుడు ముసుగు వేసుకొని దేశ వ్యతిరేక శక్తులు ఖలిస్తాని ఉగ్రవాదులతో సంబంధాలు పెట్టుకొని దేశ వ్యతిరేకంగా పని చేసాడు, చేస్తున్నాడు లిక్కర్ స్కాం లో అడ్డంగా దొరికి కూడా దొంగ నాటకాలు ఆడుతున్నాడు. అన్న హాజారే ఉద్యమలో బ్లాక్ షీప్ లా చేరి, ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆ తర్వాత సామాన్యుడిని అంటూ ఆప్ పార్టీ ని పెట్టి అధికాటంలోకి వచ్చి భారీగా స్కాములు చేస్తూ బాగా ఆస్తులు కూడగట్టుకున్నాడు..ప్రజలు చీపిరి కట్ట తిరగేసి రప్పా రప్పా ఊడ్చేసరికి ఘోరంగా ఓడిపోయాడు. ఇంకా ముందు ముందు



కూడా ఆప్ ని అడ్రస్ లేకుండా ప్రజలు తరిమి కొడతారనిఇకనైనా రాహుల్ గాంధీ తెలివి తెచ్చుకోవాలి. ఒక్క సీట్ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ కి ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్ ని ప్రజలు ఇక నమ్మరు. జరిగే ప్రతి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ని ఒడిస్తారు. దేశం కోసం పాటుపడకుండా వాళ్ళ స్వంత లాభం కోసం స్కాం లతో, అవినీతితో దేశాన్ని దోసుకున్నారు. 70 సంవత్సరాల పరిపాలనలో దేశాన్ని పూర్తిగా నాశనం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కి మేమె పోటీ ఈ సారి ఎలక్షన్స్ లో కాంగ్రెస్ ని గద్దె దించుతాం. రేవంత్ రెడి ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసే దాకా పోరాడుతాము. ప్రతి క్షణం కాంగ్రెస్ కి కంటి మీద కునుకు లేకుండా చేస్తాం, అధికారంలోకి వస్తామని అన్నారు.

# విద్యార్థిని కి ఆర్థిక సహాయం చేసిన హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధినేత కొండా విజయ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 08,(తెలంగాణ పత్రిక)వచదువులో రాణిస్తున్న ఇంటర్ విద్యార్థినికి హెూప్ ఫౌండేషన్ రూ 25 వేల రూపాయల ప్రోస్తాహక ని హెూప్ ఫౌండేషన్ అధినేత కొండ విజయ్ అందచేసారు. శనివారం హెూప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చందానగర్ శాంతినగర్ కు చెందిన భార్గవి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. ద్వారా రూ 25 వేల నగదును అందచేయడం పట్ల విద్యార్థిని, మరియు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్, సదాశివుని విజయ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మిద్దెల మల్లారెడ్డి పాల్గొన్నారు..



### ఢిల్లీలో రెపరెపలాడిన కాషాయం

# చిలుక నగర్ లో విజయోత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక) ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో చిల్కనగర్ డివిజన్లోని, బ్యాంక్ కాలనీ చౌరస్తాలో గోంగూలూరి శ్రీనివాస్ శర్మ , ఎం.సతీష్ కుమార్ , పి. రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతుందని కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలా అజయ్ కుమార్ గుప్త ,హరి ప్రసాద్ గుప్త ,పి.యాదగిరి ,



పురుషోత్తం రెడ్డి, నెల్లూరి మల్లికార్జున్ శర్మ, రాజు , భరత్, బింగి వంశీ, కరుణాకర్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన ఖయ్యూమ్ కి సన్మానం.....





కోదాడ,ఫిబ్రవరి08,(తెలంగాణ పత్రిక):కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఖయ్యూం ఇటీవల ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు, ఈ సందర్భంగా టీఎంఆర్పిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఖయ్యూం నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించారని భవిష్యత్తులో కూడా మరెన్నో పదోన్నతులు అందుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పొలంపల్లి శ్రీను, సిద్దెల రాంబాబు, చీమ శ్రీను, పంది ఏసు, బల్లుగి హుస్సేన్, కందుల శ్రీను, కుడుముల సైదులు, కలకొండ వెంకటనారాయణ, రాజేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి బిజెపి పార్టీలో ముసలం!



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 08 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల బి జే పి అధ్యక్ష పదవికొరకు పడిగే దాసు పోటీ చేస్తూ అధ్యక్ష పదవి తనకు రాదని తెలుసుకొని జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుని అండదండలతో బి జే పి మాజీ జిల్లా అధ్యక్షునికి చెప్పించుకొని మండల అధ్యక్ష పదవిని పడిగే దాసు కైవసం చేసుకున్నాడని బీజేపీమండల ఉపాధ్యక్షుడు కీచుగారి శ్రీనివాస్ ఆరోపించారు.. తిన్న ఇంటి వాసలు లెక్కపెట్టిన చందంగా బి జే పి లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల చేతిలో కీలు బొమ్మయి మండల బి జే పి కార్యకర్తల సమన్వయానికి సహకరించకుండా వారి మధ్యలో విబేదాలు సృష్టిస్తూ మండలం లో బి జే పి పార్టీ లేకుండా చేయాలని చూస్తున్నాడు. ఇప్పటికైనా బి జే పి అగ్రనాయకులు పూనుకొని వెల్దుర్తి మండలం లో అధ్యక్ష పదవి నుండి వెంటనే పడిగే దాసు ను తొలగించి మండల అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిపించి నూతన అధ్యక్షున్ని నియమించి మండలం లో బి జే పి పార్టీని, భాలో పేతం కృషి చేసే నాయకుని నియమించాలానిమెదక్ ఎం పి రఘునందన్ రావు జిల్లా అధ్యక్షుడు వాల్టాస్ మల్లేష్ గౌడ్ ఆయన కోరారు.

## రామంతపూర్ డివిజన్లో బిజెపి విజయోత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక )భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో విజయదుందుభి మోగించిన సందర్భంగా రామంతపూర్ డివిజన్లో రామంతపూర్ మెయిన్ రోడ్డు పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో మిఠాయిలు పటాకుల చప్పులతో ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది, ముత్తినేని జగదీష్, బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహ కురుమ, జగన్ యాదవ్, ఉలుగొండ నారాయణ దాస్, నాగేష్ గుప్తా, వేముల తిరుపతయ్య, ఉపేందర్ యాదవ్, దానయ్య, పలుగుల అంజయ్య పటేల్, సౌళ్ళ శ్రీనివాస్, శైలేందర్, ఆది సత్యనారాయణ, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, తాళ్ల మంగమ్మ, అంబటి భాగ్యలక్ష్మి, వీణ, శీలం సుధా, ఆనందరావు, పర్రి శ్రీనివాస్, మల్లికార్జున్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్ గుప్తా, గోసుల మధు, జ్ఞానేశ్వర్, అనిల్, పాల్గొనడం జరిగింది,

## రేషన్ కార్డులకు మీసేవాలో కొత్త దరఖాస్తుల నిలిపివేత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 ( తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో కొత్తగా రేషన్కార్డులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి ప్రభుత్వం షాక్ ఇచ్చింది శనివారం నుంచి మీసేవాలో దరఖాస్తులు స్వీకరించాల్సి ఉండగా.. తాత్కాలికంగా వాటిని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.ప్రజాపాలనలోని అర్జీదారులు మరోసారి దరఖాస్తులు చేసుకుంటే డూప్లికేట్స్ ఎక్కువయ్యే అవకాశముంది అని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.



# మాజీ మంత్రి ఎర్రబెల్లి అనుచరుడు కాంగ్రెస్ లో చేరిక

### -బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ..!

పాలకుర్తి ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక): బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎర్రబెల్లి ప్రధాన అనుచరుడు,జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మదార్లి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో చేరిన జెడ్పి కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మదార్..పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి.అనంతరం మదార్ మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా నడుస్తుందని, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ లాంటి జటిల సమస్యల పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీకి మైనార్టీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు వైద్యం పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి ఎన్నో పథకాలను పేద ప్రజల కోసం తీసుకువచ్చిందని భవిష్యత్తులో ఇంకా అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీలో చేరడం



జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్,కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్,తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం టీ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...

పాలకుర్తి ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో సంవృద్ధిని హైదరాబాద్ అమృతలోయ బెల్లం టీ స్టాల్ కు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెల్లం టీ ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు. బెల్లం ప్రాచీన కాలం నుండి ఆయుర్వేదంలో ఎంతో విశిష్టమైన పదార్థంగా గుర్తించబడిందని, ఇది శరీరానికి రోగనిరోధక శక్తిని అందించడంతో పాటు, జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలను కలిగి ఉందని వివరించారు.అంతేకాకుండా, చక్కరకు మారుపైళవుగా బెల్లం వినియోగం ఆరోగ్యపరమైన ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా, మధుమేహ సమస్య ఉన్నవారు, శరీరంలోని హానికరమైన టాక్సిన్లను తొలగించుకోవాలనుకునేవారు, శీతాకాలంలో లేదా మంచు వాతావరణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకునేవారు బెల్లం టీని ప్రాధాన్యత నివ్వాలనిసూచించారు.ప్రజలందరూ ఈ ఆరోగ్యకరమైన టీని సద్వినియోగం చేసుకోవాలని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలనే



ఉద్దేశంతోనే ఈ టీ స్టాల్ ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ తరహా వ్యాపారాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకునే వైవిధ్యమైన మార్గాలను అందిస్తాయని అన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు హాజరై టీ స్టాల్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# చిల్లేపల్లి టోల్ గేట్ యాజమాన్యం పాత నిబంధనలే పాటించాలి...

### -ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను డిమాండ్

నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతి నిధి:- ఫిబ్రవరి 8నేరేడుచర్ల : చిల్లేపల్లి టోల్గేట్ లో గత నిబంధనలే పాటించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్ చేశారు.

శనివారం నాడు ఆయన నేరేడుచర్ల పట్టణ మరియు మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ....

గతంలో టోల్గేట్ వారు 20 కిలోమీటర్ల పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, నేడు అదే నిబంధనలు .పాటించాలని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు అర్ధరాత్రి పూట ఎవరికీ తెలియ చెప్పకుండా అర్ధాంతరంగా ఎందుకు టోల్గేట్లు ప్రారంభించారని ఆయన ప్రశ్నించారు. గతంలో టోల్ గేటు ప్రారంభించే ముందు సంబంధిత రోడ్లు భవనాల శాఖ మంత్రి తో పాటు స్థానిక శాసనసభ్యులను స్థానిక ప్రజాప్రతినిధుల,ప్రజల



సమక్షంలో ప్రారంభించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాల్పడితే ఏఐవైఎఫ్ తో పాటు అన్ని ప్రజాసంఘాలను సామాజిక సంస్థలను కలుపుకొని ఉద్యమం చేసి టోల్గేట్ యాజమాన్యం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్, వివేక్,జయత్ నక్క వెంకట్ ఎస్కే సైదా ఉన్నారు.

# ట్రంప్ నియంతృత్వ విధానాలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం

### -సయ్యద్ హుస్సేన్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 8అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులకు ట్రంప్ కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి ఒక టాయిలెట్ ఉన్న విమానంలో 250 మందిని పంపించడాన్ని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నేరేడుచర్ల చౌరస్తాలో ట్రంప్ దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింద ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రంపు అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచ పోలీసుగా మారి ప్రపంచ దేశాల్ని తన ఆధిపత్యంలో ఉంచుకునేందుకు మరో హిట్లర్ లాగా ప్రవర్తిస్తూ వలసవాదులను దేశం నుండి బయటకు పంపించే భాగంలో భారతీయులను అతి దారుణంగా కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి ఒకే ఒక టాయిలెట్ ఉన్న విమానంలో పంపించడానికి ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు విశ్వగురు మోడి ట్రంప్ కు బానిసగా మారి భారతదేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతూ భారతీయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ట్రంప్ ను వ్యతిరేకించేది పోయి అతనితో కలిసి ఐక్యవేదికల్లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నాడు



మోడీ విధానాలను ఖండిస్తూ , ట్రంపు కంపు చేస్తారని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం అంబటి బిక్షం, హుజూర్నగర్ కోదాడ సంయుక్త కార్యదర్శి వాసపల్లయ్య, పి ఓ డబ్ల్యు హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు చందన బోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, పిడిఎస్యు నాయకులు రెడ్డిపల్లి వినయ్, మాతాంగి విజయ్, రజాక్ సయ్యద్, ఉబపల్లి సైదులు, శ్యామల నాగేంద్ర మాలాంబి జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

# మూడో అంశం..సామాజిక న్యాయం..

ఎవరు కాదన్నా అవునన్నా మన దేశంలో కుల వివక్ష ఉంది. మతపరమైన దాడులు జరుగుతున్నాయి. ఇవన్నీ నిర్మూలించాలనే విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రూ.54 వేల కోట్లు కేటాయిస్తే%ి%సిమెంట్,ఐరన్ రేటు పెరిగిన నేపథ్యంలో అవి సరిపోవని నిరసన తెలిపాం. అయినా, సర్కారుకు పట్టలేదు.

# రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యేను కలిసిన రైతులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామ రైతులు పంట పొలాలకు వరదవెల్లి క్రాస్ రెగ్యులేటర్ నుండి వరద కాలువ లింక్ కెనాల్ ద్వారా నీళ్లు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా చూడాలని ఏమ్మెల్యే ని కలువగా తక్షణమే స్పందించి అధికారులతో ఫోన్లో మాట్లాడి రేపటిలోగా నీళ్లను విడుదల చేపిస్తా అని రైతులకు హామీ ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం. ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూస రవీందర్ తండ్రి మృతి...

### -పరామర్శించినమంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ( ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు ) కూస రవీందర్, తండ్రి కూస రామ స్వామి, మరణించడంతో నీలోజిపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కూస రామస్వామి, పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుస రవీందర్, వాళ్ల కుటుంబ సభ్యులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వెంట కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు.



# నేరేడుచర్లలో రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 8నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నీటిపారుదల %ు% రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు , మాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ బచాలకూరు ప్రకాష్ లు మాట్లాడుతూ... గత ఆగస్టు నెలలో ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రాలకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వర్గీకరించేందుకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదించినందుకు వారికి మా జాతి తరపున పాదాభివందనాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. మాదిగలకు న్యాయం చేస్తూ వర్గీకరణ బాధ్యతలు మోస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి కి ఈ సందర్భంగా జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు



అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ సిద్ధపంగ సైదులు , పాండు నాయక్ , కాంగ్రెస్ పార్టీ మచ్చ గోపాల్ , పల్లె భాస్కర్ , మహేష్ వీరబాబు , వెంకటేష్ , వెంకన్న , దార వెంకటేష్ , కర్ణాకర్ , నరేందర్ , వడ్లమూడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ విద్యార్థి రాహుల్ పరిస్థితి విషమం

### -మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలింపు
### -విద్యార్థి పరిస్థితి చూసి కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, దామరవంచ ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో, అస్వస్థకు గురైన నలుగురు విద్యార్థులలో, లకావత్ రాహుల్ విద్యార్థి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో, మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఫుడ్ పాయిజన్ తో, అస్వస్థకు లోనైనా దాదాపు 25 మంది విద్యార్థులకు నామమాత్రంగా టాబ్లెట్లను వేయించి, తీవ్ర అస్వస్థకు లోనైనా నలుగురి విద్యార్థులను, గూడూరు ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి నామమాత్రంగా వైద్యం చేయించి, 12 గంటల లోపే, డిశ్చార్జ్ చేయించి ఆశ్రమ పాఠశాలకు తీసుకెళ్ళి, ఆలస్యంగా సమాచారం ఇవ్వడంతో గురుకులానికి వెళ్లి, సమాచారం అడగగా, తల్లిదండ్రుల మైన మాతోనే ఇంత దురుసుగా ప్రవర్తిస్తున్నారంటే?, అలాంటిది మా పిల్లల తో ఇంకెంత దురుసుగా ప్రవర్తిస్తున్నారో? అని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతలోనే మా కుమారుడు రాహుల్ ఒక్కసారిగా కండ్లు తేలేసి, స్పృహ కోల్పోయి కింద కూలగిలపడడంతో, గూడూరు సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించామని, ఆరోగ్యం క్షీణించడంతో, మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నామని కన్నీటి




పర్యంతమయ్యారు. విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఐటీడీఏ ఏటూరునాగారం ఉన్నతాధికారులను, విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మెరుగైన వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి తరలించకుండా తాత్సారం చేసి, నా కుమారుడు రాహుల్ ఆరోగ్యం క్షీణించడానికి కారణమైన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని, నా కుమారునికి ఏదైనా జరగరానిది జరిగితే! వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడం ఇది రెండోసారి అని, ఇలాంటివి పునరావృతం కాకుండా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించినా అధికారులపై, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, విద్యార్థి లాకావత్ రాహుల్ తండ్రి, లాకావత్ రవి నాయక్ ఉన్నతాధికారులను కోరారు.

# వీధులు శుభ్రం చేసి సాగునీటి కోసం జేఏసీ నిరసన

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08రాజపేట గ్రామంలో రైతు జేఏసీ తరఫున రోడ్లు ఊడ్చి రైతులందరూ శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ గౌరవాధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్,గుంటి మధుసూదన్ రెడ్డి ,బెడిదే కృష్ణ ,చిగుళ్ల బీరయ్య,కుమ్మరి పుల్లయ్య,కుమ్మరి లక్ష్మణ్, చదిపేట పట్టణ బిఆర్ ఎస్ అధ్యక్షులు బెడిదే వీరేశం,మెండు భగవాన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శంకర్,రైతు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా



సాగునీరు కోసం నినాదాలు చేశారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# భీష్మ ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్తన





**-మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాముల చలివేదంలో వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు భక్త బృందం శనివారం వేకువజామున నగర సంకీర్తన నిర్వహించారు.రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, సంగమేశ్వర ఆలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం( మఠం), పుట్ట హనుమాన్, హనుమాన్ దేవాలయం,శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంల దర్శనం చేసుకుంటూ నగర సంకీర్తన "హరే రామ నామ జప యజ్ఞం"తో కొనసాగింది. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ బావానంద అష్టకం సామూహికంగా పటించారు.ఆలయంలో కొలువైన దేవత మూర్తులకు పూలమాలల అలంకరణ ప్రత్యేక పూజలు జరిగాయి.తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు,నాల్ల శేఖర్,బిర్రు శ్రీనివాసులు, ఎస్కెలదేవి రాజు,ఉప్పలరమేష్తదితరులున్నారు.మండలంలోనిరఘునాథపురం, చల్లూరు,కాల్వపల్లి గ్రామాలలో కూడా నగర సంకీర్తన జరిగింది

# ఘనంగా శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 26వ వార్షికోత్సవం పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశిపేట ఫిబ్రవరి 08)సదాశివపేట పట్టణం హట్కర్ పేట లో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 26 వార్షికోత్సవం సందర్భంగా ఉదయం సమాజ సభ్యుల ఆధ్వర్యంలో గోపూజ ధ్వజారోహణం , మరియు పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి ఆభరణాల ఊరేగింపు తో పాటు మహిళలచే కళాశాల ఊరేగింపు నిర్వహించారు తదనంతరం తంగడపల్లి ఆశ్రమ అప్పగారు శ్రీ శ్రీ శివాయోగి శివాచారుల పాదపూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి ఆకస్మిక తనిఖీ





కొడిమ్యాల. ఫిబ్రవరి 08.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలంలోని చెప్యాల ఆరోగ్యం ఉపకేంద్రంలోని రామకృష్ణాపూర్ లో జరుగుతున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు.డ్యూ లిస్టు తయారు చేసుకుని లిస్టులో ఉన్న పిల్లలందరికీ టీకాలు పడే విధంగా ఆశాలు అందరూ వెళ్లి పిల్లలను తీసుకొని వచ్చి టీకాలు వేయించాలని చెప్పారు.కేంద్రంలోని రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు అక్కడి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొడిమ్యాలకు వెళ్లి ఫార్మసీ ల్యాబ్ లేబర్ రూంలను పరిశీలించారు.ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ల్యాబ్ లో జరిపే అన్ని రకాల పరీక్షలను చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని చెప్పారు.రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి మెడిసిన్ ఎక్స్ పైరీ డేట్లు చూసుకొని మెడిసిన్ ఇవ్వాలి అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం శ్రీనివాస్,మండల వైద్యాధికారిని డాక్టర్ ఈ. పరమేశ్వరి, డాక్టర్ సిహెచ్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, అలివేలు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకునికి డాక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కెమిస్ట్రీ అధ్యాపకులు కందుకూరి వెంకటేశ్వర్లు కు తెలంగాణ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ పర్యవేక్షణలో "స్టడీస్ ఆన్ మీథేన్ డికంపోజిషన్ ఓవర్ నికెల్ బేస్డ్ హెటిరోజీనియస్ క్యాటలిస్ట్స్ ఫర్ మాలిక్యులార్ హైడ్రోజన్ ప్రొడక్షన్" అనే అంశంపై పరిశోధన జరిపారు.ఈ సందర్భంగా జరిగిన మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినర్ గా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి హాజరై పరిశోధన సింధాంత గ్రంథంపై ,హైడ్రోజన్ ఉత్పత్తిపై విస్తృతమైన ప్రశ్నలు లేవనెత్తారు.ఎక్సటర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో ఎక్సటర్నల్ ఎగ్జామినర్ పరిశోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పర్యావరణానికి హాని కలిగించని హైడ్రోజన్ ఇంధనాన్ని తక్కువ ఖర్చులో ఉత్పత్తి చేయడం, ప్రస్తుత ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఇంధన ఉపయోగాలను తన సిద్ధాంత గ్రంథంలో తెలియజేసినందుకు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్ డి డిగ్రీ ప్రదానానికి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా కెమిస్ట్రీ అధ్యాపకులు డా. కందుకూరి వెంకటేశ్వర్లు కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అభినందన సభ జరిగింది. ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారామ్ మాట్లాడుతూ అధ్యాపకులు పిహెచ్ డి డిగ్రీ సాధించడాన్ని లైఫ్ టైం అఛీవ్ మెంట్ గా పేర్కొన్నారు. కళాశాలలో తొమ్మిది మంది అధ్యాపకులు డాక్టరేట్ ను కలిగి ఉండటం







కళాశాలకు గర్వకారణం అనీ విద్యార్థులు ఈ అధ్యాపకుల నుండి స్ఫూర్తి ని పొందాలనీ,వారి జ్ఞానాన్ని తమ ఎదుగుదలకు మెట్లుగా మలచుకోవాలి అనీ పిలుపునిచ్చారు.కార్యక్రమం లో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు డా. వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలిపారు.ఇందరి అభిమానాన్ని పొందటానికి తనకు తల్లిదండ్రులు చదువు చెప్పించటం కారణం అంటూ డా. వెంకటేశ్వర్లు వారితో పాటు ప్రోత్సహించిన,సత్కరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఢిల్లీ బి జె పి విజయం తో మహాకుంభమేళా కు తరలిన వెంకట శివ

మఠంపల్లి, సూర్యాపేట జిల్లా,ఫిబ్రవరి 8,(తెలంగాణ పత్రిక)ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల బి జె పి పార్టీ మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ మహా కుంభమేళా యాత్ర లో పాల్గొని పుణ్య స్నానం ఆచరించి శివ స్వామీ వారిని దర్శించు కున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి ఆఫ్ పార్టీ అధ్యక్షులు కేజ్రివల్ అవినీతి ఉభిలో



కూరుకు పోయారని అందుకే ఢిల్లీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీని, ఆఫ్పార్టీని తుంగలోకి తొక్కి బి జె పి కి అధికారం కట్టపెట్టారని అన్నారు.మఠంపల్లి మండల బి జె పి నాయకులు, పార్టీ కార్యకర్తలు, హిందూ సోదరి, సోదరి మణులు ఆనందోశ్చావాలమధ్య విజయ సభారాలు జరుపుకోవాలని వారణాసి నుండి పిలుపునిచ్చారు.

# అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి:డివైఎఫ్ఐ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 16వ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంచార్జ్ మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూఆసియా ఖండంలోని అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం నామమాత్రపు పనులు చేసి ఎన్నికల కోసం వీధిలైట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించి ఎన్నికల కోడ్ రాగానే పనులను మధ్యలో వదిలేసి పెండింగ్లో పెట్టడం జరిగింది.కాంట్రాక్టర్లు,సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్లు కమిషన్లు తీసుకొని పనులను పూర్తి చేయకుండా మధ్యలో వదిలేయడం జరిగింది.డ్రైనేజీ నీళ్లు సక్రమంగా వెళ్ళక కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు వెంటనే సంబంధిత అధికారులు 16వ



వార్డులోని పెండింగ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి కాలనీని అభివృద్ధిలో ముందుకు నడపాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి సాజిద్, షేక్ రియాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండి నేహాల్, షాహిద్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పై ప్రజలకున్న విశ్వాసానికి డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

**-బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 08. డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీజేపీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి డబుల్ ఇంజన్ నినాదంతో డిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి, రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో



బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చిందని, కేంద్ర బడ్జెట్లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసిందని అర్థమౌతుందన్నారు. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి డిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని ఈ సందర్భంగా డిల్లీ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ సాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన దేవి రామలింగం మరణించగా శనివారం ఆ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున 6000 విలువ చేసే నిత్యవసర సరుకులు అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కొండల్ రెడ్డి,జెల్ల కర్ణకార్,భాస్కర్,నగేష్,ఉప్పలయ్య,ప్రసాద్ రంగ రాజు,పవన్,గణేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెల్ల పరమేష్ ను అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.



# దామరవంచ గురుకులంలో అస్వస్థకు గురైన మరో విద్యార్థి వరుణ్ తేజ్

**-ఇంత జరిగిన విద్యార్థు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వరా?**

**-దిగ్భ్రాంతికి లోనైనా విద్యార్థి తండ్రి వీరన్న**

సదరు గురుకులం ఉద్యోగులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి?

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, దామరవంచ గురుకుల ఆశ్రమ పాఠశాలలో, శనివారం రోజు ఉదయం బానోత్ వరుణ్ తేజ్, తండ్రి వీరన్న నాయక్, 9వ తరగతి, 16 సంవత్సరాలు. పురుష తండా కొరివి మండలానికి చెందిన మరో విద్యార్థి అస్వస్థకు గురి అయినాడు. స్థానిక గూడూరు మండల సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రంలో చేర్పించి, వైద్యం చేయిస్తున్నారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ తండ్రి, వీరన్న నాయక్ భావోద్వేగంతో మాట్లాడుతూ.. ఫుడ్ పాయిజన్ సంఘటన మూడు రోజుల క్రితం జరిగితే, పరిస్థితి విషమించడంతో నేడు ప్రభుత్వ దవాఖానలో చేర్పించారని, కనీసం మాకు సమాచారం కూడా ఇవ్వలేదని, ఇంతలో జరగరానిది ఏదైనా జరుగుతే మా పరిస్థితి ఏంటని దిగ్భ్రాంతికి లోనయ్యాడు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మా పిల్లలు చదువుకొని, ప్రయోజకులు అవుతారని, మా తల్లిదండ్రుల స్థానంలో గురుకులంలోని ఉపాధ్యాయులు ఉన్నారనే నమ్మకంతోనే తల్లిదండ్రులు పంపిస్తున్నారని, పిల్లల ప్రాణాలు పణంగా పెట్టడానికి కాదని? అన్నారు. గురుకులం పాఠశాల ఉద్యోగులు ఇంత నిర్లక్ష్య ధోరణితో, విధులను నిర్వహిస్తారని గాని, తమ బాధ్యతలను విస్మరిస్తారని గాని కలలో కూడా ఊహించలేదని, కాని చివరకు జరిగిందదేనని అన్నారు.




మా పిల్లలున్న స్థానంలో, వారి పిల్లలే ఉంటే ఇదే విధంగా ఉదాసీనతో ప్రవర్తిస్తారా? అని ప్రశ్నిస్తూ!.. వీరన్న తన ఆవేదనను వ్యక్తం చేశారు. గురుకులంలో ఇంకా 20 మంది విద్యార్థులు కడుపు నొప్పితో, విరేచనాలు, వాంతులతో, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా, సమీక్షలు చేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారే తప్పా! ఏ ఒక్కరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేనే లేవని విస్మయం చెందారు. దామరంచ గురుకుల పాఠశాలలలో ఇలాంటి సంఘటనలు మళ్లీ, మళ్లీ పునరావృతం కాకుండా, కట్టుదిట్టమైన కార్యాచరణకు రూపం దాల్చి, నిర్లక్ష్యం వహించే ఉద్యోగులు, అధికారులపై చర్యలను ఉపక్రమించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని, బానోత్ వరుణ్ తేజ్ తండ్రి వీరన్న నాయక్ కోరారు.

# వైజాగ్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 08) ఏడవ తారీఖు నాడు రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థి టి వసంత్ (6 తరగతి) రెండవ స్థానం పొందిన రజిత పథకము మరియు అభినందన పత్రం అందుకున్నాడు. దానిలో రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాల



సీఈవో పొలసాని నితిన్ రావు హర్షం వ్యక్తం చేశారు. మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వీణా దరి, వైస్ ప్రిన్సిపాల్ మంజుల వసంత్ కి అభినందనలు తెలిపారు. ఇలాగే విద్యార్థి విద్యార్థులు అందరూ పాల్గొనాలని సూచించారు

# బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం...

**-ఫిబ్రవరి 10న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహాధర్నా ను విజయవంతం చేయండి**
**-మా లోతు బాలు నాయక్,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యాపేట**




మఠంపల్లి, ఫిబ్రవరి 8,(తెలంగాణ పత్రిక) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ప్రాధాన్యత గల ప్రజా రంగాలను సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నా కార్యక్రమంలో సూర్యాపేట.జిల్లా లోని కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థులు యువకులు మహిళలు సామాజిక సంఘాల ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాలోతుబాలు నాయక్ పిలుపునిచ్చారు.శనివారం మఠంపల్లి.మండల కేంద్రంలోఆయన మాట్లాడుతూ ఆదాని అంబానీలకు అనుకూలంగా పూర్తిగా పేదలు, కార్మికులు, రైతులు, కూలీల వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు కేంద్రం ప్రవేశపెట్టిన 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలకు కోత విధించారు అని విమర్శించారు ఎరువుల రాయితీలలో 16 వేల 900 కోట్లు ఆహార భద్రత రాయితీలలో 14454 కోట్లు గ్రామీణ ప్రాంతాల విద్యుత్ లో 9910 కోట్లు గ్రామీణ అభివృద్ధి రైతులలో 50వేల 50 518 కోట్లు ప్రధాని ఆవాస యోజన గృహ నిర్మాణ పథకంలో 293 కోట్లు పట్టణాభివృద్ధిలో నాలుగు 4 835 కోట్లు ఉపాధి హామీ పథకంలో 30 కోట్ల మంది పనిచేస్తున్నారని వారికి 15 కోట్ల జాబ్ కార్డులు ఉన్నాయని రెండు లక్షల 50 కోట్ల నిధులు అవసరం ఉండగా కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు.

# మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండి

**-ఈనెల 9న వేములవాడలో మహాసభ**



వేములవాడ, ఫిబ్రవరి 08,(తెలంగాణ పత్రిక)తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు.వేములవాడ పట్టణంలోని ఆహా ఫుడ్ కోర్టు మీటింగ్ హాల్ లో కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొలిపాక నర్సయ్య, జితేందర్ రవు, ఒరగంటి విష్ణు, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, ప్రదీప్, సంటి రాజేందర్, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, బండి హరీష్ ,షోయబ్, శ్యామ్, నయీం, సాయి కుమార్, బాలాజీ, సాయి, సంతు, స్వామి, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్, నాగరాజు, గంగాధర్ లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నాటు బాంబుల కలకలం ...

**-ఒకరి అరెస్ట్..రిమాండ్**



సిరిసిల్ల ,ఫిబ్రవరి08,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గురుక యెల్లయ్య అనే వ్యక్తి కి చెందిన ట్రాక్టర్ ను పేల్చి నష్టం చేయాలని కుట్ర చేశారని ఫిర్యాదు చేయగా నిందితుడు అదే గ్రామానికి చెందిన మానుక మహిపాల్ఏమహేష్ యాదవ్ నుఅరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన పోలీసులు నిందితుడి నుండి నాటు బాంబు స్వాధీనం చేసుకున్న పోలీసులుపోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి, విస్తృత తనిఖీలు చేపట్టి, నాటు బాంబులను అరికట్టి వన్యప్రాణులను, జంతువులను కాపాడాలని కోరుతున్న మండల ప్రజలు.

# సృజనాత్మక నిలయాలు ప్రభుత్వ పాఠశాలలు.





పాలకుర్తి ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజ్ఞోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం జరుగుతుంది. శనివారం పాలకుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజ్ఞోత్సవ కార్యక్రమం లో మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుండి సుమారు 425 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించి వారి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎందులోనూ తీసిపోరని, మట్టిలో మాణిక్యాలను మెరుగుపెడితే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. ప్రభుత్వ విద్యార్థులు అన్ని రకాల కార్యక్రమాలలో ముందుండి మంచి ప్రతిభను కనబరుస్తూ మంచి ఫలితాలను పొందుతూ జనగామ జిల్లాకే మంచి పేరు తెస్తున్నట్టు తెలిపారు. జిల్లా అకాడమిక్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలతో పాటు కృతమేళాలు, ప్రజ్ఞోత్సవ కార్యక్రమం వృత్తిపర విద్యాబోధన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రత్యేకమైన ఆకర్షణతో పాటు స్వీయ అనుభవాన్ని పొందిన గుర్తులతో విద్యను పొందుతారని తెలిపారు. మండల స్థాయి కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నందుకు మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పాటల పోటీలు, గ్రూప్ డాన్సులు, మ్యాథమెటిక్స్ క్విజ్,స్కిట్, స్టోరీ టెల్లింగ్, రీడింగ్, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రోత్సాహక బహుమతులను అందించడమైనది .ఈ కార్యక్రమంలో వివిధ మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సెక్రటరీలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యా వనరుల కేంద్రం సిబ్బంది రమేష్ శైలజ శోభారాణి సంధ్యారాణి ఇమ్మడి అశోక్ శేషగిరిరావు శ్రీనివాస్ సూర్య ప్రకాష్ రమేష్ వెంకటేశ్వర్లు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన సి.ఐ.



పాలకుర్తి ఫిబ్రవరి 08 ( తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైనటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాటు చేయబోయే పోలీస్ బందోబస్తు గురించి పాలకుర్తి సీఐ జి. మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, కొడకండ్ల ఎస్సై రాజు, ప్రొబేషనరీ ఎస్సై రాజేందర్ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య తో కలిసి మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాటు చేయబోయే పోలీసు బందోబస్తు మరియు వాహనాల పార్కింగ్ గురించి జాతర పరిసరాలను మరియు పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సోమిరెడ్డి, రాజ్ కుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు..

# పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి





**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**
**-వంటగది,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**
**-చిన్న బోనాల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం తనిఖీ**

సిరిసిల్ల, ఫిబ్రవరి08,(తెలంగాణ పత్రిక)పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహం ఆవరణను పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్, స్టోర్ రూంకు వెళ్లి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతుండగా, వెళ్లి పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తి అయిందని ప్రిన్సిపాల్ ను ఆరా తీశారు. ఇప్పటికే పూర్తి అయిందని, ప్రస్తుతం రివిజన్ చేయిస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ థెరిసా తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా సిద్ధం చేయాలని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గెలుపుతో పాలకుర్తి భాజపా శ్రేణుల సంబురాలు



పాలకుర్తి ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):దేశ రాజధాని ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీ దాదాపు 50 శాసనసభ స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో బాణసంచా పెంచి స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరించాలని అక్షరాస్యత అధికంగా గలిగిన ఢిల్లీ ప్రజలు భాజపాను ఆదరించడం చూస్తుంటే దేశ ప్రజలలో కూడా మార్పు మొదలైందని సూచక అనే అదేవిధంగా కాంగ్రెస్ జీరో స్థానాలకు పరిమితం కావడం చూస్తుంటే రానున్న ఎన్నికలు అన్నింటిలో కూడా భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేయడం తథ్యమని జోష్యం చెప్పారు అదేవిధంగా వచ్చే తెలంగాణ ఎన్నికలలో కూడా భాజపా ధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ ,దుంపల సంపత్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్ ,మండల ఉపాధ్యక్షులు రాజు, మండల కార్యదర్శి ఘనగాని రాజు, బీజేవైఎం జిల్లా నాయకులు రాణా ప్రతాప్, పూజారి మహేష్,ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు మామిండ్ల వెంకన్న,దళిత మోర్చా మండల అధ్యక్షులు యాదగిరి ,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు రవి, బిజెవ్ఎం మండల అధ్యక్షులు గోనె అమరేందర్, తండా వినయ్,శంకర్, సుధాకర్ ,రాజు , యాకన్న , ముకుందం ,పిట్టల సైదులు, కర్ణాకర్, గాదరి అనిల్, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఘనంగా మహాకాళి బోనాలు





**-రెడ్డి సేవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాకాళి అమ్మవారి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం రోజున ఉదయం పోచమ్మ సాయంత్రం మహాకాళి అమ్మవారికి రెడ్డి కుల బాంధవులు పెద్ద ఎత్తున బోనాలు తీశారు బుధవారం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు నేడు చివరి ఘట్టంగా అమ్మవారికి బోనాలు కార్యక్రమం నిర్వహించారు నాలుగు రోజులుగా పెద్ద ఎత్తున రెడ్డి సేవ సంక్షేమ కుల బాంధవుల తోపాటు వివిధ కుల బాంధవులు కూడా అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం కోసం మొక్కులు మొక్కుకొని వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు గంభీరావుపేట మండలంలోనే ఒక పండగ వాతావరణం సంతరించుకుంది ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి సహకరించిన రెడ్డి సేవా సంక్షేమ కుల బంధువులతో పాటు వివిధ కుల బాంధవులకు రెడ్డి సేవా సంక్షేమ సంఘం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కేజ్రీ'పరాజయం,'రాహుల్'కు గాడిద గుడ్డు..

**-ఢిల్లీ ఘన విజయం పై బిజెపి నాయకులు.**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 8: ఢిల్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ప్రజలు ఆప్ కేజ్రీవాల్ ఘోర పరాజయాన్ని,కాంగ్రెస్ రాహుల్ గాంధీకి గాడిద గుడ్డు ఇచ్చారని బిజెపి మండల అధ్యక్షులు పంజాల దేవరాజు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాని ప్రభాకర్ రెడ్డి అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో కమలదళం విజయం పై మండల బిజెపి హర్షం వ్యక్తం చేసింది.మీడియాతో శనివారం వారు మాట్లాడుతూ..మినీ ఇండియా ఢిల్లీ ఆప్ నేత కేజ్రీ వాల్ మోసాలను భరించలేకపోయిందని,అందుకే అవినీతి చీపిరిని ఊడ్చి పారేసి,బిజెపికి జై కొట్టారన్నారు.లిక్కర్ స్కామ్ లో జైలుకెళ్లిన మాజీ ముఖ్య,ఉపముఖ్యమంత్రిలు అరవింద్ కేజ్రీవాల్ మనోజ్ సిసోడియా లను ఘోరంగా ఓడించారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడాగెలుచుకోకుండా ఉనికిని కోల్పోతోందని దుయ్యబట్టారు.అవినీతి రహిత పాలనాదక్ష ప్రధాని మోడీ జనాకర్షణతో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డా. పోలె పల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు విజేందర్ పాల్గొన్నారు.

# దళితుల జ్యోతిక జోలికొస్తే సహించేది లేదు

**- దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8.దళిత జాతి జోలికొస్తే సహించేది లేదనీ దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ అన్నారు. బిబిపేట్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో ఒక దేవుని ఆలయం లో గ్రామంలోని కొందరు ఆలయ ఆవరణంలో బజన చేస్తుండగా అక్కడ కొందరు మాలా, మాదిగ వ్యక్తులు భక్తి పాటలు వాడుతుండగా అక్కడున్న అగ్రవర్ణానికి చెందిన ఒకరు మీరు తక్కువ కులం వారు కాబట్టి గుడిలోకి రావద్దని అక్కడనుండి పంపించి వేయడం పై గ్రామంలో నీ అన్ని దళిత సంఘాలు కలిసి గ్రామ పెద్దలతో మాట్లాడి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని నిర్ణయించి గ్రామంలోని అందరితో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు దాటిన దేశంలో ఇంకా కులదీక్ష జరుగుతుందని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా మానవత్వంతో డాక్టర్ బాబాసాహెబ్ చెప్పిన విధంగా మనం మనుషులమని ఆలోచించి మనలో మానవత్వం ఉండాలని కోరారు. ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మళ్ళీ ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరుగుతే ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుందన్నారు.

# అభాగ్యులకు అండగా “మఠం భిక్షపతి

**-తల్లి తండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆపన్న హస్తం..**

**తక్షణ ఆర్థిక సహాయం కింద నగదు అందజేత..**

**పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చిన తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి..**



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08రెక్కాడితే గాని డొక్కాడని పేదరికం. తల దాచుకోవడానికి ఇల్లు లేదు. బతకడానికి గుంట భూమి లేదు.అలాంటి కుటుంబంపై దయలేని విధి పగబట్టింది. తల్లిదండ్రులను దూరం చూసి ఇద్దరు బాలికలను అనాథలను చేసింది. ఏడేండ్ల కింద తండ్రిని దూరం చేయగా నిన్నటి వరకు అన్నం పెట్టిన అన్ని తానై చూసుకున్న అమ్మ దూరమైంది. తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో దిక్కులేని అభాగ్యులుగా ఆ బాలికలు మిగిలిపోయారు.ఈ విషయం తెలిసి తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి చలించి పోయారు. ముక్కుపచ్చలారని ఇద్దరు బాలికలు అనాథలుగా మిగిలిపోవడంతో అండగా నిలిచారు.సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండలం కేరూర్ గ్రామానికి చెందిన బూరగల్ల సామెల్, భూదెమ్మ లకు భాగ్య (11), భార్గవి (8) ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అయితే ఏడేళ్ల క్రితం తండ్రి బూరగల్ల సామెల్ అనారోగ్యంతో కన్నుమూశాడు. అప్పటినుంచి ఇద్దరు బాలికల పోషణ తల్లి భూదేమ్మ చూసుకుంటుంది. ఉండడానికి ఇల్లు, బ్రతకడానికి భూమి లేకపోవడంతో చిన్న గుడిసె లో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తూ పిల్లలని పోషిస్తుంది. అయితే విధి ఆడిన వింత నాటకంలో తల్లి బూదెమ్మ సైతం అనారోగ్యంతో కన్నుమూసింది.తల్లిదండ్రులిద్దరూ దూరం కావడంతో అనాథలుగా మిగిలి రోదిస్తున్న విషయం తెలుసుకున్న మఠం భిక్షపతి ఇద్దరి పిల్లలకు నేనున్నా అంటూ ఆపన్న హస్తం అందించారు.శనివారం గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న బిక్షపతి కేరూర్ గ్రామానికి వెళ్లి పిల్లల్నిద్దరిని పరామర్శించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద కొంత నగదును అందజేశారు. ఆ పిల్లల బాగోగులు చూడడానికి ఎవరూ లేకపోవడంతో పిల్లలకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చారు. ఇకనుంచి వారి చదువులకయ్యే ఖర్చు బాధ్యతను తానే తీసుకుంటానని బాసటగా నిలిచారు. కనీసం ఉండడానికి ఇల్లు లేకపోవడంతో చలించిపోయిన ఆయన తన మిత్రుల సహకారంతో వారికి వసతి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులను ఇద్దరిని చిన్నతనంలో దూరం చేసుకోవడం చాలా బాధాకరమని ఇలాంటి అభాగ్యులకు దాతలు అండగా నిలబడి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వినోద్ గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, వీరన్న గౌడ్, శ్రీను, కుమార్, మానయ్య, మల్లేశం, గోపాల్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# మానవ శక్తిని మించింది లేదు... ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ కామెంట్

**- ఢిల్లీ బరిలో బీజేపీ విక్టరీ**

**- సంతోషం వ్యక్తం చేసిన మోదీ**

**- ఢిల్లీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడతామని హామీ**

**- గర్వించేలా చేశారంటూ బీజేపీకి కార్యకర్తలకు కితాబు**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం దిశగా సాగుతోంది. 27 ఏళ్లుగా ఢిల్లీ పీఠం కోసం ఎదురుచూస్తున్న బీజేపీ... ఈసారి అనుకున్నది సాధిస్తోంది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించడం ద్వారా కాషాయదళం ఢిల్లీ గద్దెనెక్కబోతోంది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. మానవశక్తిని మించింది లేదు అంటూ బీజేపీ శ్రేణుల కృషిని కొనియాడారు. అభివృద్ధి గెలిచింది... సుపరిపాలన నెగ్గింది అంటూ ట్వీట్ చేశారు. “బీజేపీకి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ సోదర సోదరీమణులందరికీ అభివందనాలు, శుభాకాంక్షలు. ఎనలేని ఆశీస్సులు, అపారమైన ప్రేమ అందించిన మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి ఢిల్లీ సమగ్రాభివృద్ధికి పాటుపడతాం. ఏ ఒక్క అంశాన్ని కూడా విస్మరించకుండా ఢిల్లీ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచే కార్యక్రమంలో ఢిల్లీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని హామీ ఇస్తున్నాను. ఇంతటి భారీ ప్రజా తీర్పుకు బీజేపీ కార్యకర్తలే కారణం. నా బీజేపీ కార్యకర్తలు రేయింబవళ్లు తీవ్రంగా శ్రమించి ఈ విజయం అందించడం పట్ల గర్విస్తున్నాను. ఇప్పుడు ఢిల్లీ ప్రజలకు సేవ చేసేందుకు మరింత దృఢంగా అంకితమవుతాం” అని ప్రధాని మోదీ తన ట్వీట్ లో వివరించారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు మిగిలింది: హరీశ్ రావు

**- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హవా**

**- రెండో స్థానంలో ఆప్**

**- కనీసం బోణీ కొట్టని కాంగ్రెస్**

**- ఈ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ పాత్ర అమోఘం అంటూ హరీశ్ ట్వీట్**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. కాంగ్రెస్ కనీసం ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి లేకపోవడం పట్ల ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు మిగిలిందంటూ ఎద్దేవా చేశారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ... ఈ ఘోర పరాజయాల్లో రాహుల్, రేవంత్ రెడ్డిల పాత్ర అమోఘం అంటూ ట్వీట్ చేశారు. “ఇక్కడ (తెలంగాణ) హామీలు అమలు చేయకుండా... ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన మీకు ఓట్లు పడతాయా? మీ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైంది. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన బెడిసికొట్టింది. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణనను మళ్లీ నిర్వహించండి. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడండి. 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసి అప్పుడు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారం చేసుకోండి రేవంత్ రెడ్డి గారూ! లేదంటే... మీరు ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారు” అంటూ హరీశ్ రావు తన ట్వీట్ లో పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటివరకు ఉన్న సమాచారం మేరకు... బీజేపీ 23 స్థానాల్లో గెలిచి మరో 28 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ 11 చోట్ల గెలిచి మరో 8 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది.

# ఢిల్లీ ఫలితాల ట్రెండ్ పై కేటీఆర్ సెటైర్...

**- బీజేపీని మరోసారి గెలిపించారంటూ రాహుల్ గాంధీని ఎద్దేవా చేసిన బీఆర్ఎస్ నేత**

**- పాత వీడియోను పంచుకున్న కేటీఆర్.. వైరల్ గా మారిన ట్వీట్**

**అంతకంతకు పెరుగుతున్న బీజేపీ ఆధిక్యం**

**- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తోంది.**

విజయం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఎద్దేవా చేస్తూ పోస్టు పెట్టారు. ‘బీజేపీని మరోసారి గెలిపిస్తున్నందుకు రాహుల్ గాంధీకి అభినందనలు’ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి 2024 లో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను కేటీఆర్ జతచేశారు. దేశంలో మోదీకి అత్యంత నమ్మకమైన కార్యకర్త ఎవరైనా ఉన్నారంటే అది రాహుల్ గాంధీనే అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించడం ఈ వీడియోలో కనిపిస్తోంది. మోదీని, బీజేపీని అడ్డుకోవడం రాహుల్ వల్ల కాదని తాను గతంలోనే చెప్పానంటూ కేటీఆర్ ఈ వీడియోను షేర్ చేశారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రస్తుతం బీజేపీ 42 స్థానాల్లో లీడ్ లో కొనసాగుతోంది. అధికార పార్టీ ఆప్ 27 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ప్రారంభంలో బాద్లీ నియోజకవర్గంలో లీడ్ లో ఉన్న కాంగ్రెస్ ప్రస్తుతం అక్కడ కూడా వెనుకంజలో ఉంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవడంపై ఆ పార్టీ వర్గాల్లోనూ సందేహం నెలకొంది.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, ఫిబ్రవరి 8(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పాల్గొన్న దంపతులు భాస్కర్ చిన్ని శ్రీనివాస్ స్రవంతి, కట్టె మూర్తి సాయి కృష్ణ మణికంఠ, రాయప్రోలు అచ్చుతా రామశర్మ సువర్చల, పందిరి అభిషేక్ కుమార్, కంబాల లక్ష్మి వారలు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ బోనాల జాతరకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన మేదరి సంఘ సభ్యులు



ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి జగిత్యాల పట్టణంలో శంకులపల్లిఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీకాలేజీ దగ్గర గల నల్ల పోచమ్మ బోనాల జాతరకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల పట్టణ మహేంద్ర మేదరి సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో నాయకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో గిరిజనులకు ఒరిగేదేమిటి...

బడ్జెట్‌కి ముందు వెలువరించే ఆర్థిక సర్వే ప్రకారంగా వివిధ తరగతులకు లబ్ధి జరిగేలా బడ్జెట్ రూపొందించవలసిన అవసరం ఉంది. ఆదివాసీ విద్య, వైద్యం విషయమై నిర్లక్ష్యం జరిగిందని ఆర్థిక సర్వే తెలిపింది. దీనికి అనుగుణంగా కాకుండా వివిధ వర్గాలకు అన్యాయం చేసేలా ముఖ్యంగా ఆదివాసులపై మరింత దోపిడీ పెంచేవిధంగా, ఆదివాసీ ప్రాంత వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల అభివృద్ధికి నిధులు కోత పెట్టారు.రూ.50,65,345 కోట్ల బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఏమాత్రం కేటాయింపులు జరిగాయో చూద్దాం. దేశ గిరిజన జనాభా సుమారు 8.8 కోట్లు. జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు 8.6 శాతం అంటే రూ. 5,88,993 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం ఈ ఏడాది రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు ఈ ఏడాది కేవలం రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతులకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారు.ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.440 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.313 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.2432 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏ మాత్రం సరిపోదు.రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్‌గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గం. దీనికి గతేడాది రూ. 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రలో గిరిజన యూనివర్సిటీలు మంజూరు చేసి పదేళ్లు దాటినా అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను కేంద్రం మోసం చేసింది. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్‌ప్లాన్‌ను సైతం రద్దు చేసింది.ఆదివాసీలకు ఉపాధి వంటి రంగాల్లో కీలకమైన స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరం. ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు పొందేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. చేసిన కొద్దిపాటి కేటాయింపు సైతం డేటా సెంటర్లకు లాభాలు కల్గించేలా ఉంది. ఈ రంగానికి బడ్జెట్‌లో రూ.317 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాది రూ.470 కోట్లు కేటాయించారు. అంటే పోయిన సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో కోత విధించారన్నమాట.గిరిజనుల్లో పారిశ్రామిక వ్యాపార అవకాశాలు పొందే విధంగా కేటాయింపులు లేవు. గతేడాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు చూసినప్పుడు గతేడాది రూ.10,881 కోట్లు ఈ ఏడాది రూ.2116 కోట్లు నిధులు మాత్రమే కేటాయించారు. ఆ నిధుల కేటాయింపు కూడా కార్పొరేట్ సంస్థల ఖాతాలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పోతుంది.గిరిజన శాఖల నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తున్నది. ఉదాహరణకు గత ఏడాది రూ.16,300 కోట్లు నిధులను హైవే రోడ్లకు కేటాయించారు. ఇదిలా వుండగా ఆదివాసుల గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు లేని కారణంగా రోజూ డోలీ మోతలే కనిపిస్తాయి. పైగా కేటాయించిన నిధులను కూడా ఖర్చు చెయ్యడం లేదు.బడ్జెట్ కేటాయింపులలో ఆదివాసీలకు ఉపాధి భరోసా ఇవ్వలేదు. బడ్జెట్ కేటాయింపులో కేవలం రూ.2 వేల కోట్ల నిధులు చూపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకాలు లేవు. బ్యాక్‌లాగ్ పోస్టుల ఊసే లేదు. వలసల నివారణకు చర్యలు లేవు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై ఎటువంటి నిధులూ కేటాయించలేదు. 2021-22 కేంద్ర బడ్జెట్‌లో రూ.155 కోట్ల నిధులు కేటాయించిన తర్వాత ఇప్పటి వరకూ రూపాయి కేటాయించలేదు.గత ఏడాది ఆర్టికల్ 275(1) ప్రకారం రూ.1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు లేవు. ఈ నిధులు ఎక్కువగా ఆదివాసీ ప్రాంతంలో సంక్షేమం కోసం ఖర్చు చేస్తుంది. ఐటిడిఏలో ఈ నిధులతోనే గతంలో సంక్షేమ పథకాలకు కొంత సహాయం అందేది. ఇప్పుడు నిధులు లేక ఐటిడిఏలు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి.

# పేదరికాన్ని కాదు పేదల్ని నిర్మూలించే బడ్జెట్

నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది. గతంతో పోల్చుకుంటే మన బడ్జెట్ సైజు ఐదు శాతం పెరిగింది. ప్రతి పద్దుకూ ఐదు శాతం కేటాయింపులు పెరిగితే.. పోయినసారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలకు కేటాయింపు ఎలా ఉందనేది చూడాలి. వారిని అడ్రెస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపయోగం. ఎంత గొప్ప పదాలు ఉపయోగించినా ప్రయోజనం లేదు.ఉపాధి హామీకి గత బడ్జెట్లో రూ.86 వేల కోట్లు ఇచ్చారు. సవరించిన దాంట్లో 86 వేల కోట్లే. ఇప్పుడు కూడా 86 వేల కోట్ల రూపాయలే. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ.90 వేల కోట్లు ఇవ్వాలి. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఉపాధి హామీ అంటే ఏమిటి? మోడీ దృష్టిలో ఉపాధి అంటే అంబానీ, అదానీ, కార్పొరేట్లకు ఉపాధి కల్పించడం.పేదరికాన్ని నిర్మూలించాలంటే ఆహార భద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలి. 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత మీద ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో రూ.2.70 లక్షల కోట్లు ఇచ్చారు. మోడీ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ తగ్గిస్తూ పోయినేడాది రూ.2.03 లక్షల కోట్లకు కుదించింది. సవరించిన అంచనాల్లో రూ.1.97 లక్షల కోట్లకు కుదించారు. ఇక అంతకంటే ఎక్కువ కేటాయించ లేనని మోడీ సర్కార్ చెప్పేసింది. ఇప్పుడు రూ.2.04 లక్షల కోట్లు ఇచ్చేస్తున్నాం అని ప్రకటించింది. పేదరికం లేని భారతాన్ని ఎలా సృష్టిస్తారు?దేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. పోయిన సంవత్సరం గ్రామాలకు రూ.2.60 లక్షల కోట్లు కేటాయించింది. ఖర్చు పెట్టింది 1.90 లక్షల కోట్ల రూపాయలే. అంటే, రూ.75 వేల కోట్లను గ్రామాల అభివృద్ధికి ఇక ఖర్చు పెట్టలేమని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కారు తెగించి చెప్పింది. వ్యాధులకు ప్రధాన కారణం తాగు నీరు శుభ్రంగా లేకపోవడం, సరైన ఆహారం అందకపోవడమేనని ఐక్యరాజ్యసమితి ఘోషిస్తున్నది. పోయిన సంవత్సరం జల్ జీవన్ (రక్షిత తాగునీటి జలాల కోసం)కు రూ.70 వేల కోట్లు కేటాయించి%ూ%దాన్ని రూ.22 వేల కోట్లకు సవరించారు. 70 శాతం నిధులనే జల్ జీవన్‌కు వాడారు. ఇప్పుడు రూ.65 వేల కోట్లు కేటాయి స్తున్నట్టు గొప్పగా చెప్పింది. పోయిన సారే ఖర్చు పెట్టలేదు. ఈసారి ఏం ఖర్చు పెడుతుంది?ఇంకా విచిత్రమైన, ఆందోళనకరమైన అంశాలేమిటంటే రైతులకు అత్యంత ముఖ్యమైనది యూరియా. పోయిన బడ్జెట్‌లో యూరియాకు రూ.1.19 లక్షల కోట్లు కేటాయించి రూ.1.18 లక్షల కోట్లను ఖర్చు చేసింది. ఇప్పుడు 1.18 లక్షల కోట్ల రూపాయలనే ప్రకటించింది. వ్యవసాయానికి సరిగ్గా నిధులు ప్రకటిస్తే రైతు బతుకుతాడు. ఈ ప్రభుత్వానికి అది ఇష్టం లేదు. రైతులు బతికితే కంపెనీలు వ్యవసాయంలోకి రావు. జిడిపిలో రూ.70 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ లాంటి బహుళజాతి కంపెనీల దృష్టి పడింది. అందుకే ఫెర్టిలైజర్లకు ఇచ్చే నిధులను పెంచలేదు. రైతులు దివాళా తీస్తే కార్పొరేట్లు వ్యవసాయాన్ని కబ్జా చేయడం సులువవుతందనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తున్నది. అందుకే వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు తగ్గించిందనే విషయం తేటతెల్లం అవున్నది.మూడో అంశం..సామాజిక న్యాయం. ఎవరు కాదన్నా అవునన్నా మన దేశంలో కుల వివక్ష ఉంది. మతపరమైన దాడులు జరుగుతున్నాయి. ఇవన్నీ నిర్మూలించాలనే విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రూ.54 వేల కోట్లు కేటాయిస్తే%ూ%సిమెంట్, ఐరన్ రేటు పెరిగిన నేపథ్యంలో అవి సరిపోవని నిరసన తెలిపాం.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం లో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది భక్తులు పెద్దయెత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు అయినారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం లో ఎక్స్ ఎంఎల్ సి చెన్నడి సుధాకరావు, కోరేం సింగల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ ఎన్ రామకృష్ణ, ఎక్స్ ఎంపీటీసీ డి మమత సృజన్ రెడ్డి, నిర్వాహకులు కొమ్ముల ఆనందరెడ్డి,బీజేపీ నాయకుడు క్యాతం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో డైరక్టర్స్ పులి హన్మాండ్లు,డి. వెంకటరెడ్డి,స్వామిరెడ్డి ఏ, సంబు ఇలేందర్, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## ఫణిగిరి సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**- 12న సీతారాముల కళ్యానోత్సవం**

**వార్షికోత్సవ ముఖ్య కార్యక్రమాలు...**
- **8న వార్షిక ఉత్సవాలు ప్రారంభం**
- **9న ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, పల్లకి సేవ**
- **10న ఉత్సవమూర్తులకు పరమపదోత్సవం**
- **11న స్వామివారు పెండ్లి కుమారుడిగా అలంకరణ గట్టు వద్దకు వేంచేయుట**
- **12న ఉత్సవమూర్తులకు ఎదుర్కోలు, కల్యాణోత్సవం**
- **13న హెూమం, బలిహరణ పూజలు**
- **14న చక్రవర్తి దోపు ఉత్సవం**
- **15న పట్టణ పురవీధులలో వాహనాలపై ఉత్సవమూర్తుల ఊరేగింపు**
- **16న టీటీడీ వారిచే హరికథ గానం, సంకీర్తణలు, పవళింపు సేవ**





హుజూర్ నగర్ రూరల్,ఫిబ్రవరి8,(కంచర్ల శ్రీనివాస రెడ్డి) (తెలంగాణ పత్రిక) హుజూర్ నగర్ పట్టణానికి 4కి కి.మీ. సమీపంలో ఫణిగిరి గట్టుపై కొండ గుహల్లో సుమారు 1100 వందల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో స్వయం వ్యక్తంగా వెలిసి నాటి నుండి నేటి వరకు భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఫణిగిరి సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రసిద్ధి చెందినది. శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు నేటి నుండి మొదలై 16 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫణిగిరి గుట్ట వద్ద దేవాలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లు, బారికేట్స్, టెంట్లు, ప్రసాద వితరణ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, 13న గట్టు వద్ద రామలక్ష్మీపురం కొప్పుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు జాతి కోడెల బల ప్రదర్శన, ఎద్దుల పందెములు, భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9 132 %ఖు% చిన్న శంకరంపేట ఎస్ ఎస్ లో ఉదయం 11 గంటలకు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సమ్మర్ ఆక్షన్ ప్లాన్ వర్క్స్ లో భాగంగా లైన్ వర్క్స్ జరుగుకారణంగా చిన్న శంకరంపేట పరిధిలో సూరారం దరిపల్లి శంకరంపేట మడోర్ శాలిపేట్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుందని ట్రాన్స్కో ఏడిఈ మోహన్ బాబు ఏ ఈ దినకర్ గారు తెలియజేయడం జరిగింది కాబట్టి ప్రజలు టీజీఎస్పీడీసీఎల్ డిపార్ట్మెంట్ కి సహకరించగలరని కోరారు

## మీనీ ట్యాంక్ బండ్ పారిశుద్ధ పనుల విషయమై ఎమ్మెల్యే ను కోరిక అధ్యక్షులు బండి సదానందం

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 0 8 (తెలంగాణ పత్రిక) చెన్నూరు ఎమ్మెల్యే వెంకటస్వామి ని వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు బండి సదానందం మినీ ట్యాంక్ బండ్ పారిశుద్ధ పనుల విషయమై కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మందమర్రి కమిషనర్ ని పనుల విషయంలో ఆదేశించినారు కమిషనర్ రెండు జెసిబి లు రెండు ట్రాక్టర్లతో 30 మంది పారిశుద్ధ కార్మికులతో మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించినారు ఇట్టి విషయంపై వాకర్స్ అందరూ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపాల్ కమిషనర్ మరియు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి సదానందం మరియు వాకర్స్ అందరూ పాల్గొన్నారు



## ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో... కేటీఆర్‌కు మంత్రి కొండా సురేఖ కౌంటర్



**- కేటీఆర్ నుండి అలాంటి ప్రకటన ఆశ్చర్యాన్ని కలిగించిందన్న మంత్రి**
**- మీ మోదీ అంకుల్ గెలుపులో మీ సోదరి కీలక పాత్ర పోషించిందని ఎద్దేవా**
**- నెక్ట్స్ టైమ్ బెటర్ లక్ అంటూ కేటీఆర్‌కు చురక**
**- మీ మోదీ అంకుల్ గెలుపులో కీలక పాత్ర పోషించిన మీ సోదరి**

కవితను అభినందించాలని మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో బీజేపీ గెలిచిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీయేనని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు.కేటీఆర్ నుండి ఇలాంటి ప్రకటన తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 2019, 2024 లోక్ సభ ఎన్నికలలో కరీంనగర్ నుండి బీజేపీ గెలిచిందన్నారు. అలాగే మీ సోదరి కవిత నిజామాబాద్ లోక్ సభ స్థానం నుండి ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ విషయాలను గుర్తుంచుకొని మాట్లాడాలన్నారు. మీ మోదీ అంకుల్ గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు మీ సోదరిని అభినందించాలని మద్యం కేసును ఉద్దేశించి కౌంటర్ ఇచ్చారు.రాజ్యాంగానికి మించిన వారు ఎవరూ లేరని లోక్ సభ ఎన్నికల ఫలితాల ద్వారా మోదీకి అర్థమయ్యేలా రాహుల్ గాంధీ చేశారని పేర్కొన్నారు. వారి నాయకత్వం మీ కుటుంబానికి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని పదవిని కట్టబెట్టేందుకు సహాయపడిందన్నారు. అయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సున్నాతో తుడిచిపెట్టుకుపోయిందని విమర్శించారు.రాహుల్ గాంధీ ప్రభావాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేయవద్దని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా వెనుకాడుతోందని చురక అంటించారు. నిజంగా అర్హులైన వారిని అభినందించడం మరిచిపోవద్దని, కనీసం నెక్ట్స్ టైమ్ బెటర్ లక్ అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## మానవత్వం చాటుకున్న మల్లాపూర్ అధికారులు



మల్లాపూర్ ఫిబ్రవరి 8 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు మెసెంజర్ గా పనిచేస్తున్న రవీందర్ స్పృహ తప్పి కింద పడటం వలన గాయపడినారు. వారి ఇంటికి వెళ్లి మండల విద్యాధికారి శ్రీ. కె దామోదర్ రెడ్డి , మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పరామర్శించటం జరిగినది. వీరికి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం, మల్లాపూర్ తరపున 5000/- సహాయం చేసి తొందరగా కోలుకోవాలని ఆశించటం జరిగినది.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి**

మల్లాపూర్ ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలోని వివిధ గ్రామాల్లో పర్యటించిహెూబోయే స్థానిక ఎలక్షన్ దృష్ట్యాహెూబిజెపి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు మరియు కార్యకర్తలను కలిసి రాబోయే స్థానిక ఎలక్షన్లో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలనిహెూబీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలనీ గ్రామాలలో ప్రతి ఇంటహెూబిజెపి సంక్షేమ పథకాలను గడపగడపన వివరిస్తూ స్థానిక ఎలక్షన్లో అభ్యర్థిని గెలిపించుకునే దిశగా పనిచేయాలని కోరారు. వీరి వెంట మండల బిజెపి కార్యకర్తలు నాయకులు యువకులు పాల్గొన్నారు



## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉంది: కేటీఆర్



రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) అనుకూలమైన వాతావరణం ఉందని, ముఖ్యమంత్రిగా కె. చంద్రశేఖర రావు తిరిగి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పది, పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వికారాబాద్‌లో ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీలోని వారంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, అలా చేయని పక్షంలో నష్టపోయేది మనమేనని ఆయన అన్నారు. లేకుంటే మనమే నష్టపోతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు.

## భీమారం మండలంలో బిజెపి నాయకుల సంబరాలు





భీమారం ఫిబ్రవరి 8(తెలంగాణ పత్రిక ): ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఫలితాల్లో బిజెపి పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా భీమారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ ఆధ్వర్యంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు చేసుకొని మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా భీమారం బి జె పి అధ్యక్షులు శెంకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఆదర్శంగా ఉందని ఢిల్లీ ప్రజలు గొప్ప విజయాన్ని అందించడం జరిగింది అదేవిధంగా మిగతా రాష్ట్రాల్లో కూడా ఇదే విధమైన గెలుపును సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొమ్ము దుషాంత్ యాదవ్, బీసీ మోర్చ అధ్యక్షులు ఆవిడపు సురేష్ , ఎస్ సి, మోర్చ అధ్యక్షులు సెగ్గెం మల్లేష్, బూత్ అధ్యక్షులు దుర్గం వినోద్, దాగం వెంకటేష్,బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాల నుంచి పంటలు రక్షించుకోవాలి..

**- జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న.**

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 8: పంటలను అగ్ని ప్రమాదాల నుంచి రక్షించుకోవాలని ఉద్యానవన,పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి జినుగు మరియన్న సూచించారు.మండలం లోని బంజర గ్రామ ఆయిల్ పామ్ రైతులకు అగ్ని ప్రమాదాలపై క్షేత్రస్థాయిలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా ఆయిల్ పామ్, మామిడి, సపోటా, నిమ్మ,తదితర తోటలలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నవని,బిందు సేద్య పరికరాలు సైతం కాలిపోతున్నాయని ప్రమాదాలకు గల కారణాలను, నివారణ చర్యలను తెలిపారు. తోట చుట్టూ ఫైర్ లైన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.చుట్టూ ఎలాంటి ఎండిన



మొక్కలు ఆకులు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంబందిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అయోధ్య జిల్లా మిల్కీపూర్‌లో బీజేపీ గెలుపు...

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య జిల్లా మిల్కీపూర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. సమీప సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిపై బీజేపీ అభ్యర్థి చంద్రభాన్ పాశ్వాన్ గెలుపొందారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అజిత్ ప్రసాద్‌పై 60 వేల పైచిలుకు ఓట్లతో పాశ్వాన్ విజయం సాధించారు. మిల్కీపూర్ విజయంపై ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందించారు. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఈ విజయం కేవలం ట్రైలర్ మాత్రమే అన్నారు. మొత్తం చిత్రం 2027లో వెల్లడవుతుందన్నారు. 2027 అసెంబ్లీ ఎన్నికలతో రాష్ట్రంలో సమాజ్‌వాది పార్టీ జీరో అవుతుందని జోస్యం చెప్పారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులు వితరణ..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 8: మండలంలోని చిన్న ముప్పారం కు చెందిన రాజీవ్ యూనివర్సల్ కింగ్స్ క్రికెట్ టీంకు అదే గ్రామానికి చెందిన ఆది చందు, పాశం యాకాంబ్రం లు స్పోర్ట్స్ డ్రెస్ లను శనివారం ఆ గ్రామ అంబేద్కర్ సెంటర్లో క్రీడాకారులకు అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించి ప్రతిభావంతులు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్లేయర్స్ సుమన్, సతీష్, మనోజ్, సంతోష్, రాకేష్,రాజేష్, మహేష్, సాయికృష్ణ, చందు, భరత్, ప్రవీణ్, గౌతమ్, మనోజ్, సందీప్, పండు తదితరులు పాల్గొన్నారు.

## సురమాంబ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 08:యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి లో సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవారినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కుల సోదరులు శాలువా కప్పి బీర్ల ఐలయ్య ని సత్కరించారు.

## పట్టణంలో హెలికాప్టర్ చెక్కర్లు



ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం:జగిత్యాల పట్టణంలో హెలికాప్టర్ చెక్కర్లు కొడుతుండడంతో ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. హెలికాప్టర్ భారీ శబ్దంతో పట్టణంలో అటు ఇటు చెక్కర్లు వేయడంతో పలువురు అ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించారు. పట్టణంలో ఏరియల్ సర్వేకు సంబంధించిన హెలిక్యాప్టర్ అని సమాచారం.

## సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



నల్లబెల్లి ఫీబ్రవరి 08 (తెలంగాణ పత్రిక) నారక్కపేట గ్రామానికీ చెందిన బిఆర్ ఎస్ గ్రామ పార్టీ నాయకుడు , కాదిరిక శ్రీను – రాజేశ్వరి దంపతుల కూతురు చి: తేజ శ్రీ""" సారీ ఫంక్షన్ కు హాజరైన చిన్నారిని ఆశీర్వదించిన నల్లబెల్లి మాజీ జడ్పీటీసీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్.భానోత్ సారంగపాణి మాజీ ఎంపీటీసీ ఓదెల రవి , గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు రాంబాబు , ప్రధాన కార్యదర్శి పెంట శివ , యూత్ అధ్యక్షుడు ముత్నేని చంద్ర శేఖర్ , మాజీ సొసైటి చైర్మన్ తుపాకుల ప్రసాద్ రావు , బూర్గుల రవి ,సూరబో యిన రాంబాబు , కన్నూరి రమేష్ , మిడి దొడ్డి శ్రీను ,శ్రీరాముల భిక్ష పతి ,కౌడగని రాజయ్య , లెంకాల కమలాకర్ ,దొంగరి రాంబాబు ,చిన్నారిని ఆశీర్వదించారు.

## మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపిన ఢిల్లీ. కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తానేష్ గౌడ్.

. తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 8. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంగం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తానేష్ గౌడ్, మీడియాతో మాట్లాడుతూ,ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. అవినీతితో ఢిల్లీ రాజకీయాలను కలుషితం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు.



# పది, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి

పెబ్బేరు ఫిబ్రవరి08 ( తెలంగాణ పత్రిక)పదో తరగతి,ఇంటర్ లో 100% ఉత్తీర్ణత సాధించాలని మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి అన్నారు.శనివారం పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను అడిషనల్ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ ను పరిశీలించారు.జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రతిరోజు వేకువ ఝామునే లేచి కఠినమయిన సబ్జెక్ట్ లను సాధన చేయాలని...ఉపాధ్యాయులు ఇచ్చిన ముఖ్యమైన ప్రశ్నలను సాధన చేయాలని సూచించారు. పదో తరగతి,ఇంటర్ లో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు.ప్రిన్సిపాల్ స్టాఫ్ పిల్లల అభివృద్ధికి బాటలు వేయాలని..మోడల్ స్కూల్ ఎన్ రోల్ మెంట్ ను పెంచడానికి కృషి చేయాలని సూచించారు..ఇంగ్లీష్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను



పరీక్షించారుడిప్యూటి డైరెక్టర్ దుర్గాప్రసాద్,ఎ.ఎ.ఎమ్ ఓ రవికుమార్,మండల విద్యాధికారి జయరాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేశ్ కుమార్ మరియు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అణిచివేసేలా రేవంత్ సర్కార్ కుట్ర.. రిజర్వేషన్లు అందకుండా జనాభాను తగ్గించారు..

### -అన్ని వర్గాల్లో విభజన తెచ్చేలా కుటిల ప్రయత్నాలు..- రేవంత్ సర్కార్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు..-కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి బీసీలు సిద్ధం కావాలి.. భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 08, (తెలంగాణ పత్రిక):బీసీలను అణిచేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు పన్నిందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బీసీలను తగ్గించి చూపిస్తూ రిజర్వేషన్లు అందకుండా చేసేలా రేవంత్ ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని కుట్ర పూరితంగా బీసీలను తగ్గించి ఓసీలను పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని జనం మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కుల గణన అంతా తప్పుల తడకే అని కొట్టిపారేశారు. సగం మంది ఇండ్లకు అసలు కుల గణన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అసెంబ్లీ సమావేశం పెట్టి చట్టం చేయకుండా నాన్చారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు అందకుండా, తగ్గించేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుండటం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రేవంత్



సర్కార్ పై బీసీలంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసి చూపించారని, రేవంత్ సర్కార్ మాత్రం అన్ని వర్గాలకు మొండి చూయి చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో భారాస భారీ మెజార్టీతో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు..

# తాళం వేసిన ఇంట్లో చోరీ

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 08.కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని విజయనగరం కాలనీకి చెందిన సామల తిరుపతి ఈ నెల మూడు సోమవారం అతని అత్తమ్మ హుస్నాబాద్ లో మరణించిగా ఇంటికి తాళం వేసి హుస్నాబాద్ వెళ్లి శుక్రవారం తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి కాంపౌండ్ వాల్ గేటు వేసిన తాళం అలానే ఉండగా ఇంటి తలుపుల తాళం పగలగొట్టి ఉంది.అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా హాలులో, బెడ్రూమ్లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి.బెడ్ రూమ్ లో ఉన్నా బిరువాలో గల బంగారు బ్రాస్లేట్, ఉంగరం, రెండు జతల వెండి పట్ట గోలుసులు, మరియు కొంత నగదు మొత్త%శీ% విలువ రూ:96000/- వేలు దొంగలించినట్లు సామల తిరుపతి పిర్యాదు మేరకు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తేలిపారు. ఎవరైన ఇల్లు వదిలి



వేరే ఊరికి వెళ్ళవలసి వస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లగలరని,దీని ద్వారా పోలీసులు ఆ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు కాకుండా చూడబడునని తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నాటు సారాయి కేంద్రాలపై పోలీస్ ఎక్సైజ్ ఉమ్మడి దాడులు

### 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం,10 లీటర్ల నాటుసారా స్వాదీనం, ఇద్దరిపై కేసు నమోదు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంటు వి. బి. కమలహాసన్ రెడ్డి ఆదేశాలు, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ. సుధీర్ రామ్నాథ్ కేకన్, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు, గూడూరు సీఐ. జి. సూర్య ప్రకాష్, ఎక్సైజ్ సీఐ. ఎన్ బిక్షపతి, గూడూరు ఎస్సై బి. గిరిధర్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ. ఎస్. రాజేశ్వరి ల ఆధ్వర్యంలో, గూడూరు మండలంలోని ఎర్రకుంట తండా, సురేష్ నగర్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై, ఉమ్మడిగా దాడులు చేశారు. ఈ దాడులలో 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటు సారాయిని, 30 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని, ఎర్రకుంట తండా కు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేశారు. తదానంతరం సీఐ, ఎస్సై లు, ఎర్రకుంట తండా, సురేష్ నగర్ తండా వాసులకు, నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ జి. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. నాటు సారాయి తయారు చేసిన, రవాణా చేసిన, అమ్మిన అలాగే నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన, మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని అన్నారు.

అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని, మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ దాడులలో గూడూరు సిఐ జి. సూర్య ప్రకాష్ , ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి, గూడూరు ఎస్సై బి.గిరిధర్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై ఎస్. రాజేశ్వరి, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదవారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తాం



పెగడపల్లి: అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లను, రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా మంజూరు చేస్తామని పెగడపల్లి ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మనోహర్ వెల్లడించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని శాలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభను మంగళవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలో భాగమైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకములకు అర్హులైన లబ్ధిదారుల యొక్క వివరములను గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక అధికారి చదివి వినిపించారు. జాబితాలో పేరు లేని వారి నుండికొత్తగా దరఖాస్తు లుతీసుకోవడం జరిగిందని,వీరిపైన ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని పేర్కొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి ఫీబ్రవరి 08 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామానికి చెందిన గూగులోతు జవహర్– సంధ్య కూతురు సాయిప్రియ నూతన వస్త్రలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథులుగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు

## రద్దీ పెరిగిన రింగ్ రోడ్డు



తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 8 వైరా బస్టాండు కు రెండు మార్గాలు మూసి వేయడంతో వైరా రింగ్ రోడ్డు. అధికంగా తల్లాడ నుంచి వస్తున్న వాహనాలు ట్రాఫిక్కు జామ్ కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో బస్టాండ్ కు నాలుగు మార్గాలు ఉండటం వలన ఏ రూట్ కు వెళ్లవలసిన బస్సులు ఆ రూటుకి వెళ్ళటంతో రద్దు తగ్గింది కానీ ఆ రెండు మార్గాలను మూసివేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మరల ఆ రెండు మార్గాలను గేట్లను ఎత్తివేయాలని ప్రజల కోరుతున్నారు

## తల్లాడ తహసిల్దారుగా సురేష్ కుమార్



తెలంగాణ పత్రిక ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 8 తల్లాడ నూతన తహసిల్దారుగా వి. సురేష్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ తహసిల్దార్ ఎ. వనజ నిజామాబాద్ బదిలీపై వెళ్లడంతో కూసుమంచి మండలం నుండి వి. సురేష్ కుమార్ బదిలీపై వచ్చి తల్లాడ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.

# వాయిదా వద్దు..!



కోటి విద్యలూ కూటి కోసమే అని సామెత. కానీ, ఆధునిక వృత్తి నిపుణులు భోజనాన్ని దాటవేయడం సాధారణంగా జరుగుతుండే విషయమే. కొన్నిరోజుల వరకు ఇది అంతగా ఇబ్బంది అనిపించకపోవచ్చు. కానీ, పొట్టను పస్తులు ఉంచడం దీర్ఘకాలంలో గుండెకు హాని కలిగిస్తుందని అంటున్నారు వైద్యులు. భోజనం వాయిదా వేస్తే రక్తంలో చక్కెర స్థాయులు తగ్గిపోతాయి. దీంతో ఇరిటేషన్, ఆందోళన, ఒత్తిడి లాంటి అనుభూతులు కలుగుతాయి. దీర్ఘకాలిక ఒత్తిడి అధిక రక్తపోటుకు దారితీస్తుంది. ఇది గుండెజబ్బులకు ప్రధాన కారణంగా నిలుస్తుంది. అంతేకాదు సమయానికి తినకపోవడం మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతుంది. భోజనం వాయిదా వేయడం వల్ల తర్వాత పరిమితికి మించి తినేస్తాం. అంతేకాదు అనారోగ్యకరమైన క్యాలరీలు ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు పెరగడానికి, అధిక కొలెస్ట్రాల్కు, రక్తనాళాల్లో అవరోధాలకు కారణమవుతుంది. ఇవన్నీ కూడా గుండెజబ్బుల ముప్పును పెంచుతా యి. వేళకు తినకపోతే శరీరంలో జీవక్రియలు నెమ్మదిస్తాయి. ఇది శరీరంలో కొవ్వు పేరుకోవడానికి దారితీస్తుంది. దీంతో ఊబకాయం ముప్పు, తద్వారా గుండె మీద ఒత్తిడీ పెరుగుతాయి. భోజనం మానేస్తే శరీరంలో రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయులు అకస్మాత్తుగా పడిపోతాయి. దీంతో తల తిరిగినట్టుగా, అశక్తతగా అనిపిస్తుంది. ఇది గుండె రక్తనాళాల ఆరోగ్యానికి చేటు చేస్తుంది. రక్తపోటు లయ తప్పుతుంది. దీర్ఘకాలంపాటు తిండిని వాయిదా వేయటం వల్ల శరీరంలో ఇన్సులిన్ క్రమబద్ధంగా ఉత్పత్తి కాదు. దీంతో టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది. ఇది కూడా గుండె ఆరోగ్యానికి సమస్యగా మారుతుంది. ఆచరణీయ మార్గాలు: పనిచేసే రోజుల్లో ఆహారానికి ఓ ప్రణాళిక వేసుకోవాలి. ముందే సిద్ధం చేసుకుంటే సమయానికి తింటారు. పండ్లు, గింజలు, యోగర్ట్ లాంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఆహారంలో తేలిగ్గా అరిగే ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, హోల్ గ్రెయిన్స్, కూరగాయలు తగినపాళ్లలో ఉండాలి. దీనివల్ల శరీరానికి శక్తి స్థిరంగా లభిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయులు కూడా అదుపులో ఉంటాయి. ఇప్పుడు అందరి దగ్గర స్మార్ట్ఫోన్లు, వాచ్లు ఉంటున్నాయి. అలారం పెట్టుకుంటే తిండిని వాయిదా వేసే అవకాశమే ఉండదు. కొన్నిసార్లు దప్పికగా అనిపించడాన్ని కూడా ఆకలిగా పొరబడే అవకాశం ఉంది. కాబట్టి రోజంతా తగినన్ని నీళ్లు తాగుతూ ఉండాలి.

# గోమాత పద కావ్యాన్ని రచించిన వంగపల్లి వాసి

- గోమాత పుస్తకావిష్కరణ
-90 ఏళ్ల వయసులో కూడా గొప్ప మేధా సంపత్తి గల వ్యక్తి- జయరామరెడ్డి
- పింగిలి సుదర్శన్ రెడ్డిని ఘనంగా సత్కరించిన బంధువులు, గ్రామ ప్రజలు



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఫిబ్రవరి 8)**గోమాత పుస్తకావిష్కరణగొప్ప కార్యా దక్షుడు పింగిలి సుదర్శన్ రెడ్డి అని కొనియాడిన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఎస్ జయరామ రెడ్డి.కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన పింగిలి సుదర్శన్ రెడ్డి రచించిన గో మాత పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ డా పింగిలి రమేష్ రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న జయ రామరెడ్డి మాట్లాడుతూ తొంబై సంవత్సరాల వయస్సులో కూడా తన మేదా సంపత్తిని ఉపయోగించి ఈ గోమాత పద కావ్యాన్ని రచించిన సుదర్శన్ రెడ్డి గొప్ప కార్యా దక్షుడన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దిన గొప్ప ఘనత సుదర్శన్ రెడ్డికి దక్కుతుందన్నారు.తనకు తెలుగు భాష పై ఉన్న మమకారంతో పలు కావ్యాలు రచించి పలువురు ప్రముఖుల మన్ననలు పొందరన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ టి కిషన్ రావు మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి రచించిన కావ్యాలు తెలుగు భాష హౌన్నత్యాన్ని పెంఛాయన్నారు. గోమాత పద కావ్యం మానవుల జీవితానికి దగ్గరి అనుబందంగా ఉన్నదన్నారు.ఇలాంటి కావ్యాలు మరిన్ని రచించాలని ఆకాక్షించారు.జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన కుటుంబంలో ఉన్నా ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడం గొప్ప విషయమన్నారు. ఏసీపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం క్రమశిక్షణ నడవడికతో ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి తన వృద్ధాప్య వయసులో గోమాత పదకావ్యం రచించడం మంచి పరిణామం అని అన్నారు. ఆయురారోగ్యాలతో ఉండి రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పద కావ్యాలు రచించాలని కోరారు. అనంతరం సుదర్శన్ రెడ్డిని ముఖ్య అతిథులు, కుటుంబ సభ్యులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు సాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ధాన్యం సేకరణకు సంబంధించి సంబంధిత అధికారుల సన్నాహక సమావేశం

రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)** ఫిబ్రవరి 08రబీ 2024-25( యాసంగి ) ధాన్యం సేకరణకు సంబంధించి సంబంధిత అధికారుల సన్నాహక సమావేశం రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది.శనివారం తన ఛాంబర్ లో ధాన్యము సేకరణలో ప్రాతినిధ్యం వహిస్తున్న సంబంధిత విభాగాల అధికారులు,జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా సహకార అధికారి ,జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా రవాణా అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..రానున్న యాసంగి సీజన్‌లో ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉన్నందున దానికి సంబంధించిన ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లాలో సుమారు 2,75,000 ఎకరాల వరిపంట సాగు చేసినందున సుమారుగా 7.00 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, కొనుగోలు కేంద్రాలకు 4,50,000 టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు.అనంతరం జిల్లా రైస్ మిల్లర్ల తో సేకరణ సంబంధించిన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా మిల్లర్లు తమ వద్ద ఉన్న ప్రభుత్వ ధాన్యమునకు సంబంధించిన సీయంఆర్ బియ్యాన్ని వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత తెలియజేశారు.తద్వారా మిల్లర్ల వద్ద ఖాళీ స్థలం ఏర్పడుతుందని ,రానున్న సీజన్‌ల ధాన్యం సేకరణ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు.ప్రతి ఒక్క మిల్లరు తమకు రానున్న ధాన్యం కొరకు తగినంత గోదాము స్థలాలను గుర్తించి అద్దెకు తీసుకోవాల్సి ఉంటుందని కోరారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య పూర్తి సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# కేజీ వి బి, ఆశ్రమ బాలురు, బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- శనివారం జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలో ఉన్న కేజీవీబీ, ఆశ్రమ బాయ్స్, బాలికలు పాఠశాల గూడూరులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలిస్తూ, విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను సంబంధిత వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. అట్టి విషయాలను విద్యార్థిని, విద్యార్థులను భోజనం అందిస్తున్న చర్యలను, వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పక్కాగా మెనూ ను పాటిస్తూ.. నాణ్యమైన రుచికరమైన ఆహారము వెంట వెంటనే అందించాలని, సంబంధిత హాస్టల్ వార్డెన్ లకు ఆదేశాలు జారీ చేశారు. నిల్వచేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో, పిల్లలకు వడ్డించకూడదని తెలిపారు. పిల్లలకు విద్య బోధనలు షెడ్యూల్ ప్రకారము సిలబస్ ద్వారా అందించాలని, ఉత్తమ ఫలితాలు సాధించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారము వారి యొక్క ఆరోగ్య వివరాలను నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు.వార్డెన్ లు. ప్రిన్సిపల్ లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిత్యం పిల్లలకు అందుబాటులో ఉంటూ, విద్యాబోధనలు వారి యొక్క స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వసతి గృహాలలోని పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, సానిటేషన్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడుతూ, వారికి అందుతున్న సేవల గురించి, భోజనం, విద్య తదితర అంశాలపై వివరాలను విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేస్తూ ఉండాలని, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ ఆకస్మిక పర్యటనలో సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సిబ్బంది ఉన్నారు.



# ఢిల్లీ గెలుపుతో బీజేపీ కార్యకర్తల సంబరాలు

- నరేంద్ర మోడీ నాయకత్వం ముందు ఏ పార్టీ అయినా దిగదుడుపే - ర్యాకం శ్రీనివాస్



**కమలాపూర్ తెలంగాణ పత్రికా ప్రతినిధి ( ఫిబ్రవరి8)**ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఢిల్లీ ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాన్ని సాధించి 27 సంవత్సరాల నిరీక్షణను నరేంద్ర మోడీ నాయకత్వంలో గెలుపును ముద్దాడిన సందర్భంగా ఢిల్లి ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతు రేపు రాబోయే రోజుల్లో దేశంలో అన్ని రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని మరోసారి చెప్పారని అవినీతికి పాల్పడే ఏ పార్టీ కూడా రాష్ట్రంలో కానీ దేశంలో కానీ అవకాశం ఇవ్వరని ఢిల్లీ ప్రజలు మరోసారి రుజువు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో గుండు సున్నా తెచ్చుకోవడం ఆ పార్టీ దేశంలో మరింత దిగజారి పోయిందని చెప్పడానికి నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం గాంధీ కుటుంబాన్ని మాత్రమే ఉంచుతారని కార్యకర్తల లేని పార్టీ ఏదైనా ఉంటుందంటే అది కాంగ్రెస్ పార్టీ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో పాటీ రాజం జయంతి వేడుకలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటీ రాజం విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనమాజీ శాసనసభ్యులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం మాట్లాడుతూ మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ డిగ్రీ కాలేజీ జూనియర్ కాలేజీ మంజూరు చేసిన ఘనత పాటీ రాజం గారిది విద్యాశాఖ మంత్రిగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేయడం జరిగింది భారీ నీటిపారుదల శాఖ మంత్రి చేసిన ఘనత పాటీ రాజం గారి ఆశయాలను కొనసాగించాలని బలహీన వర్గాల కోసమే కాంగ్రెస్ పార్టీలో ఉన్నంతకాలం పేద ప్రజలే తన జీవిత లక్ష్యంగా పనిచేసిన ఘనత ఆయనదే అని కొనియాడారు కార్యక్రమంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం రాష్ట్ర నాయకులు దోసల ఉపేంద్ర జిల్లా కోకన్వీనర్ మల్యాల రాజవీర్ నాయకులు రెడ్డి మల్ల రాజనర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ మండల అధ్యక్షుడు లక్కం బాబు మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు నల్ల రాజ్ కుమార్ వేషాల వెంకటి బండ రమేష్ దోసల రాజు దోసల వికాస్ బాబు దేవేందర్ బాబురావు తుమ్మల మల్లయ్య దోసల కైలాస బంటు ప్రసాద్ బరిగెల సురేష్ టేకుమల్ల రాజు నాంపల్లి ఏడబోయిన శ్యామ్ నాందేడ్ అనిల్ కుమార్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు

# గూడూరు మండల ఎమ్మార్పీఎస్. కో - కన్వీనర్ గా హెచ్. సునీల్ మాదిగ నియామకం

ముఖ్యఅతిథిగా హాజరైన గుగ్గిళ్ళ పీరయ్య



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ఎం ఆర్ పి ఎస్. కన్వీనర్ మందుల ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన, గూడూరు ఎమ్మార్పీఎస్. ముఖ్య కార్యకర్తల సమావేశంను బతుకమ్మ సెంటర్ వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. దళితుల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని, మాదిగల జనాభా శాతం 33 లక్షలు అయితే 11% రిజర్వేషన్ ఇవ్వాల్సింది పోయి, తొమ్మిది శాతం రిజర్వేషన్ సరి చేయడంను బట్టే, మాలలకు ప్రాతినిధ్యం ఇస్తున్నారని అర్థమవుతుందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ పోరాటం 30 సంవత్సరాలు చేయగా, ఇన్ని సంవత్సరాలలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. నేడు కాంగ్రెస్ లో ఉన్న మాదిగలు మందకృష్ణ మాదిగ త్యాగాన్ని కాంగ్రెస్ కు తాకట్టు పెడుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ మాదిగలు 11 శాతం రిజర్వేషన్ తెచ్చుకోవడానికి, మందకృష్ణ మాదిగతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గూడూరు ఎమ్మార్పీఎస్ మండల కో- కన్వీనర్ గా హెచ్. సునీల్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పాశం సాంబయ్య మాదిగ, పోలేపాక ప్రవీణ్ మాదిగ, కందిపాటి బిక్షపతి మాదిగ, పోలేపాక వెంకట్రాం నరసయ్య మాదిగ, మైదం రవి మాదిగ, బోడ యశ్వంత్ మాదిగ, గుగ్గిళ్ళ నరసింహ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అందుబాటులో యువ నేత

రేణుకమ్మ ఆశీర్వాదంతో ముందుకెళుతున్న నాయకుడుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు.



**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలో నిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజలతో మమేకమై ప్రజల గుండెల్లో శిరస్మయ గా నిలిచిన వ్యక్తి మన నాయకుడు వీరబాబు, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వ్యక్తి గత బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొని మొక్కవోలి దీక్షతో ఎదురుండి పోరాడిన వ్యక్తి మన మన నాయకుడు, అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాపాల నా చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేరవేసిన, దాంట్లో ముందు నడుస్తున్న వ్యక్తి మన నాయకుడు వీరబాబు, అలాంటి వ్యక్తికి రేణుక చౌదరి. అండదండలతో రానున్న నామినేటెడ్ పోస్ట్, పదవి కి ముందు వరుసలో ఉన్నాడని, ఇలాంటి యువ నాయకుడు కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మా నాయకుడికి జిల్లాలో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి. మాకు మా యొక్క విన్నపాన్ని వారికి తెలియజేస్తామని ఈ ప్రాంత ప్రజలు వారి ఆకాంక్ష, పట్టుదలతో ఉన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన

జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్





**కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 8( తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 10 వ రాష్ట్ర స్థాయి గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ షటిల్ వెటర్న్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కొత్తగూడెంలో ప్రారంభమై నేటికీ మూడవ రోజు విజయవంతంగా ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ కే . సావిత్రి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2024-2025 కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ పాల్గొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తామెప్పుడు ముందుంటామని ఈ రాష్ట్ర సాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ మధ్యకాలంలో జాతీయస్థాయి క్రీడలలో ఏజెన్సీ ప్రాంతంలో పుట్టిన క్రీడాకారులు ఘనమైన గొప్ప విజయాలు సాధించి జిల్లాకి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు అదేవిధంగా క్రీడలలో అద్భుతంగా రాణించిన విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రం లాల్ సింగ్ నాయక్ నిర్వాహకులతో కలిసి అందించారు. అనంతరం బ్యాడ్మింటన్ నిర్వహకులు లాల్ సింగ్ నాయక్ ని శాలువాతో సన్మానించి మెమొంటును అందించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్ జిల్లా చైర్మన్ కె మహిధర్ మాలోత్ రవి భూక్య కిరణ్ రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి శంకర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# నూతనకల్ లో బిజెపి విజయోత్సవాలు




**నూతనకల్,ఫిబ్రవరి 8,(తెలంగాణ పత్రిక)**ఈరోజు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించడం జరిగింది కావున భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఢిల్లీ రాజధాని పామాభి పార్టీ చిత్తుచిత్తుగా ఓడియడం జరిగింది కావున రేపు ఏ ఎన్నిక వచ్చిన తెలంగాణలో బిజెపి విజయం ఖాయం కావున దేశ ప్రజలు నరేంద్ర మోడీ వైపే ఉన్నారు అనడానికి ఇల్లు ఎన్నిక ఒక నిదర్శనం కావున మేము జమిలి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాము రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఎక్కువ గ్రామపంచాయతీ కైవసం చేసుకుంటామని పూర్తి విశ్వాసం ఉన్నది కావున ఎన్నిక నరేంద్ర మోడీకే అంకితం ఈరోజు నూతనకల్ మండల కేంద్రంలో మిఠాయిలు పంచి విజయోత్సర్యాలు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నవారు తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి మరియు సూర్యాపేట జిల్లా నాయకులు మధ్య సంజీవరెడ్డి మరియు జిల్లా కౌన్సిల్ నెంబర్ మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మరియు మారగాని ముత్తయ్య జక్కుల ఉప్పలయ్య ముత్యం వీరబాబు తిమ్మారెడ్డి రాజీవ్ రెడ్డి జిల్లా శ్రీనివాస్ ముగుళ్ల ఉప్పలయ్య దేవి రెడ్డి వెంకట్ రెడ్డి సావాది మల్లారెడ్డి మహేష్ బూడిది మురళి సూరారపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# కలిసికట్టుగా పని చేద్దాం

-జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం..
- కుత్బుల్లాపూర్ మధ్య తరగతి, చిన్నతరగతి పత్రికల సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు
- డా. ఎల్లంపల్లి సభాధ్యక్షతన పలు తీర్మాణాల విజయవంతం-జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగిన కార్యక్రమం
- సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరుల బృందం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, డప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా. ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి, కృష్ణ పంతులు, పి. గణేష్, గోపాల్ రెడ్డి, బాన్సాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు షాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు

జేసిబి, కారు, మూడు ద్విచక్ర వాహనాలు సీజ్.
గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసిన వారిపై కేసు నమోదు చేసిన నర్సంపేట పోలీసులు:-





**నర్సంపేట ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక)** గుప్తనిధుల కోసం ఓ ఇంటి వెనకాల ఏకంగా ఆరు అడుగుల మేర తవ్వకాలు చేపట్టిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజు అర్ధరాత్రి గుప్త నిధులు తవ్వకాలు చేపట్టినట్టు విశ్వసనీయ సమచారం ప్రకారం కమ్మపల్లి గ్రామంలోని రాయపురి కట్టయ్య తండ్రి: మల్లయ్య ఇంటి వెనకాల పెరడులో కొంత మంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియజేయకుండా గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నట్లు తెలియగా ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి చూడగా జేసిబి సహాయం రాయపురి కట్టయ్య గ్రామం కమ్మపల్లి గ్రామం, ప్రస్తుతం శాంతినగర్ నర్సంపేట, వేణు గోపాల్ వరంగల్, గడ్డం నరేందర్ కమ్మపల్లి గ్రామం, గొడుగు నగేష్ మొండ్రాయి గ్రామం, కన్నెబోయిన పెద్ద రాజు మొండ్రాయి గ్రామం, కసంమల నరేష్ నాచినపల్లి గ్రామం, తుమ్మ వినోద్ కుమార్ శివాలయం గుడి కాశిబుగ్గ వరంగల్, నాంపల్లి రామ కృష్ణ కొత్తూర్ జెండా హన్మకొండ, బిక్షపతి వరంగల్, శ్యాం మరికొంత మంది కలిసి శుక్రవారం రోజు అర్ధరాత్రి నుండి శనివారం తెల్లవారు జామున సుమారు 2.30 గంటల వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియజేయకుండా రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పెరడు నందు గుప్త నిధుల కోసం జేసిబి సహాయంతో తవ్వకాలు చేయగా నర్సంపేట మండల ఆర్ ఐ మొహమ్మద్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇట్టి తవ్వకాలకు ఉపయోగించిన జేసిబి, కారు మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసారు .నర్సంపేట్ మండల పరిదిలో ఎవరైన గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తి తెలిపారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన

జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్.



**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక )**కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 10 వ రాష్ట్ర స్థాయి గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ షటిల్ వెటర్న్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కొత్తగూడెంలో ప్రారంభమై నేటికీ మూడవ రోజు విజయవంతంగా ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ కే సావిత్రి,ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2024-2025 కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ పాల్గొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తామెప్పుడు ముందుంటామని ఈ రాష్ట్ర సాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం, ఎంతో సంతోషంగా ఉందని, ఈ మధ్యకాలంలో జాతీయస్థాయి క్రీడలలో ఏజెన్సీ ప్రాంతంలో పుట్టిన క్రీడాకారులు ఘనమైన గొప్ప విజయాలు సాధించి జిల్లాకి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు అదేవిధంగా క్రీడలలో అద్భుతంగా రాణించిన విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రం లాల్ సింగ్ నాయక్ నిర్వాహకులతో కలిసి అందించారు. అనంతరం బ్యాడ్మింటన్ నిర్వహకులు లాల్ సింగ్ నాయక్ ని శాలువాతో సన్మానించి మెమొంటును అందించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్ జిల్లా చైర్మన్ కె మహిధర్ మాలోత్ రవి భూక్య కిరణ్ రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి శంకర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్మన్



**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఫిబ్రవరి 8**ఈరోజు సారంగాపూర్ మండలం రంగపేట, పెంబట్ల-కోనాపూర్ గ్రామాలలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ , మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పని చేసి వచ్చే ఎలక్షన్లో అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు.సారంగాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తెలు రాజు మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామాలను ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు తెలు రాజు నాయకులు గంగారెడ్డి వెంకటేష్ రామానుజన్ అరుణ్ నరేష్ సంతోష్ భాస్కర్ నాయక్ బండారి వెంకటేష్ బదినేని రవి,బడినేని వెంకటేష్, అలీమ్ తిరుపతి నాయక్ మారిపెల్లి శేఖర్, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# హజ్ యాత్రికులు తీసువాల్సిన జాగ్రత్తలు సూచించిన హజ్ సొసైటీ సభ్యులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 8:-** పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర హజ్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ గులాం అఫ్జల్ బియబానీ పాషా సూచించారు. శనివారం సోఫీ నగర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర హజ్ సోసైటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో మాట్లాడారు. ఈసారి తెలంగాణ రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళుతుండగా ఇందులో ప్రత్యేకంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి వెళ్ళే హజ్ యాత్రికుల కొరకు కేంద్ర హజ్ కమిటీ శిక్షకుడు సయ్యద్ మజార్ కాస్మి సహాబ్ ప్రొజెక్టర్ ద్వారా హజ్ యాత్ర విశేషాలను, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ఇలియాస్ ఖస్మి యాత్రలో చేయవలసిన పద్ధతులను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, హజ్ కు వెళ్ళే యాత్రికులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వివిధ హాజ్ సొసైటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# సొంత గూటికి మాజి ఎంపీటీసీ దేష్ శెట్టి పాటిల్




**జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 8)**జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని గుంజెట్టి గ్రామానికి చెందిన మాజి ఎంపీటీసీ దేష్ శెట్టి పాటిల్ గారు సుమారు 80 మంది తో కలిసి బీజేపీ పార్టీ నుండి శనివారం నాడు స్థానిక జహీరాబాద్ శాసనసభ సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు సమక్షంలో తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరరు ఈ సందర్భంగా ఎమ్మెల్యేవారికీ గులాబీ కండువా వేసి తిరిగి స్వాగతం పలికరు అనంతరం బీఆర్ఎస్ లో చేరిన మాజీ ఎంపిటిసి దేశెట్టి పాటిల్ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముర్తుజ శ్రీకాంత్ రెడ్డి లోకేష్ పటేల్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు

# మొదటి స్థానం లో జమ్మికుంట మున్సిపాలిటీ...

- అస్థి పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయి స్థానం..
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...

**హుజురాబాద్ ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక)** ఆస్తి పన్ను వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో కొనసాగుతుందని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అన్నారు.రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. 12.5 జిడిపి సాధించామని,15వ,16వ ఆర్థిక సంఘ%శీ% నిధులకు అర్హత సాధించమని తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు.మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసూలు చేయాలని చెప్పారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ మాజి చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, పట్టణ ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కొడిమ్యాల పట్టణంలో బిజెపి నాయకుల సంబరాలు



**కొడిమ్యాల ఫిబ్రవరి 08. (తెలంగాణ పత్రిక )**ఢిల్లీలో వెలువడిన ఎన్నికల ఫలితాల్లో బిజెపి పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకొన్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు.మాట్లాడుతూ 27 సంవత్సరాల తరువాత 70 స్థానాలకు 48 స్థానాలు కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఆదర్శంగా ఉందని ఢిల్లీ ప్రజలు గొప్ప విజయాన్ని అందించడం జరిగిందని అదేవిధంగా మిగతా రాష్ట్రాల్లో కూడా ఇదే విధమైన గెలుపును సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పదాధికారులు భూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ టైక్వాండో 73 కేజీ విభాగం లో భద్రాద్రి జిల్లా గిరిజన ఆదివాసి ముద్దుబిడ్డకు సిల్వర్ మెడల్



**(తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి:8.ఆళ్లపల్లి మండలం:** జార?ండ్ రాష్ట్రంలో నిర్వహించిన నేషనల్ ట్వేకొండో అండర్ 73 కేజీ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన పాయం హర్ష ప్రద తెలంగాణ రాష్ట్రానికి సిల్వర్ మెడల్ తీసుకురావడం జరిగిందని మండల ప్రజలు తెలిపారు తెలంగాణ రాష్ట్రానికి ఇంతవరకు టైక్వాండో గేమ్ లో ఎలాంటి మెడలు తీసుకురాకపోవడం జరిగిందని భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఆళ్లపల్లి మండల గిరిజన ఆదివాసి ముద్దుబిడ్డ తీసుకురావడం ఇదే తొలిసారి కావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు ఆళ్లపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించే విధంగగా ఉమ్మడి జిల్లాల ఆటల పోటీలకు హార్దిక సహాయం అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవ చూపాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు మరెన్నో పథకాలు తీసుకొచ్చే విధంగా గిరిజన బిడ్డకు సహాయ సహకారాలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు ఆళ్లపల్లి మండలం వాసులు కోరుతు మండల వ్యాప్తంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

# పట్టణంలో ఓ సూపర్ యజమాని మూడు కోట్లతో పరారీ



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8.**కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిమార్కెట్ నెలకొల్పిన వ్యాపారి సుమారు రూ.3 కోట్లతో పరారయ్యారు. ఈ ఘటన కామారెడ్డిలో కలకలం రేపింది. కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద అబిబ్ అనే వ్యక్తి మెగామార్ట్ సూపర్ మార్కెట్ నడుపుతూ పలువురు వ్యక్తుల వద్ద వివిధ పనుల నిమిత్తం భారీగా అప్పులు తీసుకున్నాడు. షాప్లో పనిచేసే మహిళా సిబ్బంది వద్ద కూడా బంగారం తీసుకోవడంతో పాటు అందరి వద్ద సుమారు రూ.3 కోట్ల వరకు తీసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. చివరికి సూపర్ మార్కెట్కు సరుకులు సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్లకు కూడా డబ్బులు ఇవ్వాల్సి ఉన్నట్టు సమాచారం. శనివారం బాధితులు షాప్ వద్దకు భారీగా చేరుకున్నారు. షాపులో విలువైన సామగ్రి మొత్తాన్ని ముందే తరలించారు. దీంతో డిస్ట్రిబ్యూటర్లు వచ్చి మిగిలిన సామగ్రిని తమ వెంట తీసుకెళ్లారు. 40 రోజులుగా షాప్ మూసి ఉండటంతో అనుమానం వచ్చిన కొందరు బాధితులు ఈ విషయమై కొన్నిరోజుల క్రితం స్థానిక పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా సదరు వ్యాపారి ఐపీ పెట్టి పారిపోయినట్టుగా తెలుస్తోంది. కాగా పట్టణంలో వ్యాపారం పేరుతో అప్పులు తీసుకుని బాధితులను నిండా ముంచుతున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి.

# ఘనంగా చిన్నారుల స్వపరిపాలన దినోత్సవం



నూతనకల్, ఫిబ్రవరి 8,(తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలములో మాచనపల్లి గ్రామంలో అంగన్వాడీ 1,2 కేంద్రాలలో శనివారం అంగన్వాడీ చిన్నానారులకు ఒకరోజు స్థానిక సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా టీచర్ ఆయా సూపర్ వైజర్ పాత్రలు పోషించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుబతులు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మంజులత, శశికళ, మంగమ్మ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గడిపల్లి రఘువరన్ రెడ్డి.

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి08(తెలంగాణ పత్రిక)దుబ్బాక నియోజకవర్గం తొగుట స్వగ్రామంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గడిపల్లి ఫౌండేషన్ ఛైర్మెన్ గడిపల్లి రఘువరన్ రెడ్డి గ్రామస్థులతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై ప్రజలతో మాట్లాడి చర్చించడం జరిగిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, సందీప్ రెడ్డి, అజయ్, జనార్ధన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## ఫిబ్రవరి 10 చలో ఇందిరాపార్క్ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు బొల్లం అశోక్...

**పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక):**పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల ముఖ్య నాయకుల సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు సోమిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తెచ్చేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసింది. ఎరువుల సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమైందని, రైతుల ఆత్మహత్యలు నివారించడానికి రుణ విమోచన చట్టం ప్రకటించలేదు, రుణమాఫీ మాటే ఎత్తలేదనీ, 2 లక్షల కోట్లు కేటాయించాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించి, కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని వారు కేంద్ర ప్రభుత్వాన్నిఎద్దేవా చేశారు. భారతీయ భీమా రంగంలో 100% ఎస్బిఐ ప్రకటించి విదేశీ కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు ప్రభుత్వం నిసిగ్గుగా సిద్ధమైందని వారు ఈ సందర్భంగా అన్నారు. విద్యుత్ రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలని ప్రతిపాదించడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల పొదుపును స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పజెప్పడం దేశభక్తి కాదు విదేశీ భక్తి అని వారు ఎద్దేవా చేశారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని



ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదల గాని బడ్జెట్లో ఎటు పార్టీ ప్రతిపాదనలు లేవు పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోర్సును అమలు చేయాలని సరళీకృత విధానాలు అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించడం దుర్మార్గమని వారు అన్నారు. 16% జనాభా ఉన్న ఎస్సీలకు కేవలం ఐదు శాతం .,15% ఉన్న మైనార్టీల సంక్షేమానికి 0.05% మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నదని, బీసీ సంక్షేమం ఊసే లేదు. స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధికి కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేతి వృత్తులకు కూడా బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ స్కీములకు ఎలాంటి నిధులు కేటాయించకుండా బడ్జెట్ ముగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్పొరేట్ల సంక్షేమం కోసం కాకుండా, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే బడ్జెట్ కావాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ఇందిరాపార్క్ ముందు జరిగేటువంటి ధర్నాకు అన్ని రంగాల కార్మికులు, ప్రజాసంఘాలు నాయకులు, ప్రజలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యకుబ్, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్య, పిఎన్ఎం మండల కార్యదర్శి బోర స్వామి, కెవిపిఎస్ మండల కార్యదర్శి డోనక దర్గయ్య, కేజికేస్ మండల నాయకులు దొమ్మటి సోమయ్య, సాయిమల్లు, సుధాకర్, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

# పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

## సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

అమరావతి: ఎపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలని, వాట్సాప్లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. పెండింగ్లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివా సరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8**.కామారెడ్డి జిల్లా లోయపల్లి అనిత - నర్సింగ్ రావు పద్మనాయక వెలమ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో, వెలమ బంధుమిత్రులందరూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంద్ర మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులుగా గౌరనేని మధుసూదన్ రావు, జలగం సుజాత రావు, ప్రధాన కార్యదర్శిగా రాజాగంభీర్ రావు, కోశాధికారిగా రాజేశ్వరరావును, కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు, గడీల బాబురావు, ఐలేని రవీందర్రావు, సంజీవరావు, దామోదర్ రావు ఇతర ముఖ్య వెలమ బంధువులు, మిత్రులు వివిధ గ్రామాల నుండి వచ్చి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లోయపల్లి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన కామారెడ్డి వెలమ అసోసియేషన్ సభ్యులకు, బంధుమిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే



రాజాగంభీర్ రావు మాట్లాడుతూ వెలమ బంధువులంతా ఒక తాటిపై ఉండాలని, వెలుమలో నిరుపేద కుటుంబాలకు, కామారెడ్డి వెలమ అసోసియేషన్ నుంచి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# నాడు రేవంత్ అన్న తోడుగా వీరబాబు

## ప్రజా ప్రభుత్వం నాందికి కారమైన " యాత్ర నడిచొచ్చిన నమ్మకానికిప్రజలిచ్చిన అవకాశంప్రజా పాలన

**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని భారత్ జోడో యాత్ర నింపిన స్ఫూర్తితో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక అవినీతి పాలనను అంతమొందించి తెలంగాణ ప్రజలు బతుకు మార్చేందుకు సకల జనుల ఆశయాల కోసం ములుగు జిల్లా సమ్మక్క-సారలమ్మల ఆశీర్వాదంతో నాటి టీపీసీసీ అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన "యాత్ర" హాత్ సే హాత్ జోడో



పాదయాత్రలో భాగమై నేటికి రెండేళ్లు పూర్తి చేసుకొని జ్ఞాపకాలు నెమరు వేసుకుంటున్న పసుపులేటి వీరబాబు.

# లీగల్ చైర్మన్ వెల్లంకి ని సన్మానించిన అహలే సున్నత్ వల్ జమాత్ కమిటీ

కొత్తగూడెం ( ) జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వరరావును అహలే సున్నత్ వల్ జమాత్ (ఏ.ఎస్.జే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ శాలువాతో సన్మానించి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహారావు, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, లాయర్ మారపాక రమేష్, అంకుష్, ఏ.ఎస్.జే కమిటీ చైర్మన్ ఎంఎ రజాక్, అధ్యక్షులు కరీం ఖాద్రి, వైస్ ప్రెసిడెంట్ గౌస్ మొయిన్నుద్దీన్, జనరల్ సెక్రటరీ యాకుబ్ ఖాద్రి, లీగల్ అడ్వైజర్ సాధిక్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ ఖాన్, శామ్సుద్దీన్, షఫీవుద్దీన్ ఖాద్రి, మహిమూద్ ఖాద్రి, షేక్ నయీమ్, ఎస్డి ఖయ్యూం ఖాద్రి, ఎండీ యాకుబ్ ఖాద్రి, ఎండీ



ఉస్మాన్, అలిముద్దీన్, రెహమాన్, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్, నాయకులు గడ్డం రాజశేఖర్, గొల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి క్షేత్రాన్ని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)** ఫిబ్రవరి 08తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయూర్తి జస్టిస్ సుజయ్ పాల్ కుటుంబ సమేతంగా శనివారం యాదగిరిగుట్ట క్షేత్రాన్ని సందర్శించారు.ఆయన పర్యటన నేపథ్యంలో అధికారులు,పోలీసులు ,దేవస్థానం సిబ్బంది తగు ఏర్పాట్లను చేశారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారిని ఆలయంలోకి స్వాగతం పలికారు.ప్రత్యేక ఏర్పాట్ల నడుమ ఆయన గర్భాలయంలోని స్వయంభులను దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం ముఖమండపంలో పండితులు వారికి వేద ఆశీర్వచనాన్ని అందజేశారు.ఆలయ ఈవో భాస్కర్ రావు స్వామి వారి చిత్రపటాన్ని జస్టిస్ అందజేశారు.వారి వెంట జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా అధికారులు, ఉన్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయోత్సవం

**కథలాపూర్.తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08**భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు కథలాపూర్ మండల పోతారం గ్రామంలో విజయోస్తవ సంబరాలు చేసి పాటకులు కాల్చి, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్..!

వరంగల్: తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమందికే అవకాశాలు దక్కగా? మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తైపోయింది. ఓవైపు సంక్షేమ పథకాలను పట్టాలెక్కించే పనిలో ఉంటూనే.. మరోవైపు రాజకీయంగానూ బలపడే అవకాశాలపై ఫోకస్ పెడుతూ వస్తోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలను కూడా చేర్చుకుంది. కట్ చేస్తే.. త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పాగా వేసి? గ్రౌండ్ లో మరింత బలపడాలని భావిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి? పార్టీలోని చాలా మంది నేతలు పదవులపై ఆశలు పెంచుకున్నారు. రేపు మాపు అంటూ భర్తీ ప్రకటనలు వస్తున్నప్పటికీ? ముహూర్తం మాత్రం ఖరారు కావటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? కొన్ని పదవులను భర్తీ చేశారు. అయితే ఇంకా చాలా కార్పొరేషన్లతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అయితే పార్టీ కోసం పని చేసిన నేతలను గుర్తించి? పదవులను ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పదే పదే అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతేడాది చివరల్లోనే పీసీసీ అధ్యక్షుడిగావ మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పదే పదే స్పష్టం చేస్తున్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా? అందరూ కలిసి పని చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని చెప్పుకొస్తున్నారు.నామినేటెడ్ పదవులే కాదు? పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు చేయనున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి? కొత్త నియామకాలను చేపట్టాలని టీపీసీసీ భావిస్తోంది. అయితే నామినేటెడ్ పదవులతో పాటే కార్యవర్గంలో కూడా మార్పులు చేసే విషయంపై అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిస్తోంది. ఇటీవలే మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్? ఈనెలాఖరా నాటికి నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఓ ప్రకటన కూడా చేశారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ రాగానే?. ఈ ప్రక్రియ పట్టాలెక్కుతుందని చెప్పుకొచ్చారు.అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో పదవుల భర్తీ ఆలస్యం అవుతుండటంతో పార్టీలోని నేతలు పూర్తి నిరాశ నిస్పృహలో ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే.. నామినేటెడ్ పోస్టుల భర్తీని పూర్తి చేయాలని నేతలు కోరుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో? రాష్ట్ర నాయ కత్వం ఏం చేయబోతుందనేది ఆసక్తికరంగా మారింది. మాత్రం వెనక్కి తగ్గటం లేదు. ఎవరికి వారుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






-తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మికంగా తనిఖీరంగా రెడ్డి ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం,నార్సింగ్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు.పిల్లలకు స్వచ్ఛమైన,రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని,ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.డైనింగ్ హాల్,క్లాస్ రూమ్లు,పరిసరాలు,స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు,కూరగాయలు,ఇతర సరుకులను పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరాతీశారు.ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి,వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు.పదవ తరగతిలో నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నార్సింగ్ మున్సిపల్ కమిషనర్,తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలి

## -అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 8:- శనివారం దిలావార్ పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామంలో పర్యటించారు. మొదట గ్రామంలో గల నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు,పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాడి టీచర్ ను అభినందించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి







హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్వాడీ టీచర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.